ఆంధ్రసచిత్రవారపత్రిక

నిరాయుధీకరణ సమస్య




9-3-60

25 న.పై.



బా లి క లు

చిత్రం : కల్యాణప్రసాదశర్మ, విజయనగరం.



BY APPOINTMENT TO HER MAJESTY QUEEN ELIZABETH II SOAP MANUFACTURERS A & F PEARS LTD.
పియర్స్
సొగసైన
వనితా
సాంప్రదాయము!
PEARS
TALCUM
PEARS
TRANSPARENT
SOAP
పియర్స్ సబ్బు—సౌందర్యమును కలిగించే శుద్ధమైన,
గ్లిసరిన్‌తో కూడిన సబ్బు—మీ చర్మమునకు ఎంతో సౌమ్యమైనది.
మీ సౌందర్యమును కాపాడునట్టిది, మీ సౌందర్యముకోసం
పరిమళమైన పియర్స్ సబ్బును వాడుట అలవాటు చేసుకోండి!
పియర్స్ పరిశుద్ధం లేత చర్మమునకు దివ్యమైనది!
పియర్స్ టాల్కమ్...ఎంతో నట్టువంటి—మెత్తనిది, ఎంతో
మనోహరంగా పరిమళ మొసర్పబడినట్టిది...రోజంతా మిమ్ములను
హాయిగాను, సొగసుగాను, వుంచును. ఆకర్షణీయమైన లేత పసుపు,
ఆకుపచ్చ—బంగారు రంగులతోనున్న డబ్బీలో గల
పియర్స్ టాల్కమ్ ను అడగండి!
PSTP. 1-X32 TL
హిందుస్థాన్ లీవర్ లిమిటెడ్ వారిచే భారతదేశంలో తయారు చేయబడినది

ఆంధ్రసచిత్ర
వారపత్రిక

విషయానుక్రమణిక

★

Founder
K. Nageswara Rao

స్థాపితము
1908

★

సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

★

సంపుటము 55
సంచిక 28

9-3-60
బుధవారం

వికారి ఫాల్గున శుద్ధ ఏకాదశి

★

విడిప్రతి వెల 25 న. పై.

సంవత్సర చందా 13-0-0

★

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీథి,
మదరాసు-1.

ముఖచిత్రం:

సుఖీభవా ప్రొడక్షన్సు 'శబరి' లో
పండరీబాయి.

ఉత్తరాలు

ముఖపత్రచిత్రం

24-2-60 వారపత్రిక ముఖచిత్రం చాలా బాగుంది. ఇదివరలో కూడా ఇటువంటి చిత్రం ఒకసారి ప్రచురించారు. తారల ముఖచిత్రాలకన్నా యీ చిత్రాలు చాలా ఆకర్షణీయంగా వున్నాయి. ఎల్లప్పుడూ యిలాంటి చిత్రాలే ఇకపై ప్రచురిస్తారని ఆశిస్తున్నాము.

సీత, భూషా.

* * *

అభినందన

శ్రీ ప్రవీణ్ గారు సెలవులో ఉన్నందున రాజధానిలో జరిగిన ఆయా వారముల వింతలు విశేషాలు తెలియకుండెను. కానికొందరు రచయితలు "హైదరాబాదు విశేషాలు" అను శీర్షిక క్రింద రాజధానిలో జరుగు ఆయా వారముల విశేషాలు తెలుపుమా శ్రీ ప్రవీణ్ గారు సెలవులలో కలరను లోటును తీర్చినందులకు రచయితలకు నా అభినందనములు.

యం. లక్ష్మణస్వామి
పాలిక.

* * *

ఈమధ్య ఆంధ్ర వారపత్రిక అత్యంత ఆకర్షణీయంగా వెలువడుతోంది. ముఖ్యంగా చిన్నకథలను అంగీకరించి ప్రతివారమూ వెలుగురైదుగురు రచయితలకు అవకాశమివ్వటము అత్యంత హర్షదాయకము. సీరియల్ రచనలు ఒకటికి మించియుండుట ఏమంత బాగుండదనిపిస్తుంది.

జి. వెంకటేశ్వరరావు,
హైదరాబాద్.

* * *

మీ పత్రిక బాగుండిపోతోంది బాబోయ్ అని పడిపోతుంటే పత్రికలో ప్రచురించే ఉత్తరాలు కూడ బాగుండిపోతున్నయ్! 24-2-60 సంచికలో ఏది ముందుచదువాలో తెలియక తికమకపడి చచ్చామంటే నమ్మండి. కాని బొమ్మలు వేయటం ఏ "బాపు" గారికో లేక "డి. ఆర్." గారికో యిచ్చివుంటే బాగుండేదని తోస్తుంది. పత్రికలో అన్నీ శిష్టంగా ఉన్నాయి.

వేల్పూరు ప్రభాకర్,
పళ్ళిపట్టు.

* * *

'లహరి' వంశం

'హరివంశం' పాఠకలోకంలో నూతన చైతన్యలహరి కలిగిస్తోంది. ప్రతివారం ఎప్పుడొస్తుందా అని పత్రికా విక్రయశాలలను విచారిస్తుంటాను. మీరు తప్పక ఇలాంటి పురాణగ్రంధాలను పాఠకలోకానికి పరిచయం చేస్తున్నందుకు ధన్యవాదాలు.

కృష్ణలీలలు చదువుతున్న కొద్దీ ఉత్సాహాన్ని దైవభక్తిని పెంపొందింపచేస్తోంది. మీరు తప్పక మా నేయక సీరియల్ గా వెలువరించ వదేపదే కోరుతున్నాను.

కూచిమంచి
వంగమేశ్వరరావు, కలకత్తా.

(63-వ పేజీ చూడండి

రాజధాని కబుర్లు

ప్రవీణ్

పి. వి. జి: రాజుకుంటున్న నిప్పు!

శ్రీ పివిజి రాజును గురించి చెబుతూ ఒక మిత్రుడిటీవల "రాజుకుంటూన్న నిప్పు పివిజి రాజు" అన్నాడు. మంత్రులందరిలో చిన్నమంత్రి [ప్రజా] పతినతుడంటే, పెద్ద మంత్రులందరూ కారని అర్థంకాదు. ఇది గమనిస్తే మనం, శ్రీ రాజును 'నిప్పులాంటి మనిషి' అని వర్ణించవచ్చు.

రాజుకుంటూన్న నిప్పు రాజుకుంటూన్నట్టే కనపడి ఆరిపోయే ప్రమాదం ఉంటుంది. విసనకర్రల సహాయంతో విసిరితే, నిప్పు భగభగ మండే మంటగా మారి, గాలివీచిన దిశకు తన శిఖలను వ్యాపింపచేసే ప్రమాదం ఉంటుంది. ఈ రెండు ప్రమాదాలను గుర్తిస్తే శ్రీ రాజు వంటి మంత్రులకు ఆంధ్రలో భవిష్యత్తు.

రాజకీయాల్లో విశేషమైన అనుభవం సంపాదించిన శ్రీ రాజు, ఒక రాజుగానే వ్యవహరించారు. మంత్రాంగం విశేషంగా అవసరం ఉన్న మంత్రిపదవి ఆయనకి ఇంకా కొత్త. కాంగ్రెసు పక్షం వెలుపల ఉండి కాంగ్రెసేతరులు ఎలా వ్యవహరిస్తారో ఆయన గ్రహించి ఉండవచ్చుగాని, పక్షంలోనే ఉండి తోటి కాంగ్రెసీయులు ఎలా ఉంటారో గ్రహించి ఉండకపోవచ్చు. పెల్లుబికివచ్చే ఉత్సాహం అణిగిపోయి తనలో తను కుంచించుకుపోయే ప్రమాదం ఈ విధంగా ఉంది. రాజుకుంటూన్నట్టు కనపడిన నిప్పు ఆరిపోవచ్చు క్రమంగా.

పాలకుల గృహాలచుట్టూ వాతావరణం పొడిగా ఉండదు. వక్కిల విసనకర్రలు, సాదారకంగాకూడా, విసరి విసరి మంటలు లేపి, పథకాలను ప్రణాళికలను వరకురాను ప్రీతిచేయించే ప్రమాదం ఉంటుంది. ఈ రెండు ప్రమాదాలను శ్రీ పివిజి గుర్తించాలి.

సమంజసంగా నడిచే మనిషి, లోకంతో బాటే తనూ నడిస్తే—అసమంజసంగా నడిచే వ్యక్తి తను నడిచినట్టే లోకాన్ని నడవమంటాట్ట. అందువల్ల లోకం అభివృద్ధి చెందగలుతుందా లేదా అన్నది రెండోతరహా వ్యక్తులపై ఆధారపడి ఉంటుంది-అన్నాడు షా ఒకసారి. శ్రీ పివిజి వంటి వ్యక్తులు లోకాన్ని ఎదిర్చి ఎంతకాలం అధికారంలో నిలబడగలరన్న ప్రశ్నపై స్వతంత్రమైన, స్పష్టమైన, హేతుబద్ధమైన అభిప్రాయాలకు తెలుగు సమాజంలో ఎంతవరకు స్థానం ఉంది అన్న ప్రశ్న ఆధారపడి ఉంటుంది.

శ్రీ పివిజి మంత్రిగా ఉన్న కొలదికాలంలోనే తను ఉపన్యాసాలలో ఒక కొత్త పద్ధతి ప్రవేశపెట్టారు. మంత్రుల ఉపన్యాసాలు, సాధారణంగా. వారి వాగ్దానాల్లాగే, గాలిమాటల్లా ఉంటాయ్. శ్రీ పివిజి క్లుప్తంగా మాటాడుతున్నారు. ఉపన్యాసాల్లో అనవసరమైన వాక్యాలు, వాక్యాల్లో ఊత పదాలు తక్కువ. తనకు తెలియని విషయాలను గూర్చి తెలియదని చెప్పే ధైర్యం ఆయనలో కనిపిస్తూంది.



పి. వి. జి: రాజుకుంటున్న నిప్పు!

వైద్య కళాశాలల్లో ప్రవేశార్హతల నిర్ణయాన్ని గురించి శ్రీ రాజు గతవారం ఒక స్థానిక కళాశాలలో చేసిన ప్రసంగం ఆయన సాహసానికి నిదర్శనం. 'అర్హతకి అవకాశం లేకపోతే ఎలా?' అని ఆయన ప్రశ్నిస్తున్నారు. విశేషంగా ధనం వెచ్చించి ఎక్కడా లభ్యంకాని నవీనయంత్రాలను సంపాదించడం సాధ్యమౌతూంది కాని, ఆ యంత్రాలను ఉపయోగించగల ప్రవీణులు ఆంధ్రదేశంలో కనబడడంలేదని ఆయన ఏకరపెట్టారు. అర్హులకు వైద్యకళాశాలల్లో స్థానం లభించకపోవడం; అసమర్థులు, అవినీతిపరులైన వైద్యుల పాలబడి రోగులు వైకుంఠయాత్ర చేయడం—ఈ రెండింటి సంబంధాన్ని ఆయన గుర్తించారు.

'ప్రతిభకి, వ్యుత్పత్తికి, గౌరవం కల్పించే రాజు పివిజి రాజు' అని ప్రస్తుతం నిర్వచించడంలో పొరపాటు ఉండదేమో! రాజకీయాలు ఈ నిర్వచనంనుంచి ఆయన్ని దూరంగా కొనిపోవని ఆశిద్దాం.

సత్యమ్మిది సంస్కారమ్!

సుజనుడు క్రిందబడికూడా మళ్ళీ లేస్తాట్ట-కందుకము వోలె! క్రిందఅనేక రకాలుగా పడవచ్చు. అరటిపండు తొక్కమీద కాలేసి జారిపడ్డం అందులో ఒకటి.

మనుజాడు సుజనుడని నిరూపించుకోడానికి మనవీధుల్లో అనేక అవకాశాలుంటాయ్. అసలు క్రింద పడితేగాని పైకి లేవడం ఎలా? యూరపియన్ దేశాల్లో మనుష్యులకు ఈ అవకాశాలు లేకుండా చేసుకుంటున్నారు! పబ్లిక్ వర్క్సుశాఖా మంత్రి శ్రీ అల్లూరి చెప్పారు క్రిందటి గురువారం.

స్విట్జర్లాండులో అరటిపళ్ళు దొరకవుట. ఇటలీ నుంచి వచ్చిన ఒక అరటిపండు రూపాయి పదకొండు అణాలు పెట్టి కొని వీధిలో నడుస్తూ తిన్నారట శ్రీ అల్లూరి. అక్కడి వాళ్ళు అలా తింటే, తొక్కకి కాగితం చుట్టి, జేబులో పెట్టుకొని ఎక్కడైనా చెత్తకుండీ కనుపిస్తే అక్కడ పారేస్తారట. అల్లూరి. వారు అట్లు అరటిపండుతొక్కనీ

★ రాజధాని కబుర్లు ★

చేతిలో పెట్టుకున్నవారై, కొంతదూరం నడిచారు. చేయంతా జిగురు జిగురైంది. చివరికి, ఎవరూ చూడటం లేదనుకొని, ఒక చోట దూరంగా విసిరేశారు. అది ఒకావిడ చూసి, 'క్షమించండి' అంటూ, అడుగులోతు మంచులో దిగబడి వెళ్ళి, అరటిపండు తొక్క తెచ్చి, అరఫర్లాంగు దూరంలో ఉన్న చెత్త కుండీలో పడేసి, "క్షమించండి" అంటూ వెళ్ళిపోయింది!

గత గురువారం సాయంకళాశాల తెలుగు సారస్వత సమితి వార్షికోత్సవానికి అధ్యక్షత వహించిన శ్రీ సత్యనారాయణరాజు తెలిపారీవిషయం. మరో సంఘటన. రాజుగారూ, తిరుమలరావుగారు స్విట్జర్లాండులో ఉన్నప్పుడే, హోటల్ నించి వస్తూ దారి తప్పిపోయారు. సరుటంబంగా ఎదురొచ్చిన ఒక ముసలాయన నెహ్రూగారి దేశంనంచి వచ్చిన వీరి పరిస్థితి గమనించి ఏడు ఫర్లాంగుల దూరం వెనక్కి నడిచి, హోటలు చూపించి, హోటల్లో గది చూపించి. వీరు అలసిపోయినందుకు వారికి కాఫీ తెప్పించి, "మీకు సేవ చేసే భాగ్యం నాకు భగవంతుడు కల్పించాడు" అంటూ కృతజ్ఞతలు తెల్పుకుంటూ తిరిగి వెళ్ళిపోయాడు.

కార్యదర్శి నివేదిక చదువుతూంటే విద్యార్థి ప్రేక్షకులు ప్రదర్శించిన అసహనాన్ని విమర్శిస్తూ 'సంస్కారం అంటే ఇది' అని వివరించారు శ్రీ అల్లూరి. కథ చెప్పేకర్త ఆయనే వినా, కథలో కర్మ ఆయనే కనక నవ్వుతూ విన్నారు ప్రేక్షకులు. సున్నితంగా మందలించటం శ్రీ అల్లూరి సొమ్ము.


వార్షిక సమావేశంలో శాసన సభ్యులు శ్రీ పి. వి. నరసింహారావు ప్రసంగిస్తూ, సామాజిక ప్రయోజనాలను పోషించని కళ కళ గాదన్నారు. సమావేశానంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. శ్రీ మోగరూరు జాన్సన్ ప్రభృతులు పాటలు పాడి, ప్రేక్షకులను రంజింపచేశారు.

అనర్థలేఖావళి

స్వామీ అనర్థానంద స్వామి ఇలా వ్రాస్తున్నారు.

"మేమీ వారం ఒక సమావేశమున కేగుట సంభవించినది. యోగులు కొందరు ఒక పాశ్చాత్య దేశమున నాచరణలోనున్న సామాజిక సహకార సేద్యాది విషయములను లోక కళ్యాణార్థమై గమనింప నేగుచుండిరి. వారి గౌరవార్థమై, మహాత్ముని గౌరవార్థమై నెలకొల్పబడిన ఒక భవనమున, నొక సమావేశము విజ్ఞుల వలన నేర్పాటు చేయబడినది. అధ్యక్షత వహించుటకు సహజముగనే నొక మంత్రివర్యుల కాహ్వాన మందినది."

"సమావేశము నాలుగు గంటల కని పత్రిక ప్రకటించినది. నాలుగు గంటలు గడిచిన పదిహేను నిముషములకు అరుదెంచిరి. సమావేశమే సందర్భమున నేర్పాటు చేయబడినదో వివరించుచునిరి. సమావేశమేదో తెలియకుండగనే యుపన్యసించుట మంత్రుల కాచారమేగదా! సమావేశమేదో వివరింపలేని యోగిపుంగవులు మంత్రిగారితో తమకు గల ప్రథమ పరిచయమును గూర్చియు, పూర్వపరిచయమును గూర్చియు,



అరటిపండు ప్రియం-
అరటితొక్క భయం!

మంత్రిగారి గుణగణములను గూర్చియు, మందస్మిత వదనులై, ముప్పది నిముషములు ప్రసంగించి కూరుచున్నారు."

"ఆ సమయమున మంత్రిగారు తమ యుపన్యాసమును ప్రారంభించి ఒక తొంబది నిముషములు ప్రసంగించారు. ప్రయాణీకులను గురించి గాని, పయనమగుచున్న యోగి పుంగవులను గురించిగాని, వారు నేర్వదలచుకున్న విషయమునుగురించిగాని తెలియక పోవుటవలన గావలయును; మంత్రిగారు తమ యుపన్యాసములో నివేవియూ ప్రస్తావించలేదు. వారి యుపన్యాసము తమను గూర్చియు, తమకు తెలిసిన తెలియని విషయముల గూర్చియు తమ యభిప్రాయములతో నిండినది. సాంఘులకై కొనితెచ్చిన ఫలముల దిశ చూడక్క నిగిడించి కూరుచున్న ప్రేక్షకులు, ఫలాపేక్ష చంపుకొని మధ్యలోనే వెడలిపోయిరి."

"మావంటి సన్యాసులకు కాలముతో నిమిత్తములేదు. ప్రేక్షకు లందరూ సన్యాసులే కారుగదా! సమావేశము లేర్పాటు చేసిన పెద్దలు ప్రేక్షకులు సన్యాసులు కారను విషయమును గుర్తింపవలదా! మీ 'రాజధాని కబుర్ల' యందు ప్రస్తావించగలరని మీకీ లేఖ వ్రాయుచున్నాను."


నల్లగుట్టాచలానికి నల్లకుంట సరోవరానికీ మధ్య ఆశ్రమం నిర్మించుకున్న స్వామీజీ పూర్వాశ్రమంలో ఒక పత్రికా రచయితట! వ్యావహారిక వాదంనుంచి సన్యసించి, ఇటీవలనే గ్రాంథికమతం స్వీకరించారట. దాని 'బొట్టుయింకా'దిమకు'జొక్క లేదన్నారు రాజధానిలోని అర్థంలేని విషయాలనుగురించి స్వామీజీ లేఖావళిలో ఇది మొదటిది.

శ్రీకృష్ణజన్మస్థానం చెప్పిన కథలు:

"పునర్ పునర్ పునర్ పునర్వివాహితుడి తర్వాత కథ చెబుతావా?" అంది నృ. జ. స్థా. శ్రీ కృ. జ. స్థా. గర్వంగా చూసింది. ఈ కాలంలో శ్రీ కృ. జ స్థా. కథ లడిగేవారే అరుదు. ఐనా అంది: "అదొద్దులే. ఓ సత్యనారాయణ కథ విను."

"ఎవరా సత్యం? ఏమిటా నారాయణ?" అంది నృ. జ. స్థా. శ్రీ కృ. జ. స్థా. ఇలా చెప్పడం ప్రారంభించింది.

"ఈ ఫిబ్రవరిలోనే సికింద్రాబాదు జనరల్ బజార్‌లో తిరుగుతూన్న శివలింగం అనే పోలీస్ కానిస్టేబిల్‌కి దొంగలా కనపడ్డ ఒక వ్యక్తి కనపడ్డాడు. చేతులో సంచి ఉంది; సంచిలో దీపాలార్పని, వెలిగించేవి



ఆ దేవి అబద్ధాలూ, చేసేవి దొంగతనాలూ
అతని పేరు 'సత్యనారాయణ!

సాధనాలు కనబడాయ్. అనుమానంమీద మహంకాళీ పోలీస్ స్టేషన్‌కి తీసుకొచ్చాడు శివలింగం అతణ్ణి. స్టేషన్‌లో అడుగు పెట్టి పెట్టి, వెనక్కి తిరిగి విర్రాడిలా పరుగెత్తాడు సత్యనారాయణ. అతని 'పేరు' సత్యనారాయణలే.

"మరింత అనుమానం వేసింది పోలీసు వాళ్ళకి. ప్రశ్నల వర్షం కురిపించారు. కాఫీ కావాలన్నాడు. గాజు గ్లాసులో కాఫీ తెప్పించారా ఉండి, హఠాత్తుగా గ్లాసు బద్దలుకొట్టి, గాజు ముక్కలు తినేశాడు..."

"అమ్మ బాబోయ్! చచ్చిపోయాడా?" అంది స్వృ. జ. స్థా. వృ. జ. స్థా.కి తను గాజుముక్కలు తిన్నంత పనైంది కడుపులో.

"కొంచెంకూడా చావలేదు" అంది శ్రీ కృ. జ. స్థా. అని అంది: "దొంగలకు ఈ ట్రిక్కు అలవాటేలే! రెండు అరటిపళ్ళు తెప్పించి బలవంతాన తినిపించారు శివలింగం గారి పోలీసు భటులు. సత్యాన్ని కురించి సత్యం నెమ్మదిగా బయటపడింది. అతడు 1955 నుంచి దొంగతనాలు చేస్తూనే ఉన్నాడనుకో. పూర్వం విడిచిపెట్టినా, 1958, 59 సంవత్సరాల్లో ఐదు సైకిళ్ళు, ఒక రేడియో, పదిహేను వాచీలు, టైంపీసులు, ఆరు స్టౌలు కొట్టేశాడు. ఇవి చిల్లరాపరకా లెక్కట్టక పోతే."

"ఇప్పుడు సత్యానికి ఇరవైయేళ్ళ వయస్సు. పన్నెండేళ్ళ వయస్సులో జేబుల్లో చేతులెట్టడం ప్రారంభించాడు. పట్టుబడి, కుట్టీవెల్లోడి బాల నేరస్థుల సంస్థలో చేర్పుకోబడ్డాడు. అక్కడ రెండేళ్ళుండి పారిపోయాడు. పెద్ద దొంగతనాలు ప్రారంభించాడు.

"రైలు స్టేషన్లో కూచోడం. గార్డులు పచ్చజెండా ఊపడానికి బయటకిపోతే, వాళ్ళ పెట్టెల్లో చొరబడి టిఫిన్ పెట్టెలు ఎత్తుకు రావడం. రైళ్ళలో పర్సులు, జేబులు కొట్టేయడం. ఇళ్ళల్లో దీపాలు బాగుచేస్తానని వచ్చి, ఎక్కడేవున్నాయో చూసిపోయి నమ్మకం కుదిరిన తర్వాత, ఎవరూ చూడనప్పుడు గడియారాలవంటివి ఎత్తుకుపోవడం. ఇంకా రకరకాలు.

"అన్నిటికంటె తమాషా, పెళ్ళిళ్లు జరుగుతూంటే, పొరుగువాళ్ళు చూడ్డానికి వెడతారుగా? వాళ్ళ ఇల్లు సోదా చెయ్యడం, వీలుంటే ఏదైనా పట్టుకుపోవడం. ఇంకా తమాషా పెళ్ళిళ్ళకు పిలవని పేరంటంగా వెళ్ళి, చుట్టంలా మెలిగి, చుట్టాల సైకిలేదైనా దొరికితే రాజాలా ఎక్కి వెళ్ళిపోవడం.

"అతని నివాసం కోశీగూడాలో. కాని దొంగతనాలతో ఊరంతా చుట్టుముట్టాడు. నగరంలో ఏడుగురు మేజస్ట్రేట్లున్నారు. అందరి ఆశీర్వచనాలు స్వీకరించినవాడు రాజధానిలో లేడు ఇంతవరకు. సత్యనారాయణకి అందరూ తలో శిక్షా వేశారు. మరో ఐదు సంవత్సరాలు మనింట్లో ఉంటాడు" అంది శ్రీ కృ. జ. స్థా.

"ఎందుకైనా మంచిది. తాళాలు భద్రం" అంది వృ. జ. స్థా. ★

న్యూఢిల్లీ లేఖ

శ్రీకృష్ణ

స్వార్థపరుల విమర్శలు సజావుకావు


లోక్ సభలో ప్రధాని సవాల్

చైనా ప్రధానిని ఆహ్వానించి రాజకీయ లాంఛనాలతో స్వాగతం చెప్పాలని ప్రధానమంత్రి వాదన! చైనా భారత్ కు స్నేహద్రోహం చేసిందని రాష్ట్రపతి ప్రసంగం! ఈ రెంటికీ సమన్వయంకుదరక ఈ వారమంతా లోక్ సభలో తర్జన భర్జన!

రాష్ట్రపతి ప్రసంగంపై లోక్ సభలో చర్చకు ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ ఇచ్చిన సమాధానం చప్పచప్పగా వుంది. అసలు ప్రధానమంత్రి సమాధానం అంటేనే జనం విరగబడిపోతారు. కాని ఈసారి ఆయన సమాధానం వినడానికి గ్యాలరీలో మనుషులే కన్పించలేదు. అంతెందుకు? అధికార కాంగ్రెస్ బెంచీలే మూడింట రెండువంతులు నిండు[illegible]మైపోయింది! ఎన్నడూ ఇంత పల్చగా జనంరావడం ఎవరూ చూడలేదు.

ఇక ప్రధానమంత్రి సమాధానంకూడా సంతృప్తికరంగా లేదు. సమాధానానికి బదులు ఆయన సవాల్ చేయడం ఎక్కువయిపోయింది. కోపం మితిమించి, మాటప్రతి మించడంకూడా జరుగుతున్నది. కలకత్తాలో ఆచార్య కృపలానీ చేసిన ప్రసంగానికి ప్రధానమంత్రి తీవ్రంగా ఆవేశపడ్డారు. ఆ ఆవేశంలో 'స్వార్థపరులు కొందరు' అంటూ ఒక మాట ప్రయోగించారు. ఆ మాటను ప్రయోగించినందుకు స్పీకర్ కలుగజేసుకుని మందలించారుకూడా. అవతలి పక్షంవారు 'స్వార్థపరు'లని అలా ముద్రలు వేయడం సబబు కాదన్నారు స్పీకర్! అందుకు ప్రధానమంత్రి 'నేను నిష్కర్షగా చెబుతున్నాను. వచ్చిన చిక్కల్లా భారత్ చైనాల మధ్య ఒడంబడికను వ్యతిరేకించే కొందరు స్వార్థపరులు ఉండటమే' అని సెలవిచ్చారు. అందుపై స్పీకర్ జోక్యం చేసుకొని "అవతలి పక్షంవారి నిజాయితీని [illegible] శంకిస్తూ అలా ముద్రలు వేయడం తగదు" అని హెచ్చరించారు!

అందుమీదట ప్రధానమంత్రి "మేము [illegible]వార్థులం కాదని, దేశానికి ద్రోహం చేస్తున్నామని అవతలివారు అనడం శంకించి అభాండం వేయడం కాదంటారా?" అని స్పీకర్ ని ప్రశ్నించారు.



"ఆమాత్రంచేత అవతలవాళ్లు 'స్వార్థపరు'లని ఆరోపించ నక్కరలేదు. తగదు." అన్నారు స్పీకర్ !

కాని అంతటితో మన ప్రధానమంత్రి తన వైఖరి మార్చుకోలేదు. చల్లబడలేదు. ఈసారి కమ్యూనిస్టు సభ్యులపైన కూడా విసుర్లు విసురుతూ ప్రసంగం కొనసాగించారు. కేంబ్రిడ్జి పట్టభద్రుడు. ఆంగ్లంలో వ్యాసకర్తగా వక్తగా కొనలుతీరిన మనిషి! మన ప్రధానమంత్రి. అటువంటివారు 'స్వార్థపరులు' (vested intrests) అనే మాటను అంత విశృంఖలంగా ప్రయోగించడం విచారకరం. ఇక తనను సమర్థించుకుంటూ ఆయన ఆ మాటకు చెప్పిన వ్యాఖ్యానం మరీ విచారకరంగా విచిత్రంగా ఉంది!

"నేను ఆ మాట అనడంలో ఉద్దేశం ఇక్కడ కొందరు పెద్దమనుషులు ప్రచ్ఛన్న యుద్ధాన్ని వాంఛిస్తున్నారు అని వెల్లడించడమే! కేవలం ప్రతిపక్షసభ్యులను [illegible] వేలుపెట్టి చూపడంలేదు. మొత్తంమీద మనలో కొందరు ప్రచ్ఛన్నయుద్ధప్రియులు ఉన్నారు. 'స్వార్థపరులు' అనడంలో నా ఉద్దేశ్యం అదే. ఉదాహరణకి శ్రీ మసానిని [illegible] తీసుకోండి.

ఉద్రిక్త పరిస్థితి తొలగించే ఏట్టి చర్యగానీ, ఏ దశలో తీసుకున్నా శ్రీ మసాని సహించరు. అది ఆయన మూలసిద్ధాంతం. నేను స్వార్థపరులు అని ప్రయోగిస్తే ఈ మనస్తత్వాలనుగురించే కాని సిద్ధాంతవాదులనీ, ఆస్తి అధికారాలు కావాలని పాకులాడేవారిని గురించికాదు. ఈ స్వార్థపరుల్లో యింకోరకం ఉన్నారు. ఉదాహరణకు కమ్యూనిస్టుపార్టీ చూడండి. వారు జాతీయఉద్యమం జాతీయభావం, యిలాంటి వేమీ అర్థం చేసుకోరు. ఈ ప్రచ్ఛన్న యుద్ధ దృక్పథం యివాళకాదు ఎప్పటికయినా తప్పుడు దృక్పథమే."

ఇకపోతే చైనా ప్రధానిని కలుసుకునే విషయంలో 'విధానం' వేరు 'సాధారణ దృక్పథం' వేరు అని ప్రధానమంత్రి అన్నారు. ప్రభుత్వ 'విధానం' ప్రకారం చైనా భారత్ కు నమ్మకద్రోహం చేసింది. ఈ ఆహ్వానాలు చర్చలూ లాభంలేదు.

ఇక నేడు తాను శ్రీ చౌ-ఎన్-లై కి పంపిన ఆహ్వానాన్ని సమర్థిస్తూ వెనక తను

చేసిన ప్రకటనలనుంచి ఆయన కొన్ని భాగాలు పేర్కొన్నారు.

"నాకు నాలో, నా ప్రజల్లో, నా విధానాల్లోనే గనక విశ్వాసం ఉంటే ఎవరితోనైనా కలుసుకోగలను. చర్చించగలను" అన్నారు ప్రధాన మంత్రి.

అయితే యిదివరలో ప్రధానమంత్రి చేసిన ప్రకటనలను పరిశీలించిమీదట మనకు రెండు ముఖ్యమైన సూత్రాలు కనిపిస్తాయి. అందులో ఒకటి చౌ-ఎన్-లైతో ముఖాముఖి సంప్రదింపులకు ప్రాతిపదికగా మూలసూత్రాలపై ఏకాభిప్రాయం ఒకటి. ఇందుకు కొన్ని ప్రాథమిక చర్యలు ఇరుపక్షాలు తీసుకోవాలని శ్రీ నెహ్రూ అన్నారు. భారత్ అటువంటి చర్యలు కొన్ని తీసుకుందన్నారు శ్రీ నెహ్రూ. రెండవ అంశం అలా జరిగే సంప్రదింపులు 'ఫలవంతం' కావాలని, లేదా 'సత్ఫలితాలు' అయినా కలిగి ఉంటాయనే విశ్వాసం ఉండాలనేది. కాగా ఈ విశ్వాసం ప్రధానమంత్రికి ఎలా, ఎప్పుడు, ఎందుకు కలిగిందో ఆయన వివరించలేదు.

అవకాశం ఉన్నప్పుడల్లా శ్రీ నెహ్రూ తన నలభైయేళ్ల ప్రజాహిత జీవితం మాట ప్రస్తావిస్తారు. మహాత్మా గాంధీ తమకు యిచ్చిన రాజకీయ శిక్షణ స్మరిస్తారు. మహాత్ముడు ఒక మహావ్యక్తి. ఆయన చేసిన పొరపాట్లు చేసినట్లు బహిరంగంగా ఒప్పుకునేవారు. చేసిన తప్పులకు ఆత్మశిక్ష అనుభవించుకునే టంత పరిణతి ఆయనలో ఉండేది!

ప్రధానమంత్రి మరో సందర్భంలో మాటాడుతూ చౌ భారత్‌కు రావడం జరుగుతే 'గౌరవనీయుడైన అతిథి'గా మన్నిస్తామన్నారు. "చైనా ప్రధానితో సమావేశం ఫలవంతమో కాదో నేనిప్పుడు చెప్పలేను. ఫలవంతమని ఆశిస్తున్నాను. అయితే యిది జరగాలని నేను వ్యక్తిగతంగాను, ప్రభుత్వం సమష్టిగాను భావిస్తున్నది. ఇందుకుగల పూర్వాపరాలు బాగా ఆలోచించిన మీదటనే మేమీ నిర్ణయానికి వచ్చాం. అయితే మా ఆలోచనకు ప్రతిబంధకంగా ప్రశ్నిస్తున్న మనస్తత్వం గలవారు ప్రశ్నల వర్షం కురిపిస్తున్నారు 'ఏమిటి? మనం గౌరవాతిథిగా చైనా ప్రధానిని గౌరవించాలా? ఇవీ ప్రశ్నలు! తార్కికమైన ఆలోచనగాని, హేతువుగాని లేకుండా మన ఆలోచనలు, అభిప్రాయాలు యిలా ఉన్నాయి! ఇవి భారత్ ప్రతిష్ఠకే భంగం" అని శ్రీ నెహ్రూ ప్రకటించారు. "ఒక దేశానికి ఆ దేశపు జనులకీ ప్రాతినిధ్యం వహించే నాయకులను గురించి హీనంగా మాట్లాడటం కూడదు" అని కూడా ఆయన హెచ్చరించారు.

ఇక్కడే మళ్ళీ ఒక్క ప్రశ్న. పూర్ణ భక్తి గౌరవాలతో నేనే నొక్క ప్రశ్న వేస్తాను. మహాత్మా గాంధీ ఒకప్పుడు వేల్స్ రాకుమారుడు (డ్యూక్ ఆఫ్ విండ్సర్) భారత్‌కు వచ్చినప్పుడు నిరసన ప్రదర్శనలు దేశం మొత్తంమీద జరగాలని ఆదేశించలేదా? అయితే అప్పుడు వేల్స్ రాకుమారుడికి ఏమైనా అవమానం జరుగుతే అది బ్రిటిష్ మహాజనులకు జరిగినట్లుగానే భావించబడుతుందని ప్రభుత్వం ప్రకటించలేదా? అలా ప్రకటించినప్పటికీ కూడా మహాత్మా గాంధీ నల్ల జండాల ప్రదర్శన దేశం మొత్తంమీద జరగాలని ఆదేశించలేదా? ఆయన ఈ ప్రదర్శనలను నిర్వహించడానికి శ్రీ నెహ్రూకు బాధ్యత అప్పగించారు కూడా! ఆ నాటి హర్తాళ్, నల్ల జెండా ప్రదర్శనలు బ్రిటిష్ ప్రజలకు అవమానంగా శ్రీ నెహ్రూ భావించి విరమించగలిగారా?

వేల్స్ రాకుమారునిపట్ల జరిగిన నిరసనను సమర్థించి, మహాత్ముడి వైఖరిని విమర్శించడం నా ఉద్దేశ్యం కానేకాదు. శ్రీ చౌ-ఎన్-లైని 'గౌరవ అతిథి'గా మనం మన్నించరాదని, అంతమాత్రంలో భారత వ్యతిరేక గాంధీ వ్యతిరేక చర్యలు మనం చేసినట్లు కానేకాదని ప్రధానమంత్రికి నివేదించడం నా ఆశయం.

చైనా నమ్మకద్రోహం చేసిందని రాష్ట్రపతి ప్రసంగంద్వారా ప్రభుత్వంకూడా ప్రకటించింది? అలా ఒకసారి ప్రకటించిన తర్వాత శ్రీ చౌ-ఎన్-లైకి రాజలాంఛనాలతో స్వాగతం ఇవ్వాలని ప్రభుత్వం కోరడానికి వీలులేదు. ఇది నా అభిప్రాయం కాదు. పార్టీ నిర్ణయానికి కట్టుబడి వున్న డా॥ రామ్‌సుభాగ్ సింగ్ వంటివారి అభిప్రాయంకూడా యిదే! డా॥ రామ్‌సుభాగ్ సింగ్ నిష్కర్షమనిషి. చైనా ప్రధానికి పంపిన ఆహ్వానం స్వవచనవ్యాఘాతమని ఆయన ప్రధానికి బహిరంగంగా చెప్పారు. చైనాపట్ల భారత్ వైఖరికి యిది గొడ్డలిపెట్టు!

సమావేశం, రాయబారాలు; ఈ రెంటికీ తేడా ఉందని కొందరు తాత్పర్యం చెబుతున్నారు. అయితే ఢిల్లీలోని ప్రపంచ వ్యవసాయ ప్రదర్శనంలో చైనా విభాగం దర్శించేందుకు శ్రీ చౌ-ఎన్-లైని ఆహ్వానిస్తున్నారేమో అనికూడా అనిపిస్తోంది మరికొందరికి!

కమ్యూనిస్టు చైనాకు హితైషి శ్రీ ఎడ్గార్ స్నో ఇటీవల తాను వ్రాసిన ఒకానొక గ్రంథంలో చైనీయులకు తెలిసిన పరిభాష ఒక్కటేననీ, అది 'బలప్రయోగం' అని పేర్కొన్నారు!!

ఆవేశంలో ప్రసంగించిన ప్రధానమంత్రి ఒక్కసారిమాత్రం భూమిమీదకు దిగారు! అప్పుడాయన సెలవిచ్చినమాట అందరికీ అర్థమైంది 'మన విదేశాంగవిధానం మనకు శ్రేయస్కరంగా ఉండాలి' అన్నారు శ్రీ నెహ్రూ. ఈమాట అని తిరిగి అంతర్జాతీయ రాజకీయ సాగరంమీద ఆయన విహరించడం ప్రారంభించారు. ప్రసంగంలో అంశం "అంతర్జాతీయ ఉద్రిక్త పరిస్థితి!!" అసలు మూల సమస్య ఒకటే! ఈ అంతర్జాతీయ ఉద్రిక్తత తగ్గించడానికి చైనాకు భారత భూభాగం కొంత దత్తం చేయవలసి ఉంటుందా? అయితే పాకిస్తాన్‌తో స్నేహం కోసంమాత్రం ఇలా దత్తంచేయవలసిరాదా?

చైనాతో సంప్రదింపులకు భారత్ వైముఖ్యం చూపుతే రష్యా భావాలెలా వుంటవోనని వీరీ సమావేశానికి సిద్ధపడ్డారా? అయితే ఈజిప్టు విషయంలో శ్రీ నెహ్రూ కలుగజేసుకున్నప్పుడు బ్రిటన్ భావాలు యెలా వుంటవో అని వీరు పరిశీలించారా? భారత్ బ్రిటన్ భావాలు ఖాతరు చేయలేదు.

అయితే చైనా విషయంతో భారత్ శ్రేయస్సు ముడిపడివుంది. భారత్ స్వతంత్ర ప్రతిపత్తికి యిప్పుడు ప్రమాదం వచ్చిపడింది. ★

తెలుగు వెలుగులు 25



ఆనెం చెంచు సుబ్బారెడ్డి అంటే తెలిసిన వారిని వేళ్ళ మీద లెక్కించవచ్చు. ఎ. సి. సుబ్బారెడ్డి అంటే చాలామందికి తెలుసు. వట్టి 'ఏ. సి.' అంటే తెలియని వారు లేరు.

ఎ. సి. మంత్రి అయ్యాడు. ఇందులో ఆశ్చర్యమేమీ లేదు. ఇన్నాళ్ళ [illegible] ఎందుకు కాలేదన్నదే ఆశ్చర్యం.

ఆయన గట్టిగా, కావాలనుకోలేదో ఏమో! అనుకుంటే ఏనాడో మంత్రి అయ్యేవాడు.

మంత్రివర్గపు పేకాటలో ఎ. సి. ఆసు వంటివాడు. వటి ఆసు కాదు. తురుపు ఆసు అనవచ్చు. కాని ఇన్నాళ్ళూ తాసుగా మాత్రమే ఉంటూ వచ్చాడు. ఆయన ఎటు మొగ్గితే అటు వారికి జయం.

ఎ. సి. అనే రెండు అక్షరాలు శక్తి రక్తి గల ఒక వ్యక్తిని స్ఫురింపజేస్తాయి. జమానులాంటి మనిషి. మనిషి నడుస్తూ ఉంటే భూమి అదురుతూ ఉంటుంది. అంగలు వేస్తూవుంటే అవి ధిమ్మిశాలుగా పడుతూ ఉంటాయి. సింహం ఉల్లాసం, ఏనుగు బరువూ, మనిషిలో నడకలో కనబడతాయి. సింహానికున్న బద్ధకమూ ఉన్నది; ఏనుగుకున్న బుద్ధిచురుకూ ఉన్నది. అనేకమందిలాగా, అంతా తనతోనే నడుస్తున్నదని ఇతరులు అనుకోవాలనే నటన, పటాటోపం లేవు. తన శక్తి తనకు తెలుసు. తనకు కావలసినది తెలుసు; దాన్ని తెచ్చుకోనూ గలడు.

ఎ.సి. అంటే ఒక వ్యక్తి కాదు. ఒక చిన్న సంస్థ. అనేకమందికి సహాయం చేసినవాడు. చేసే మనస్తత్వం గలవాడు. అవసరంలో ఆదుకునే మిత్రుడు, స్నేహపాత్రుడు. మర్మమనేది లేకుండా చేస్తాను అంటే ఆ పని చేసేస్తాడు. లేదు అంటే లేదు. ఇది తప్ప రెండో మాట లేదు.

మనిషి మాట ఎంత దురుసుతనంగా కనుపడుతూ ఉంటుందో మనసు అంత మెత్తనిది. అందుకనే ఆయన అంటే ప్రాణాలిచ్చేవారున్నారు. ఆయన కూడా వారిపట్ల అంత అనురాగంతోనూ వ్యవహరిస్తాడు. ఆడంబరం లేని మనిషి. పెద్ద పిల్లకాయలా ఉంటాడు. మొన్నటిదాకా, పీలమంపలు దాటని గూడకట్టు కట్టుకుని ఒక జుబ్బా వేసుకునేవాడు. ఈమధ్యనే బిళ్ళ గోచీ పోసి పంచెకట్టి, తలదువ్వి ఉత్తరీయమూ ధరించటం ఆరంభించాడు.

ఎ. సి. డైనమోలాటి మనిషి. ఆ శక్తితోనే పైకి వచ్చాడు. ఒకరి ఆదరణవల్ల గాని, ఒకరు చేయూతనివ్వటంవల్ల గాని పైకి వచ్చినవాడు కాడు. కొద్దిగా కల కుటుంబంలో జన్మించాడు. కళాశాలలో అభ్యసించాడు. జాతీయ ఉద్యమాలన్నిటిలోనూ పాల్గొని కారాగృహానికి వెళ్ళాడు. నెల్లూరు మునిసిపలు చేర్మను పదవిని శాశ్వత కౌలుకు తీసుకొన్నాడు. రాష్ట్ర మునిసిపలు అధ్యక్షుల సంఘానికి అధ్యక్షుడైనాడు. మంత్రి అయ్యేదాకా, తిరుపతి దేవస్థానం కమిటీ అధ్యక్షుడు. స్థానిక పరిపాలనా వ్యవస్థల సమస్యలు, రాజకీయాలూ ఆయనకు కొట్టిన పిండి. ఆ వ్యవస్థలకు కొత్త మెరుగులు రంగులు పెట్టగల సమర్థుడు.

సింహపురి సింహం అయినా, నెల్లూరి పెరజాణతనం లేకపోలేదు.

విషాదం లో



హఠాత్తుగా ఎవరో తట్టిలేపినట్లు ఉలిక్కిపడి లేచాను తలక్రింది చేతిసంచీ చూసుకున్నాను, ఉంది. కాళ్ళ దగ్గరున్న మూట చూసుకున్నాను. యజమాని చూసి చిరునవ్వు నవ్వింది ఆప్యాయంగా నేను, దానివి లాలనగా చూసి మనస్సులో అనుకున్నాను "నిన్నెవ్వరు పట్టుకెళతారులే. ఉత్తి ఆనవాయితీ!" దాంతో నా భావం గ్రహించినట్లు అభిమానం వచ్చి ముసుముసుంది! రైలు కుదుపు నన్ను తిరిగి జోకొట్టి నిద్రపుచ్చింది.

మళ్ళీ లేచాను. ఈ ట్యాంకుపేట దగ్గర ఆగింది రైలు, "కాఫీ తాగొచ్చు!" అనుకున్నాను. "ఆం! తాగు ఇంకేం!" అన్నది నాలోపలి మనస్సు "సరే అయితే" అనుకొని, క్రీమ్ మొదలైనవిత్తో స్నేహంగా కొలువుతూ మళ్ళీ ఎందుకైనా మంచిది అని. నాన్న చెప్పాడుగా... "ప్రయాణంలో జాగ్రత్తం అవసరం" అని ఒకమాటు జ్ఞాపకంవచ్చి, చేతిసంచి. హోల్డాలు ఉల్లి జాడీల పు "ఏముంతే?"గా" అన్నట్లు చూసి, ప్రక్కనున్న తాతగారితో, నమ్రతగా, "అయ్యా!...కాఫీకి వెడుతున్నాను, నా సామాను మీ నెత్తిమీదున్నది. నేను తిరిగి వచ్చేదాకా .. వాటి బాధ్యతమీది సుమీ" అంటూ. ఆయన నవ్వు సమాటుగా పుచ్చుకొని వెళ్ళాను

మొహం తొల్చుకుని, కాఫీకి, ఎదకి జబ్బల క్రిందనుంచో తలనుంచి పైకి లేవ

వల్లూరి కృష్ణారావు

దీగాను. మునిగి లేచి ఈదినట్లు కాంటీన్ దగ్గర కాఫీ తీసుకోవడం బ్రహ్మప్రళయం అయ్యింది. తీరా కాఫీ నోట్లో పోద్దునుగదా! అది ఏమాదిరి ద్రవపదార్థమై ఉంటుందో! అనే సందేహంలో పడుతుండగా "ఉ, ఉ" అని "అన్నీ తగ్గాక" అన్నట్లు రైలుకూత హెచ్చరిక చేసింది.

ఒక అంగలో రైల్లో పడాను "నీ సామాను నీకప్పగిస్తున్నాను" అన్నట్లు చెప్పి తాతగారి కళ్ళను, కృతజ్ఞతాభావంతో చూసి నాకళ్ళు జవాబు చెప్పాయి. "దానికేముందిలే, భాగ్యం" అన్నట్లువిని వ్యక్తీకరించాయి కళ్ళతో తాతగారు.

ఎవళ్ళ సామానులు వాళ్ళు సర్దుకోవటం మొదలుపెట్టాగా ప్రతీవాళ్ళూ. నేను ఒక దానితర్వాత ఒకటి వెనక్కు వెడుతున్నాయి.

"ఇక దిగిపోతున్నా... ఇక వచ్చేశాం. ఎంతో ఇంక ... అదుగో అప్పుడే తండియారిపేట ... ఇం కెం త ..." అంటున్నాయి నిద్రమొహాలు!

"జాగ్రత్త అబ్బీ! వచ్చేది మద్రాస్ నగరం" అన్నారు తాతగారు వాళ్ళ అబ్బాయి నుద్దేశించి. లోపలోకి చొక్కాను సరిగా జేబుపుకుంటూ "నీవంతా చాదస్తం" అన్నాడు. ఆయన కొడుకులా ఉంది ఆ ఎత్తుపిల్ల అబ్బాయి పింగారం చూసి. ఒక్కమాటు విరుపు విరిచింది. అతగాడికి ఆవిగుప్తిక్క పెటింది. తండి గలగలనవ్వు వినపడలేదు అబ్బాయికి రైల్లో!

విషాదంలో వినోదం

టిక్కెట్లనగానే రైలులో ఉన్న అంతమందీ, టిక్కెట్లపై దాడిసలిపారు. ఒకడు జేబులో చేయిపెట్టాడు. ఒక్కమాటు పరీక్ష తప్పినట్లు మొహంపెట్టాడు. మళ్ళీ నిదానించాడు. తల పైకెత్తాడు. ఆలోచించి కళ్ళు మూశాడు. నిదానించి. ప్యాంటు యొక్క ఎడమజేబులో చేయి పెట్టాడు. అతని ఆదుర్దా, అతను పైకిచాపిన నాలిక చాటింది. గభాలున, ఎగిరిపోతున్న పిట్టను వేటకాడు పట్టుకుంటున్నట్లు. కట్టిపారేసే దోమను చరిచినట్లు, కుడిజేబును అదిమాడు.

"విజయం! విజయం!!" అన్న కేకలు నిశ్శబ్దంగా అతని మొహంలో మెరిసాయి. "ఇక్కడున్నావు లేవె వెధవ్వి!" అని లాలసగా ముద్దాడినట్లు టిక్కెట్టును పైకితీసి చూసుకున్నాడు. ఒక నిముషం దానివంకే తేరిపారి చూసి, చూసి,...

"అబ్బా! మద్రాస్ 314 మైళ్ళు" అన్నాడు అతగాడు.

నవ్వుకున్నాను. ఎంత కంగారు! వెధవ టిక్కెట్టు ముక్క! ఇంకో నడివయస్కుడు, భార్య నుద్దేశించి..."ఏం ఉందా?" అన్నాడు. చిన్న పెట్టె తీసింది. చూస్తోంది. ఆమె పమిట పెట్టెలోని సామానులమీదపడి అంతా ఆవరించింది. చేయి లోపలికి పోనిచ్చింది. గుడ్డముక్కల్ని పెళ్ళపెళ్ళగా పైకి వత్తిగిస్తున్నది. ఇంతలో...

"ఉండేగు. అక్కడెందుకుంటుందీ!" అని అంటున్నాడు భర్త.

"మీ గొడవతో ఛస్తున్నాం" ఓమాటు ఖుస్సున అయనవంక చూసింది విసుగ్గా.

"అవును. గొడవవాది. మద్రాస్, మద్రాస్ అని నేనే అఘోరిస్త."అని దివ్యాస్త్రంలో ఒక అస్త్రాన్ని సంధించాడు.

"అబ్బ! అబ్బ! నేనే అఘోరిస్త. ఊరుకోండి మీకు పుణ్యం ఉంటుంది." అని రాజీపడజొచ్చింది.

"వెధవ మతిమరుపు మనుష్యులు!" అని స్వకీయం చెప్పుకున్నాడు. ఆ అవసరంలో, అతను, తన మతిమరపురాలైన భార్యతో అవస్థ ఇంతా అంతా కాదనే భావన ధ్వనించాడు.

ఆమె సహనంగా, స్థైర్యంగానే, పెట్టెలోని వస్తువలన్ని 'కదలిక'లకు నివేదన చేసింది.

"అక్కడెందుకుంటుంది?" అని ప్రశ్నించాడు. "ఎక్కడో పారేసుంటావ్!" అని నిర్ధారణ చేసాడు. "నీతో ప్రయాణమేమిటి పాడు!" అని ఇంకోవైపు తిరిగి కూర్చొని విసుగును ప్రదర్శించాడు. "వెర్రిగాడ!"అని నిస్సహాయతను వెళ్ళగక్కాడు.

"ఏకగాడ! గాడ!! వెధవ రామసర్మణ అయిపోయిందా!" అన్న దామె అభిమానం, పౌరుషం పొడుచుకువచ్చి.

తాతగారు గట్టిగా నవ్వారు. రైల్లోని మిగతా జనంకూడా సహకరించారు. కాని వారు బొత్తిగా, ఏ ఆంగ్ల సినిమాయో చూస్తున్న తెలుగువారులా ఉన్నారు. తాతగారు మందలించారు. "ఎక్కడ పెట్టావో చూసుకోకుండా మీలో మీరు కీచులాడుకుంటూ రెండుకూ, పోయినట్లేనా!" అని.

> కాలేజిలో చదివే ఇద్దరి విద్యార్థుల తండ్రులు —
>
> "మా అబ్బాయి జాబు వచ్చిందంటే నాకు డిక్షనరి పట్టుకోవలసి వస్తుంది."
>
> "మీదిమేలే! మా అబ్బాయి జాబు వస్తే, నాకు చక్కగా బ్యాంకుకు పోవలసివస్తుంది."
>
> పంకజ్ హైదరాబాద్.

"ఇంకా అనుమానమేమిటండీ వాళ్ళకో! ఇరువైఏళ్ళనుంచి చూస్తున్నాను. షష్ఠి తీర్థంలో వాపిగాణ్ణి వదలి చక్కాపోయింది కుట్టుమంటూ.

ఎలాగయితేనేం అన్నయ్య దొరికాడని చూస్తానుగా అన్నయ్య ఏం వెలగబెట్టాడో" అంటూ బావమరిది ఉదాత్తతకు సవాలు పలికాడు.

"తాతగారయినా! అల్లుడు తీవికి లోపం లేదు."

"సర్లే. వెతుక. ఇప్పుడు మీఅన్నయ్యాకు ఫోనుచేసి మమ్మల్ని వదిలించమని కోరాలి ముందు,"

ఇంకా, ఏదో సర్ది సర్ది, తర్వాత గభుక్కున జ్ఞాపకానికివచ్చి, ఆమె కొట్టినట్లు" ఏమండీ సిడదవోలులో ఉండగా పెద్ద పెట్టె తెరచి: అందులో, పెట్టారు కదా!" అన్నది.

ఆయనకు జ్ఞాపకానికి వచ్చింది. నిజమే పెద్దపెట్టె చూశాడు. పైన ఉన్నది. ఆయన దానివంక చూశాడు. ఆయన బహు పొట్టి. తాళం చెవి ఏమో, యజ్ఞోపవీతాన్ని ఉండదాయే. ఆయనకు పెట్టె అందదు. పెట్టెను ప్రయాసపడి అందుకున్నా, తాళం చెవి, విలువలేని అసందర్భస్థితిలో ఉన్నది. దాని వంక నిరాశగా చూశాడు. చూసి. కసిగా, చేసేదిలేక..."క్రిందపెట్టూ తల్లీ మొగుడా, అంటే, అక్కడ పెట్టాడు. రైల్వే కూలీలు అంతే. చెప్పినమాట వినరు" అని తిట్టిపోశారు.

"చిన్నపెట్టె పెట్టండి అంటేవిన్నారా" అని దెప్పింది భార్య.

"సర్లే. స్టేషనులో చూసుకుందాం." అన్నాడు.

నాకు చూడగా తమాషాగాఉన్నది. విషయం. అందుకనే అన్నాను ఆయనతో.

"అయ్యా! తమకు తెలియదులా ఉన్నది మద్రాసు సంగతి. మనకంటె ఒకటిన్నర ఫర్లాంగులు ముందర పెట్టె ఉంటుంది. ఒకటిన్నరఫర్లాంగులు వెనక హోల్డాలు ఉంటుంది. చూసుకోవలసినదీ, సరిచేసుకోవలసినది

...ధే చేసుకోవడం నయం." అన్నాను.

ఆయన నావంక చూస్తూ "మరి పెట్టె పెట్టే స్థానం ఎలా కనబడుతూంటే, అమ్మవారి పెట్టె కొన్నదావిడ!"

"అవును. అన్నింటికీ నేనే వుంటా. బుల్లి పెట్టె లక్ష్మీ పెట్టుకొని ప్రయాణం చేద్దాం" అని ప్రతి జవాబు ఇచ్చింది.

తాతగారు..."నువ్వూ, అబ్బాయి కలిసి నింపండ్రా" అన్నారు నన్ను ఉద్దేశించి ఆయన కొడుకుతో!

సరే...ఆ అబ్బాయీ, నేనూ, బయలుదేరాం. ఆ ఉద్యమంలో మేము పాల్గొనడం చిన్న ఊరికి చిట్టి నాయకుల్లా మొహాలు పెట్టాం ఇద్దరమూను.

ఇద్దరం, అవతల కౌనులోకి వెళ్ళి పైన చూశాం. ఒకడు బచ్చిన లేగ దూడలా పెట్టె మీద పడుకున్నాడు. నిద్ర సుఖమెరగదని సామెత అక్షరాల నిజమని పించాడు ఆ నిద్రమనిషి!

"స్వామీ గారూ!" అన్నాను నేను. ఇంకా నయం, "ఏమిటనవా! కూర్చో" అనలేదు. పలుకూ లేదు. ఉలుకూ లేదు.

"ఇదుగో అబ్బాయి!" అన్నాడు నా సహాయోధుడు.

'మరి. నీ పిచ్చి! అన్నట్లు చూశాను ఆయనవంక.

అతనునవ్వి, ఆ నిద్రశాలీని తట్టిలేపాడు. ఘీంకారం చేశాడు. ఒకసారి కాళ్ళూ చేతులూ ఆడించాడు "సజీవుడు. సజీవుడు!!" అన్నాను చిన్నగా.

పదిమంది నవ్వుకున్నారు. ఆ కాళ్ళనీ, వస్త్రాల్నీ చూస్తున్నట్టు, పెట్టె యజమాని, పెట్టెను, పెట్టెపాన్పు సామిని చూడసాగాడు!

'అయ్యా! తమరలా ఘీంకరిస్తే కుదరదు. పెట్టె అవసరంగా ఉండి, తమను లేపవలసి వచ్చింది." అని ఏదో చెప్పబోతున్నాను. ఇంతలో అతి కర్కశంగా...

'ఆడాళ్ళ పెట్లో ఉంది నా టిక్కట్ పో!" అని కసిరికొట్టాడు.

"నీ నిద్ర తగలబడ!" అని తిట్టిపోశారు తాతగారు.

కొంచెం మోతాదు హెచ్చిస్తేనే గాని వ్యాధి కదిరేలా లేదని, కొంచెం మోతాదు పెంచాను తిట్లలో.

ఒకమాటు, అతడు. లేచి కూర్చొని, పెట్టెవంక లయచూచాడు. అతని కళ్ళు నిద్ర తీరనితనంతో ఎఱ్ఱగా ఉన్నాయి. 'ఇది నెల్లూరు కదూ!' అన్నాడు. పెట్టె అంతా ఘొల్లుమన్నది. ఆ తర్వాత అతను నెమ్మది మీద కోలుకున్నాడు. పెట్టెను క్రిందకు దింపడంలో అతనుకూడా సాయపడ్డాడు.

ఆ పాటాయన. చొక్కాలోంచి, బనీను లోంచి, యజ్ఞోపవీతాన్ని లాగాడు. దీన్ని అంటిపెట్టుకొని ఉన్న తెల్లటి తాళంచెవి

విషాదంలో వినోదం

బయటపడింది. గొంతు కూర్చొని, తాళం తీసి పెట్టె పైకి తెరచి చూసాడు... "యురేకా!" అన్నట్లు మొహం పెట్టాడు పొట్లాయన!

సెంట్రల్ స్టేషనులో దిగి, కాఫీ మరో మాటు పోసుకొని, ఆటోరిక్షాలో బెడ్డింగ్ పెట్టుకు దూరాను. పిచికగూడులో దూరి నట్లుంది. నియో మైసూర్ కేఫ్ బావుంటుం దట! చూడాలి. చూస్తానుగా అనుకున్నాను.

గది బాగానే ఉన్నది. పెంద్రాళే, నీళ్ళు పోసుకొని, భోంచేసి, శుభ్రంగా రాత్రి దాకా పడుకోవాలి. ఈ దెబ్బతో నిద్రమత్తు వదలాలి. తెల్లారితే 'ఇంటర్వ్యూ' కు 'నీట్'గా తయారవ్వాలి.

బెడ్డింగ్ పరచాను. గొంతుకూర్చొని, హుషారైన హిందీపాట పాడుతూ తువ్వాలు కోసం చూద్దును గదా!...

ఒకమాటు నాతల తిరిగిపోయింది!

ఒక అరలో సిల్కు చీరల దొంతు!

మరొక అరలో...చంటిపిల్లాడి గుడ్డ ముక్కలు!!

"అమ్మో!" అని కేక పెట్టాను.

నా బెడ్డింగులో నే పెట్టాను. రెండు వందలకు పైగావున్న పర్సు! కట్టుగుడ్డతప్ప పైగా ఒక గుడ్డముక్క కూడా లేదే! ఈ హోల్డాలులోవున్న గుడ్డముక్కలు ఒక్కటి పని రావే నాకు. లేచి, హోటల్ యజమానిని కలుసుకొని...

"రైల్లో నా హోల్డాలు పోగొట్టుకున్నాను" అన్నాడు.

"ఎవెటూ!" అని ఆదుర్దా కనబర్చాడు పరమశివయ్యర్. పరమశివయ్యర్ అతని పేరు అని తర్వాత తెలిసింది. అతడు తెలుగును బాగా అర్థం చేసుకోవడమే కాక, బాగా మాట్లాడగలడు కూడా! దాని ప్రాముఖ్యతను కూడా తెలియచేశాడు అయ్యర్. వ్యాపారికి, అందులోనూ, మద్రాస్ వ్యాపారికి ఇది అంటే తెలుగు ముఖ్యం అన్నాడు. తెలుగు భాష, వినడానికి, మాట్లాడడానికి కూడా, తంబాకు నమిలిమింగినంత కమ్మగా ఉంటుందట!

పరమశివయ్యర్‌తో చెప్పాను "హోల్డాలు మరొకటి తెచ్చుకున్నాను పొరపాటున!" సదరు అయ్యరు నాతో పైకి వచ్చాడు. దానితో, అయ్యరంటె నాకు మంచి అభిప్రాయం కలిగింది. అతడంత ఆదరంగా నాతో రావడమే అతని మంచితనానికి నిదర్శనంగా భావించాను. పరమశివయ్యర్, విప్పి పరచివున్న హోల్డాలును చూచి, అతను భీభత్సంగా, ఉత్సాహంగా, దుముకుతూ

సాగిపోయే పెలయేరును జ్ఞప్తికి తెచ్చాడు నవ్వుతూ!

నవ్వు ఆపి "సరి సరి. ఇప్పుడు చేయవల సిన మొదటిపని, రైల్వేపోలీసువారికి తెలియ చేయండి" అన్నాడు.

"సరే. అంతే" అంటూ అతనితో క్రిందకు దిగివచ్చేసాను. పరమశివయ్యర్, ఎదురుగా యూనిఫారంలో వస్తున్న ఒక పోలీసు అధి కారికి అభివాదంచేసి నా విషయాన్ని వివ రించాడు తమిళంలో. వివరణ నవ్వుతూనే జరిగింది. అతడుకూడా..."చంటివాడి గుడ్డ ముక్కలు" అనడంతో ఇక నవ్వకుండా వుండలేక పోయాడు.

ఆ అధికారి "మీరు ఇప్పుడు చేయబోయే పని శుష్కదండగ. కారణ మేమంటే, మీ బెడ్డింగ్ దొరక్కపోవడమే గాక. మీకు వచ్చిన బెడ్డింగ్ పోగొట్టుకుంటారు" అని తమిళంలో చెప్పాడు. అతని హావభావాల వల్ల విషయం అర్థం అయినా, పరమశివ య్యర్ తెలిగించి చెప్పాడు.

పరమశివయ్యర్ తో అన్నాను: "అందులో పనికివచ్చే ఒక గుడ్డముక్క కూడా లేదు. నేను ఇప్పుడు వంటి మీదున్న జతతో వున్నాను. తెల్లారితే ఇంటర్వ్యూ. ఇంటి దగ్గరనుంచి డబ్బు తెప్పించి ఇవ్వగలను... అంతదాకా...?"

'అర్థమయ్యింది. మద్రాసులో అడుగు పెట్టే ప్రతివస్తువూ అనుమానించదగ్గది. అను మానించడమే మంచిది అనే సామెత మద్రా సులో ముఖ్యంగా పాటించాలి."

"నేను అలాంటివాడిని కాదు, బి. ఏ., పాసయ్యాను. ఉద్యోగంకోసంవచ్చాను."

"విషయం చెప్పాను సామీ! మీరు అలా చేస్తారని కాదు. మీకు వచ్చిన బెడ్డింగు నా దగర కుదువబెటండి. పాతిక రూపాయలు తీసుకోండి మని ఆర్డరు రాగానే యిచ్చే యండి. రూపాయకు రోజుకు అణా మామూలు!"

అతని కర్కశాన్ని గురించి ఆలోచించే స్థితిలో లేను. అతడు అలా నన్ను ఆదుకోవ డమే పదివేలుగా భావించాను. పరమశివ య్యర్ ఇచ్చిన పాతికా పుచ్చుకొని, ఒక జత బటలు కొనుక్కున్నాను. నాన్నకు అర్జంటు టెలిగ్రాం ఇచ్చాను. "పర్సు పోయింది—డబ్బు పంపు" అని.

నా ఈ ఉద్యోగ ప్రయత్నంలో కేలూ తనిచ్చే సామిని దర్శించాను. ఉల్లి ఆవకా యతో ఉల్లి ఆవకాయ జాడీ చూసి, ఆయన మొహం చేరువంత అయ్యింది, ఆయన ఆవ కాయ ప్రాశస్త్యాన్ని, అందులోనూ, ఉల్లితో ఋజావుచేయబడినదాన్ని ఘంట స్వరపాగిడి, మా తండ్రి తాతల వితరణలను, విని మిత్రులయెడ వారికి గల అభిమానాన్ని ఉగ్గడించి, చివరి మాటలో, నా ఉద్యోగం గురించి "హుమ్! కాకి! పో" అనేశాడు ఇవతలపడ్డాను.

ఇంటర్వ్యూ అయ్యింది. అదో పెద్ద తతం గం నన్ను వేసిన మొదటి ప్రశ్న నన్ను తల క్రిందులుచేసింది.నన్ను మరో ప్రపంచంలోకి లాక్కుపోయింది. నేనుఎవరు? నువ్వుఎవరు? ఈసృష్టి అంతా ఏమిటి? అని వేదాంత ఓర వడిని తలంచబోయాను. ఆ చిత్రాతి చిత్ర మైన ప్రశ్న ఏమంటే.

"నువ్వు ఎక్కి వచ్చిన మేడ కు మెట్లెన్ని?"

ఇలాంటి ప్రశ్నల జవాబులలోనుఒట్టి అభ్యర్థుల తెలివిని పరీక్షిస్తారు అతి తెలివితో!

మనిఆర్డరు అందింది, పరమశివయ్యర్ కు డబ్బు చెల్లించి, బెడ్డింగ్ను పుచ్చుకు న్నాను. దాన్ని చూస్తున్న కొలది, నాలో అభిమానం ఎక్కువకా సాగింది.

మద్రాస్ అంతా చూసి "ఇదా మద్రాస్!" అనుకొని సాయంకాలం బండికి తిరుగు మొహం పట్టాను.

ఇంటికివచ్చాను.నన్ను ఇంటర్వ్యూగొడవ ఎవ్వరూ అడగలేదు. "పర్సు అక్కడెంగుకు పెట్టుకున్నావ్!" అన్నాడు అన్నయ్య. "బెడ్డింగ్ అంతే ఎల్లా ఊడిపోయిందే?" అన్నారు నాన్న "ఉల్లి జాడీఅయినా ఆయనకిచ్చావా? "అదీ మర్చిపోయావా?" అన్నది అమ్మ. అది మర్చిపోయావా? అని అమ్మ అనడం 'వెధవ సన్యాసీ' అని సంబోధించినట్లుంది.

నా తెలివితక్కువతనానికి అందరూ నవ్వారు, ఆక్షేపించారు. కోప్పడ్డారు. జాలి పడ్డారు. కొందరంతేనంటూ సమాధాన పర చుకొన్నారు. మరి కొంతమంది లౌకికజ్ఞా నం చదువుతోపాటు చాలా అవసరం అని స్మరించారు. ఇకముందు జాగ్రత్త అవసరం అని హెచ్చరిక చేసారు.

నా హేళ్లాలుకు ప్రత్యామ్నాయంగా వచ్చిన హేళ్లాలునుమాసి ఓదన నవ్విన నవ్వు మరీ విపరీతంగా ఉంది!

'తమ్ముడులారు ఇదిగో" అన్నాడు. చిన్నతమ్ముడి లాగు లాంటిది లాగుమాపి!

ఇక పోతే వీధిలో ఇదే గొడవ ప్రశ్నల వర్షం – ఆ వర్షాన్ని నేను తప్పించుకోలేక చచ్చిపోను కదా ఖర్మ! అని కూడా అనిపిం చిన మాటలో అతిశయోక్తి ఏమీ లేదు—

"ఏమోయి! పర్సు పోగొట్టుకున్నావుట? అని ఎగాదిగా చూసాడు ఒకడు.

"ఎక్కడపోయింది?" అని గుప్పిటచూసి ప్రశ్నించాడు మరొకడు.

"మద్రాస్ సెంట్రల్ లో చూచు కున్నావా?" అని బుజ్జగించాడు ఇంకో ఆసామీ.

"పర్సు అక్కడెందు కెట్టుకున్నావు? అమాయకుడివి!"

"పర్సులో ఎంతుండేమిటి?"

"ఎన్ని జగిలూ బట్టు?"

"బెడ్డింగుమీదే పడుకున్నానంటు న్నావ! మరి ఎలాపోయిందోయి?"

"నీకొచ్చిన బెడ్డింగ్ ఎవరిది?" (చచ్చు ప్రశ్న! ఎవరిదో తెలుస్తే ఈ అఘోరిం పెందుకు?)

"అందులో ఏమున్నాయి?"

"మగాడిదికాకేమిటి?"

"ఆవిడమాత్రం ఎలా మర్చిపోయింది?"

"ఆవిడా నీలాంటిదేలా ఉన్నది? చూడగా!"

"మరి అక్కడెలాఉన్నావ్?"


"ఇంటర్వ్యూ కెలావెళ్ళావ్?"

ఈ వివరాలు చెప్పలేక చెప్పలేక ప్రాణం విసిగిపోయింది. ఉపయోగంలేని చచ్చు ప్రశ్నలు. కాని రామనాథం చెప్పిన సూచన బాగున్నది. అతను పత్రికలో ప్రకటించ మన్నాడు. అప్పుడు, ఆమె (అంటేఇప్పుడు నాదగ్గరున్న బెడ్డింగు ఆసామీ రాలు!) "ఇదుగో మీ బెడ్డింగు నాదగ్గరున్నది. నా బెడ్డింగ్ మీ దగ్గరున్నదన్నా రుకదూ!" అంటూ రాస్తుందట. అప్పుడు స్నేహాలతలో సభ్యులం కావచ్చునన్నాడు.

రామనాథం చెప్పినసూచనను అమలులో పెటాను. పత్రికలో పడింది ప్రకటన. "బెడ్డింగ్ తారుమారు" అంటూ! రోజులు వెళ్లాయి. వారాలు గడిచాయి. నెలలు తిరి

(64 వ పేజి చూడండి)

మార్పు



పి. నరసింగరావు

కుసుమ గిద్దెలూరు సబ్ జడ్జి రఘునాథంగారి ఏకైకపుత్రిక. ఎం. బి. బి. ఎస్. మొదటి తరగతిలో ప్యాసైంది. ఇక మిగిలిందల్లా తన ఆదర్శాలకు, ఆశయాలకు తగ్గట్టు కార్యరంగంలోకి ఉరికి జీవితాన్ని సార్థకం చేసుకోవడమే! ప్రస్తుత క్లిష్టపరిస్థితులలో దేశాభ్యుదయం. ప్రజాశ్రేయస్సుదృష్ట్యా మంచి 'మార్పు' తేవడానికి డాక్టర్లు నిర్వహించవలసిన బాధ్యత ఎంతైనా ఉందని కాలేజీ జీవితంలో ఎంతో ఘాటుగా ఉపన్యాసాలిచ్చేది. మానవకోటికి ప్రధాన సమస్యలైన జీవన్మరణాలూ, రోగాలకు సంబంధించిన వృత్తి నవలంబించే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను అత్యంత శ్రద్ధాసక్తులతో గుర్తించాలనీ, పదవులు, అధికారం, హోదా, ధనం మున్నగువాటికోసమై ప్రాకులాడకుండా నిస్వార్థమైన మానవసేవే తమ ధర్మంగా భావించి అహోరాత్రాలు కృషిచేసి ప్రశంసనీయమైన 'మార్పు' తేవాలని ఉద్బోధించేది. అంతలో సామాన్యజనుల యెడ, నిరుపేదలయెడ ప్రత్యేకమైన ఆసక్తి, జాలి వెల్లడిచేసేది.

ఆమె ఉత్సాహానికి, ఆశయాలకు ప్రొఫెసర్లు తోటి సహాధ్యాయులు ఎంతో మెచ్చుకునేవారు. అయితే కొందరుమాత్రం "ఉపన్యాసాలకేం ఎన్నైనా ఇవ్వవచ్చు! కాని జీవితంలో ఇవన్నీ నిజంగా ఆచరణలో పెడుతుందా? ఒకవేళ అంత నిష్కల్మషంగా ఏ ఒక్కరో పాటుపడినా ఈ గడ్డు రోజులలో ఆదర్శాలూ, ఆశయాలూ కొనవరకూ నిలిచి నెరవేరుతాయా?" అని సందేహాలు వెలిబుచ్చేవారు. ఇక కుసుమసహాధ్యాయిని, ప్రాణస్నేహితురాలు రాజ్యలక్ష్మి మాట సరేసరి. "ఆ ఆశయాలన్నీ మీ బావ విదేశాలనుంచి తిరిగివచ్చిందాకానే, ఆ తర్వాత అతని కౌగిలిలో..." అని కొంటెగా ఏడ్పించేది. కుసుమ కాస్త తీవ్రంగానే, "ఆ అవన్నీ పాతరోజులలో కట్టుకున్న గాలిమేడలు ఇంతకూ చూస్తావుగా? నేను వివాహం చేసుకుంటేగా!" అని ఖండించేది.

మనస్సులో ఇలాంటి అభిప్రాయాలు బాగా స్థిరపడబట్టే రఘునాథంగారు "చూడమ్మా, బావ విదేశాలనుంచి చదువు పూర్తిచేసుకుని క్షేమంగా తిరిగి వచ్చేడు. నీ చదువా, పూర్తయింది. ఈ మాఘంలో మీ వివాహం చేద్దామనుకుంటున్నా" అని అనేసరికి కుసుమకు మిన్ను విరిగి మీద పడ్డట్టయింది. నిజానికి ఆమెకు ఇదివరలో బావంటే ప్రాణమే. ఎంతో చనువుగా తిరిగేది. కాని చదువు పూర్తయ్యేసరికి కొంత వరకు మనస్సుకూడా మారింది. వివాహం చేసుకుంటే తన స్వేచ్ఛాస్వాతంత్ర్యాలు

వస్తాయేమోనని ఆమె భయం. అంచేత మొండిధైర్యం తెచ్చుకుని, "అదేమిటి నాన్నా, ఇంతవరకూ చదివి, పెళ్ళిచేసుకుని ఇంట్లో కూర్చుంటారా?" అంది.

ఈ మాట కుసుమనోటినుండి వెలువడుతుందని ఎన్నడూ ఊహించని రఘునాథంగారూ ఆయన సతీమణి రాధమ్మా, ఒకరి ముఖాలు ఒకరు చూసుకుని నిర్ఘాంతపోయారు.

"అమ్మో మరీ విడ్డూరం! ఇప్పటికే ఇరవై రెండు దాటేయి. ఇంకా ఎప్పుడు? ఏభై ఏళ్ళు వచ్చాకా చేసుకుంటావు?" అంది రాధమ్మ దవడలు నొక్కుకుంటూ.

"నాదు కుసుమా! ఈ మాఘంలో మీ పెళ్లి చేద్దామనుకుంటున్నాం. ఇక బావ, బాగా చదువుకున్నవాడు, పైగా నువ్వంటే ప్రాణం, అతనుమాత్రం నీ ఆశయాలకు అడ్డుపడతాడా?" అని నమారెను ఒప్పించాలని రఘునాథంగారు శతవిధాల ప్రయత్నించారు. కాని ప్రయోజనం లేకపోయింది.

"క్షమించండి నేను ప్రస్తుతం వివాహం చేసుకోలేను" అని కుసుమ ఖండితంగా చెప్పివేసింది.

'ఎవరి ఖర్మకు ఎవరు కర్తలు' అన్న వేదాంతంతో, 'పెద్దవాణ్ణి నేను చెప్పగలిగింది చెప్పేను. ఆతరువాత నీ ఇష్టం" అన్నారు. అంతే కాకుండా అప్పటికి విధదలకు సిద్ధంగా ఉన్న బ్యాంకు డిపాజిటు ఏభైవేల రూపాయలు కుసుమపరం చేశారు.

భర్తమాటకు ఎదురాడని రాధమ్మ, కూతురు వివాహం కాని, స్వంత డిస్పెన్సరీ తెరవడం ఇష్టం లేకపోయినా, బయటకు గట్టిగా ఏమీ అనలేక కుసుమ మనస్తత్వంలో 'మార్పు' తెమ్మని, ఆమెను వివాహానికి సుముఖంగా చెయ్యమని భగవంతుని ప్రార్థించింది.

కుసుమ కొత్తగా డిస్పెన్సరీ తెరచినపుడు, మెడికల్ కాలేజీ అధ్యాపకులు, ఊళ్ళో మిగిలిన డాక్టర్లు, గవర్నమెంటు ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు వచ్చి రఘునాథం గారిని, కుసుమను అనేకవిధాల అభినందించేరు. కుసుమ ఆదర్శాలూ, ఆశయాలూ నిర్విఘ్నంగా నెరవేరాలని ఆశించేరు.

రఘునాథంగారి చెల్లెలుకొడుకు మధుసూదనరావు విదేశాలలో ఐదు సంవత్సరాలు ఇంజనీరింగులో ఉన్నతవిద్యనభ్యసించి ఇటీవలే స్వస్థలమైన విజయవాడ చేరుకున్నాడు. అక్కడనుంచి విశాఖపట్నం వస్తున్నానని మేనమామపేర తంతినిచ్చేడు. అవాళ రఘునాథంగారి సంతోషానికి మేర లేదు. ఆయన, రాధమ్మకూడా. అతనువస్తే కుసుమలో తప్పక 'మార్పు' వస్తుందని ఆశించారు. అందుకే కుసుమ ఇంటికిరాగానే అతిఉత్సాహంతో "అమ్మా రేపు బావ వస్తున్నాడు" అన్నారు రఘునాథంగారు.

ఈమాట కుసుమలో ఒక్కక్షణం అలజడిని కలిగించింది. ఇదివరలో బావతో చనువుగా తిరిగిన మాట వాస్తవమే. కాని ఇకమీదట కాస్త ఎడంగా ఉండాలి. నిజానికి తనకి ఇదో అగ్నిపరీక్ష. అయినా నిగ్రహాన్ని కోల్పోరాదు అని దృఢనిశ్చయం చేసుకుంది.

తన ప్రయత్నానికి నాందిగా "నాకు స్టేషనుకు రావడానికి బహుశా వీలుండదు" అంది అమర్నాడు రఘునాథంగారు, రాధమ్మ స్వంతకారులో స్టేషనుకు వెళ్ళి కాబోయే అల్లుణ్ని వెంటబెట్టుకుని వచ్చేరు.

మధులో శారీరకంగానూ, మానసికంగానూ చాలా ఆరోగ్యకరమైన మార్పులు వచ్చేయి. ఇదివరలో అస్తమానం అతిగా మాట్లాడుతూ అందరినీ నవ్విస్తూ తాను నవ్వే మధు ఇప్పుడు మితభాషియై గంభీరంగా మసలడం నేర్చుకున్నాడు. అయితే స్వతహా కులాసాగా ఉండే స్వభావమేమో ఇప్పటికీ ఆ ఉత్సాహం తరుచు చిరునవ్వుద్వారా వ్యక్తమౌతూనే ఉంది.

ఇంటికివచ్చి అవశ్యాలన్నీ తీర్చుకుని, ఫలహారం, కాఫీ పూర్తయేసరికి పదిగంటలు కావొస్తూంది. రఘునాథంగారితో కబుర్లలోకి దిగేడు. రఘునాథంగారి ప్రోత్సాహం వలన, తన విదేశీ పర్యటనలోని విశేషాలూ, అక్కడి ప్రజల ఆచార వ్యవహారాలూ, ఆ దేశపు సిరిసంపదలు ఇలా ఒక్కొక్కటే సంక్షిప్తంగా చెప్పుకుపోతున్నాడు.

రఘునాథంగారు అన్నీ ఉత్సాహంగా వింటూ "అయితే పాశ్చాత్యదేశాలు అన్నివిధాలా అంతపురోభివృద్ధి చెందడానికి కారణం ఏమంటావు?" అన్నారు నవ్వుతూ.

"అక్కడి ప్రజలలో కార్యదీక్ష, పట్టుదల హెచ్చు. వాళ్ళ దేశభక్తి కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో కనిపిస్తుంది. దేశాభివృద్ధికోసం అందరూ ఏకమై క్రమశిక్షణలో కష్టపడి చేస్తారు"

ఇంకా మధుచేత మాట్లాడించాలన్న దృష్టితో "అయితే మనకు దేశభక్తి లేదంటావా?" అన్నారు రఘునాథంగారు.

"లేదనికాదు. కాని ప్రజలలో చైతన్యం కార్యదీక్ష చాలా తక్కువ. కబురు చెప్పేవాళ్ళూ, విమర్శించేవాళ్ళే కాని నిజంగా ఉత్సాహంగా కష్టపడి పనిచేసేవాళ్ళు అరుదు. పైగా కులమతతత్వాలూ, పార్టీ రాజకీయాలూ పదవీ వ్యామోహం, లంచగొండితనం ఆశ్రిత పక్షపాతం, ఇవన్నీ కలిసి అభివృద్ధిని కుంటుపరుస్తున్నాయి. దానికి తోడు తరచు, ప్రకృతి నిర్దాక్షిణ్యంగా విజృంభించి నానా భీభత్సం చేస్తూ మరింత దారిద్ర్యాన్ని తెచ్చిపెడతోంది" అతని మాటల్లో బాధ వ్యక్తమౌతోంది.

"విదేశాలలో ఉండికూడా దేశ పరిస్థితులను బాగానే జీర్ణించుకున్నావు కాని ఇంతకూ ఏంచేస్తే బాగుపడుతుందంటావు"

"పరిస్థితులలో 'మార్పు' ఏ ఒక్కరి కృషివలనగాని లేదా కొందరి వ్యక్తులవలనగాని ఎన్నడూ ఆశించలేం. దేశం మొత్తంమీద ప్రజలందరూ ఏకమై, ఏకైక లక్ష్యంతో నీతి నిజాయితీలతో కష్టపడి పనిచేస్తే అతికొలంలోనే అన్నిరంగాలలోనూ అభివృద్ధి వస్తుంది. దారిద్ర్యం తొలగిపోతుంది" అతని మాటలు నిశ్చలంగానూ, చాల గంభీరంగానూ ఉన్నాయి.

"ఏమౌతుందో నాయనా! స్వాతంత్ర్యం వచ్చి పన్నెండేండ్లు దాటినా ఇంతవరకూ దేశంలో తిండికీ బట్టకు కొరత పోలేదు సరికదా, రానురాను సామాన్య ప్రజల బాధలు మరింత ఎక్కువౌతున్నాయి" రాధమ్మ మాటల్లో విసుగు, నిరాశా నిండుగా గోచరిస్తున్నాయి.

"ఈ సమస్యలు ఒక్కరోజులో తీరవి

★ మార్పు ★

కావు. కొన్ని దశాబ్దాలు ప్రజలంతా కలిసి అహోరాత్రులు బ్రహ్మాండమైన కృషి చేస్తే అప్పటికి అన్ని రంగాలలోనూ మంచి 'మార్పు' ఆశించవచ్చు...అంతేగాని ఉన్నట్టుండి జనాలు దారిద్ర్యం పోవాలంటే సాధ్యమౌతుందా?" అన్నాడు మధు.

అంతలో వంటమనిషి పిలుపుతో

"లేవండి భోజనాలకు పన్నెండు కావొస్తోంది" అని రాధమ్మ హెచ్చరించింది.

"కుసుమను రానియ్యండి" అన్నాడు మధు.

"ఆ...దానికోసం కూర్చుంటే అయినట్టే ఒక్కొక్కప్పుడు రెండూ మూడూకూడా దాటుతుంది" అన్నారు రఘునాథంగారు కుర్చీలోనుంచి లేస్తూ.

"ఇందాకనేగా ఫలహారం చేసి కాఫీ తాగేను. నాకు ఆకలిగా లేదు. మీరు భోంచెయ్యండి" అన్నాడు మధు.

"కావాలంటే అతనికి మరోసారి కాఫీ ఇస్తా, కానీ ఉండనివ్వండి" అని రాధమ్మ వంటింట్లోకి బయలుదేరింది. ఆమె వెనకనే రఘునాథంగారూ వెళ్లేరు.

* * *

హాల్లో ఒంటరిగా కూర్చున్న మధు ఆలోచనల్లో మునిగిపోయాడు. కుసుమ ఇంటర్ పాసై ఎం. బి. బియస్.లో జాయినయిన కొత్తల్లో ఆమెను చూచేడు. అంతే మళ్లీ చూడలేదు. తను విదేశాలలో ఉన్నప్పుడు ఏ ఆరు నెలలకో, సంవత్సరానికో ఉభయులూ జాబులు రాసుకున్నా వాటిలో యోగక్షేమాలకు మినహా మరేవిధమైన ప్రాధాన్యత లేదు. ఒక్కసారి తన పర్సులోని కుసుమ ఫోటోను బయటకు తీశాడు. విశాలమైన ఆమె ఫాలభాగం, నిత్యం ఉత్సాహాన్ని, వెలుగును వెదజల్లే పెద్దపెద్ద కళ్లూ, బుద్ధికుశలతను తెలియజేసే ఆసూదిముక్కూ, నిండైన ఎఱ్ఱని పెదిమలు, బుగ్గలు, తనివి తీరా చూచి తృప్తిగా నవ్వుకున్నాడు. నిజానికి తన హృదయంలో హత్తుకుపోయిన ఆమె సుందర స్వరూపమే. విదేశాలలో తనను ఏ ఆకర్షణలకు లోనుగాకుండా కాపాడింది. కుసుమ ఇప్పుడు చదువంతా పూర్తి చేసి బాధ్యతాయుతమైన లేడీ డాక్టరుగా పనిచేస్తుంది. ఆమెలో శారీరకంగానూ, మానసికంగానూ ఒకవిధమైన పరిపూర్ణత చేకూరి ఉంటుంది. పాతరోజుల్లో తనంటే ఎంత అభిమానపడేది? తను శెలవులకు వచ్చినప్పుడల్లా ఒక్క క్షణమైనా వదలకుండా తనతోనే గడిపేది. ఆనాటి షికార్లు, సినీమాలూ, పిక్‌నిక్‌లు తలచుకుంటే ఒళ్లుపులకరించింది. మరి అలాంటి కుసుమ తను వస్తున్నాడని తెలిసికూడా ఇంతవరకూ రాలేదేమో? కొంపతీసి ఆమె మనస్తత్వంలో మార్పు వచ్చిందా? ఛ...ఛ...అదేమిటి. కుసుమ తనని ఎన్నడూ మరచిపోలేదు. మరి డాక్టర్ల పనంటేనే అంత. విసుగూవిరామం లేకుండా రాత్రి పగలూ పని చెయ్యాలి! ఇంతకూ మధు నిరాశావాది కాడు. ఆశావాది.

ఇలా అంతులేని ఆలోచనలతో సతమతమౌతున్నాడు. అంతలో రఘునాథంగారు భోజనంచేసి 'బ్రేక్' మని తేన్చుకుంటూ హాల్లోకి వచ్చేసరికి, మధు ఆలోచనలకు అంతరాయం కలిగింది. ఆయన వెనకనే రాధమ్మ కూడా వచ్చింది. మళ్ళీ ఇద్దరూ లోకాభిరామాయణంలోకి దిగారు.

మధ్యాహ్నం రెండుగంటల ప్రాంతంలో కారువచ్చి పోర్టికోలో ఆగింది. రేగిన ముంగురులతో బాగా అలసిన ముఖంతో కుసుమ లోనికివచ్చి మధు పక్కనే సోఫాలో కూర్చుంది.

ఒక్కనిముషం ఒకర్నొకరు ఆత్రుతగా ఆశగా చూచుకున్నారు.

"క్షమించు బావా! అర్జంటు డెలివరీకేసు ఉండడంచేత స్టేషనుకు రాలేకపోయా" అంది కుసుమ రుమాలుతో ముఖం తుడుచుకుంటూ.

"ఇంత స్వల్ప విషయానికే క్షమాపణా?" అన్నాడు మధు చిరునవ్వుతో.

"అన్నట్టు బొంబాయిలో నీకేదో మంచి ఆఫర్ వచ్చిందిగదూ?" అంది ఉత్సాహంగా.

"ఆ. నెలకు ఎనిమిదివందలు ఇస్తారు. మంచి ఉద్యోగమే. ఎక్సెప్ట్ చెయ్యడానికే నిశ్చయించా" అన్నాడు.

"ఎప్పట్లో జాయిను కావాలోయ్?" అన్నారు రఘునాథంగారు.

"ఈ నెలాఖరులోగా" అన్నాడు.

మంచి ఉద్యోగం మధుకు దొరికినందుకు రాధమ్మ మనస్సులో తృప్తిపడ్డా "అదేమిటయ్యా! ఏడేళ్ళకు పైగా విదేశాలలో గడిపి స్వదేశం తిరిగివచ్చి కొన్నినెలలైనా ఇంటివద్ద ఉండకుండా మళ్ళా బొంబాయిలోనా స్థిరపడడం?" అంది నిరుత్సాహంగా.


"వెళ్లక ఏంచేస్తాడు? మనకు కావలసినపుడు రమ్మంటేమాత్రం మంచి అవకాశాలు వస్తాయా? తప్పక వెళ్ళవలసిందే" అన్నారు రఘునాథంగారు.

ఇంతలో వంటమనిషివచ్చి 'మూడు గంటలు కావస్తోంది. భోజనాలకు లెండని' హెచ్చరించడంతో కుసుమ మధు భోజనాలకు లేచేరు.

* * *

వివాహమైతే చేసుకోదలచుకోలేదు కాని కుసుమకు బావంటే అయిష్టం, పగ లేవుగా? అంచేత సభ్యతకోసమైనా ముభావంగా ఉందామనుకొన్న తన పట్టు కొంత

52 వ పేజీచూడండి)



ఒకమంచి గ్రంథాన్ని చదివిన తర్వాత, అందులోని కథావస్తువులోగాని, సంఘటనలలోగాని నా పరికత ఎంత వరకుంది? జీవితంలో అలాంటి వాటికి అవకాశముంటుందా? అని ఆలోచించడం అరుంధతికి సహజంగా అబ్బిన అలవాటు. ఒక్కొక్కసారి, నా పరికతనుగురించి తర్కించుకోవడం మొదలెట్టి సూర్యోదయం వరకూ గడిపిన రాత్రులనేకం. అయితే, అరుంధతికి అటువంటి జీవితపు లోతుపాతులనుగురించిన తార్కిక చింతన కలగడానికి కారణమేమిటి? ఇంకా ఇరవై వసంతాలు నిండీ నిండని అరుంధతి కన్యాసహజమైనకోరికలపట్ల ఆరాటపడక, జీవితంలో ఎప్పుడో ఆలోచించవలసిన విషయాలను ఆలోచించడం అప్రస్తుతమనిపిస్తుంది. కాని, అరుంధతి యితరుల సలహాలనుగాని, అభిప్రాయాలనుగాని తన ప్రవర్తనకు అన్వయించటానికి ప్రయత్నించదు. అసలు, అరుంధతి జీవితంలో వున్న ప్రత్యేకతే అదని ఆమె తండ్రి దయానందరావుగారు చాలసార్లు నాతో చెప్పారు.

దయానందరావుగారు ప్రభుత్వోద్యోగిగా మరో ఐదేళ్ళ జీవితం మాత్రం బాకీపడి వున్నారు. మేమూ వారు ప్రక్కప్రక్కన లేకపోయినా, ఊరు చిన్నది కావడంలో పక్కీళనుంచీ ఆయనకూ, మా నాన్నగారికీ స్నేహం పెంపొందుతూ వచ్చింది. దయానందరావుగారికి భార్య, ఒక ఆడబిడ్డ వున్నారు. మా నాన్నకు నేనొక్కడినే పుత్రుణ్ణి. అమ్మ ఆరోగ్యంగా నేవుంది. నేనూ అరుంధతి స్కూలుఫైనల్ వరకూ ఒకే స్కూల్లో, ఒకే క్లాసులో వుంటూ చదువుకున్నాం. కాని దయానందరావుగారి కూతురు అరుంధతితో నేనెప్పుడూ మాట్లాడవలసిరాలేదు. సాంబశివరావుగారి ఏకైక పుత్రుడనైన నాతో మాట్లాడవలసిన ఆవశ్యకత అరుంధతికీ లేకపోయింది. ఇంకో తమాషా ఏమిటంటే, వాళ్ళింటికివెళ్ళి, ఎన్నోసార్లు వాళ్ళమ్మతో సొదిచెప్పివస్తుండేవాడిని, అరుంధతి అక్కడే వుండేది! అరుంధతికూడా మా అమ్మతో పిచ్చాపాటీ మాట్లాడుతుంటే నేనే కాయాల, యామాల తారట్లాడుతూ ఉండే వాడిని.

విద్యాసంవత్సరాలు కలిసి విద్యాభ్యాసం చేసిన యువతీ, యువకులం, ఆ యింటికి యీ యింటికి గచ్చకాయలా తిరుగుతూ ఇచ్చకాలు చెప్పుకొన్న స్నేహితుల బిడ్డలం, ఒక్కనాడు వోరత్రి తియ్యగా, పోనీ పుల్లగానైనా మాట్లాడుకోవటానికి వీలు చిక్కలేదంటే, వీలుకలుగచేసుకోలేదంటే వాస్తవికత కుంటుబడినట్లే అనిపిస్తుంది. అదే ఎవరో ఏదో కథగా వ్రాస్తే పాఠకలోకం చదివి, "పిచ్చికథ" అని అవతల పారేసి, కొంచెంసేపు ఆలోచనలో మునిగిపోతారు.

దయానందరావుగారి పుత్రికారత్నం స్కూలుఫైనలు ప్యాసయింది. పదహారేండ్ల ప్రాయంలో, అందానికందం, విద్యాబుద్ధులు అన్నీ వున్నాయి. సాంబశివరావుగారి సుపుత్రుడు చిరంజీవి సుబ్బారావు స్కూలుఫైనలు అదేసంవత్సరంలో పద్దెనిమిదేళ్ళప్రాయంలో ప్యాసయినాడు. అందానికందం వుంది. కాని ఎందుకూ కొగ



గాని స్కూలుఫైనల్ నేటి విద్యాప్రమాణంలో ఎంత?

ఆనాటిపరిస్థితులలో మానాన్న నన్ను వుద్యోగానికి పురిగొల్పకపోయివుంటే, నేను కథ వ్రాయవలసిన అవసరం లేకపోయేది!

అయితే నేను బాధపడింది ఒక్కందుకు! అంతవరకూ దయానందరావుగారు కూడ చెట్టింది బండిచక్రమే అయినా, రిటైర్ అయ్యేలోగా అరుంధతిని గ్రాడ్యుయేట్ చేసి తీరాలనే సంకల్పంతో వున్నారు. అందువల్ల అరుంధతిని కాలేజీ చదువుకు పంపించారు. అరుంధతి పైచదువుకు పోతున్నదనే బాధకంటే, ఆ అదృష్టం నాకు లేకపోయెనే అని మనః క్లేశం కలిగింది. అనవసరంగా మనసు చెడగొట్టుకుంటున్నానేమో అనిపించింది. అయినా, పరిస్థితులు తేటతెల్లంగా కనిపిస్తున్నప్పుడు విచారించి ప్రయోజనమేముంది? మానాన్న మానాభిమానాలను చంపుకోకుండా ఎంతో కొంత సంపాదిస్తూ, అంతవరకూ మర్యాదకు భంగం లేక సంసారాన్ని యీదుతూ వచ్చాడు. స్కూల్ ఫైనల్ ప్యాసయ్యాక, ఆ బాధ్యతను నేను స్వీకరించకపోతే, సంసారం గడవదు. అందుకని, నాచదువునుగురించి ఎక్కువగా ఆలోచించలేదు. వెంటనే ఒక బేంక్‌లో గుమాస్తాగాచేరాను. అంటే, జీవితాన్ని బాధ్యతల బోనులో బంధించానన్న మాట.

అరుంధతి గుంటూరుకు ప్రయాణమైపోయేరోజున కాబోలు, మా అమ్మకు చెప్పిపోదామని వచ్చింది. వచ్చేసరికి వరండాలోనే వాలుకుర్చీలో పడుకుని 'కళాపూర్ణోదయం' నాండి టైల్ పుస్తకం మరోసారి చదువుతున్నాను. చదువుతున్న వాడినల్లా ఛటుక్కున లేచి నిల్చున్నాను.

నేనునిల్చోవడంవల్ల ఒక్కక్షణం ఆగినా, వెంటనే తలవొంచుకుని లోపలికెళ్ళింది అరుంధతి. నాకేమీ తోచకపోయినా, అరుంధతి నాకు దూరమైపోతున్నదన్న భావనతో మనస్సు ఒక్కసారి కలవరపడింది. ఎందుకు నాకీబాధ? అని నన్ను నేను ప్రశ్నించుకోవలసిన అవసరం ఏర్పడినందుకు సిగ్గుపడ్డాను.

"ఆడపిల్లవయినా అదృష్టవంతురాలివి అరుంధతీ! ఈకాలంలో మగవాడికైనా, ఆడదానికైనా విద్యవల్ల ప్రయోజనంవుంది తల్లీ! బుద్ధిగా చదువుకుని పైకిరావాలని ఆశీర్వదిస్తున్నానమ్మా!" అంటోంది అమ్మ లోపలినుంచి.

అరుంధతి ఏంమాట్లాడుతుందో విందామనే కుతూహలం రేగింది నాలో. పుస్తకం మూసేసి, లేచి కూర్చున్నాను.

"అప్పుడే చదువు చాలించారేం అత్తయ్యగారూ?" అంది అరుంధతి.

'అవునమ్మా! పరిస్థితి అటువంటిది! మీ మామయ్య ఇక సంపాదించి, చదువు చెప్పించలేరు. ఇంతకాలం మర్యాదగా గడిపాం. ఇక ఆ మర్యాదను నిలబెట్టుకోగలగడమే మాక్కావలసింది. అందుకు, సుబ్బారావు వుద్యోగం చేయక తప్పదు."

అమ్మ కంఠంగూడ గద్గదికమైపోతూంది.

"పోనీలే అత్తయ్యా, లక్షణంగా వుద్యోగంలో చేరాడు. జీతంగూడ బాగానే వుంటుందనుకుంటా! చిన్నతనంలోనే జీవితానుభవం పొందితే, ఈ భవిష్యత్తు సుగమంగా వుంటుంది. నేను చదివిమాత్రం బావుకోబోయేదేముంది?" అన్నది అరుంధతి. తేలిగ్గా అనాలని ప్రయత్నించి విఫలురాలైనట్టు అరుంధతి మాటల్లోని వొడుదుడుకులే స్పష్టంచేశాయి. అయితే, నేను చదువుమానేయటం అరుంధతికికూడ కష్టంగా వున్నమాట. పైచదువుకు పోతున్నదనేసంతోషం ఆమెలో ఎక్కువగా లేదని గ్రహించాను. కాని, నాగ్రహణశక్తిమీద నాకు విశ్వాసం లేదు.

"వస్తానత్తయ్యా!" అని చెప్పి, బయటికొచ్చింది అరుంధతి. నేను మళ్ళీ లేచి నిల్చున్నాను.

"సాయంత్రం బండికి గుంటూరు వెళ్లుతున్నాను."

ఓ సంబోధనా లేదు ఏమీ లేదు. గోడలకు చెప్పినట్లు చెప్పింది. నేను మాట్లాడాలి. మాట్లాడితే జీవితంలో మొదటిసారి. మొదటిసారి మాట్లాడేతీరు, వాతావరణం అంత విచారకరంగా కుదిరినందుకు విచారమేసింది. కాని, ఏదో మాట్లాడక తప్పదు.

"అరుంధతీ!"

అరుంధతి నా ముఖంలోకి చూసింది.

ఇక నేనేం మాట్లాడాలి?

"ఉద్యోగం బాగానేవుందికదూ!"

తిరిగి అరుంధతే ప్రశ్నించింది. నాకు ఆశ్చర్యం కలిగింది! ఎన్నడూ నోరారా మాట్లాడిఎరుగని అరుంధతి, ఇంత చనువుగా మాట్లాడ్డం ఒకరకమైన ఆనందం కలిగించినా, నానోరు విడనమ్మా అని చిరాకుపడ్డాను. అయినా ప్రయత్నించి.

"బాగానే వుంది అరుంధతీ, కాలేజికి వెళ్తున్నావుకదూ! శ్రద్ధగా చదువుకోండి......"

"సాయంత్రమే వెళ్తున్నానండీ. నన్ను మరచిపోగూడదా మీరు?" అంది అరుంధతి నవ్వుతూనే.

"నీ ప్రశ్నకు సమాధానం కన్నా, నేనూ అదే ప్రశ్న వేస్తే బాగుంటుందికదూ అరుంధతీ." అని నేనూ నవ్వాను. అరుంధతి మళ్ళీ నవ్వింది.

"నమస్తావండీ, మళ్ళీ శెలవల్లోనే రాక!"

మెరుపుతీగలా సాగిపోయింది అరుంధతి! కాని, కాలేజీ విద్యతో మరీ మెరిసిపోతున్న అరుంధతిని, హృదయ మందిరంలో పదిలపరచుకున్నందువల్ల కలిగే ప్రయోజనం గాని, పదిలపరచుకోవటానికిగల హేతువు గాని ఏమీ లేదనిపించింది నాకు. వెంటనే పుస్తకం తెరిచాను.

* * *

నాలుగేండ్లు గడిచిపోయినయ్. ప్రతి శెలవుకూ అరుంధతి వచ్చిపోతూ వుండేది. తీరిక సమయాల్లో అరుంధతీ నేను లోకాభిరామాయణం మాట్లాడుకునే వాళ్ళం గాని, ఆవిడ జీవితం గురించి నేను గాని స్వబుద్ధి ఆచరించిన నా జీవితాన్ని గురించి అరుంధతి గాని ఎప్పుడు ప్రస్తావించుకోలేదు. ఒకరి మనస్సులోని విషయాలను మరొకరం తెలుసుకోవాలనే వుత్కంఠ అసలు లేదని చెప్పలేను కాని, అరుంధతిమాత్రం అల్లాంటి అవకాశం తను తీసుకోనూ లేదు, నాకూ యివ్వనూ లేదు. అయితే యీ నాలుగేండ్ల అనంతరం నేను గ్రహించగలిగింది ఒక్కటి: ప్రత్యక్షంగా కాకపోయినా, పరోక్షంగానైనా నా జీవిత చర్యలను, వాటిలో కలిగిన పరిణామాలను అరుంధతి గమనిస్తూనే వుంది. ఆ గమనింపు నాలో కనబడనీకపోవడం, అరుంధతికి యిసుమంత విచారం కలిగించినా, ముఖతః ఎప్పుడూ చెప్పలేదు.

బి. ఏ. పూర్తిచేసి వచ్చింది శెలవులకు. ఏప్రిల్ నెల మధ్యకాలం. పగలంతా వడ దెబ్బతో శరీరాలు కమిలిపోయినా, సాయంత్రానికి బాగా చల్లబడ్డది. నేను వరండాలో ఆరాం కుర్చీలో కూర్చుని యిటీవల వెలువడిన "మమత" చదువుతున్నాను. చల్లగా వీస్తుంది గాలి; గాలిలో తేలివస్తున్న సన్నజాజుల పరిమళం గ్రంథపఠనానికి మరీ వుత్సాహాన్ని కల్పిస్తున్నది.

"నమస్కారమండీ..." అన్నది తీయని గొంతుక. పుస్తకం ప్రక్కకు తీశాను.

"ఎప్పుడు వచ్చితివి అరుంధతీ!" అన్నాను కొత్త సొగదీస్తూ అరుంధతి. బి. ఏ. నుద్దేశించి.

'ఇక్కడికయితే యివ్వాళే వచ్చాను. వేళకాని వేళలో ఏమిటా చదువు?"

"మమత!"


"ఎవరిదది?"

కొంటెగా చూచింది.

ఇక నేను జాగ్రత్త వహించడం మంచిదనిపించి "ఈ పుస్తకం పేరులే!" అన్నాను, లేచి యింట్లోకివెళ్ళి మరోకుర్చీ తెచ్చిస్తూ.

"సుబ్రావ్ గారూ, మీ ఎదురుగా

తిరిగి ఆశ్చర్యముగా పూర్తి స్వస్థత చేకూరుతుంది!



పిల్ ఫర్ - ప్రూఫ్ మూతతోను క్రొత్త ఎట్టి లేబిల్ తోను యిప్పుడు సరఫరా చేయబడు చున్నది.



ఇప్పుడు వాడుకలో లేని ఎట్టిరాపర్

వాటర్ బరీస్ కాంపౌండ్ టానిక్కును ప్రపంచములో ఆరోగ్యమును వాంఛించు పిన్నలు పెద్దలు అందరూ కూడా ఆరోగ్యము నిచ్చుటలో పాటిలేనిదని పేరొందుటచే విడువక వాడుచున్నారు.

వాటర్ బరీస్ కాంపౌండ్ లో ముఖ్యమైన పోషక పదార్థములు కలసియుండుటచే, సౌఖ్యప్రదమగు జీవితమును ప్రసాదించి మీ కుటుంబమునకు అవుసరమైన అదనపు శక్తిని చేకూర్చును.

వాటర్ బరీస్ కాంపౌండ్ ఎడతెగని దగ్గు, పడిశములు, శ్వాసకోశపు రుగ్మతలను నివారించును. వ్యాధినుండి త్వరితముగా కోలుకొనుటకు డాక్టర్లు దీనిని సిఫారసు చేయుచున్నారు.

ఆరోగ్యమునకు హితమైన

వాటర్‌బరీస్ కాంపౌండ్

వాడుడు

★ వాస్తవికత ★

కూర్చోవటానికి రాలేదు, మీరు నాతో వస్తారేమోనని..."

అంది నవ్వుతూ, సుబ్రావ్ అనగానే నా గుండె జలుమంది. ఆమెతో వెళ్ళితే "సుబ్రావ్" చచ్చిపోతాడు. ఏదో మూడింది లే అనుకుంటే ఎలా? అరుంధతివెంట యాంత్రికంగా నడిచాను.

మొదటినుంచి పార్కుకు పోవటం నాకు లేని అలవాట్లలో ఒకటి! నాకు అలవాటు లేకనో, లేక తీరికా లేదో, మెల్లగా పూగు దాటించి పాలగట్లు పట్టించింది అరుంధతి. బహుశః పెట్టగలసిన చీవాట్లు మంచి ఘాటుగా, భారీ ఎత్తున వుండి వుంటాయనుకున్నా. అయినా. అరుంధతికి జవాబు లివ్వలేనంత అసమర్థుణ్ని కాదనే నమ్మకం నా కుంది.

ఓ చేనుగట్టున మధ్యన గజం దూరమునుంచి కూర్చున్నాం. సంభాషణ ఆరంభించాల్సిన వంతు ఆవిడదే గనుక, నేను వూరుకున్నా.

"కవికుమారా?" అంది నాందిగా నాటక ఫక్కీలో.

"అరుంధతీ! ఏమిటీ సంబోధన!" అన్నాను అప్పుడే ఆవరిస్తున్న విచారాన్ని కప్పిపుచ్చుకుంటూ.

"మరేమని పిలవమంటావు? "కవివర్యా, కవిరాజా, కవిసమ్రాట్ విజయీభవ!" అని జైకారం చేయమంటారా?" అంది అదే ధోరణిలో.

అంతవరకూ అరుంధతి పట్ల లేని దురభిప్రాయం నాలో అంకురించింది. దానికి తోడు కొద్దిపాటి ఆవేశమూ తోడయింది.

"అరుంధతీ, నీ హేళనతో నా హృదయం యిప్పటికే బరువెక్కిపోయింది. అయినా, నా కృషిని విమర్శించటానికి నీకేమీ అర్హత్యం లేదనుకుంటా!"

అని, ఛటుక్కుని లేచాను. కాని నేనెందుకు ఆవేశపడ్డానన్న ఆలోచన రానే వచ్చింది. కాలు సాగలేదు. కూర్చో బుద్ధి కాలేదు.

"కూర్చోండి కవీ!" అన్నది అరుంధతి గట్టిగా నవ్వుతూ.

"నన్నెందుకు చంపుతావు, సుబ్బారావు అని పిలవరాదూ!" అని ప్రాధేయపడుతూనే కూర్చున్నాను.

అరుంధతి ముఖం గంభీరమై పోయింది. అరె! అంత నవ్వు ఒక్క క్షణంలో ఏమైనట్టు?

"నా సంతోషం నీకు బాధను కలిగించింది కదూ!"

నేను మౌనంగా ఉన్నాను.

"అయితే, మీ బాధ నాకు ఆనందదాయకం కాదు..."

చచ్చాన్రా దేవుడా, అరుంధతి మాట్లాడేది తెలుగేనా అనిపించింది.

"నన్ను క్షమించు అరుంధతీ!" అన్నాను యింకేం అనలేక.

"సరేలే!" అంది గబుక్కున.

నేను నవ్వాను!

అరుంధతీ నవ్వింది.

మా యిద్దరి నవ్వులమధ్య, సంభాషణ మంచి రసకందాయంలో నడిచింది.

"చాల కావ్యాలు చదివావుకదూ!"

"ఔను అరుంధతీ!"

"అంతా ప్రాచీన వాఙ్మయమేనా లేక..."

"నేడు పుష్కలంగా వెలువడుతున్న డిటెక్టివ్ సాహిత్యంవరకూ చదివాను..."

"అయితే, ఒక పద్యకావ్యం వ్రాయలేకపోయావా?"

"చాలమంచి ప్రశ్న వేశావు అరుంధతీ! దీన్నిబట్టిచూస్తే నీవూ బాగానే గ్రంథపరనం చేసినట్లున్నావ్—" అన్నాను.

"ఏదో చదివాలే కాలక్షేపానికి! నా ప్రశ్నకు జవాబుచెప్పవేం?..." అంది రెట్టిస్తూ.

"నాకు కొన్ని ఆశయాలున్నాయి అరుంధతీ! మరికొన్ని అభిప్రాయాలున్నాయి. వాటిని ప్రకటించాలనే వుద్దేశ్యంకన్నా, వాటివల్ల సమాజం లాభం పొందాలనే లక్ష్యం గాఢమైంది. అయితే నాకై నేను ప్రకటించుకోవడం ద్వారా, సాహిత్య ప్రయోజనం తగ్గిపోతుంది. అందుకని పాత్రలు కావాల్సివచ్చాయి."

"కావ్యంలో పాత్రలుండవా? ఒక్కొక్క కావ్యమాయినని, నాయకుని ఎంత వుదాత్తంగా చిత్రించారు కవులు! వాళ్ళ ద్వారా ఎన్ని సందేశాలను ప్రజలకందించలేదు..."

"కాని, నేను కోరుకునే పాత్రలు, కావ్యాలలో యిముడవు అరుంధతీ! లేక యిమడ్చలేకపోవడం నాచేతకాని తనమని నీవన్నా సిగ్గుపడను. మరోకమాట, నా పాత్రలు కావ్యానికి న్యాయం చేకూర్చలేవు కూడా...!"

"అందుకని కథలు రాస్తున్నానన్నమాట!"

"అందుకోసమంటే? విపులంగా అడిగితే చెప్తాను..." అన్నాను ఎందుకోసం ఆ ప్రశ్న అడిగిందోనన్న సంశయంతో.

"నీ ఆశయాలను పదిమందికి చెప్పటానికి నీ అభిప్రాయాలతో అమాయకులను పాడు చేయటానికి కథలు వ్రాస్తున్నావు! అంతేనా?"

అరుంధతి దెబ్బతిన్న మొహంపెట్టి అడగటం నా కెంతో ఆశ్చర్యం వేసింది. అయినా సమాధానం చెప్పాలి.

"పొరబడ్డావు అరుంధతీ! కథారచనకూడ సాహిత్య ప్రక్రియలలో ఒకటని మరిచిపోతున్నావు. సాహిత్య ప్రయోజన మేమిటో బహుశః నీవంటి పాఠకులకు కరతలామలకం అనుకుంటాను. సాహిత్య ప్రక్రియల్లో ఒకటైన కథారచనలో నేను కృషిచేస్తున్నాను. దాన్ని ఒకకళగా ఆరాధిస్తున్నాను. అందుకు నా ఆశయాలు, అభిప్రాయాలు వుపకరిస్తున్నాయి! అంతే!"

చెప్పదలచుకున్నదేమో, సాధ్యమైనంత స్పష్టంగా విపులంగా చెప్పగలిగాననే ధీమాతో పచ్చని పైరువంక చూస్తూ, అసలటు చూడకుండానే కూర్చున్నాను.

అరుంధతి కాసేపు ఏమీ మాట్లాడలేదు. నేనూ అంతే! ఏమిటీ యీ నిశ్శబ్దం అని ప్రక్కకు తిరిగాను. అరుంధతి లేదు. కనుచూపు మేరవరకూ కనిపించలేదు.

"అయితే సుబ్రావ్ జీ..." అంటూ అటు ప్రక్కకొచ్చి కూర్చున్న అరుంధతి బాగా ఆలోచించిన ముఖంపెట్టి

"నీవు ఏదోఒక చవకబారు కథావస్తువును తీసుకుని నీ ప్రియురాలి నవ్వునుగురించో, సముద్రతీరపు చల్లగాలిని గురించో పది పేజీలు గీకిపారేస్తే, ఆకథవల్ల ప్రయోజనమేమిటి నాయుక్తం"

"వస్తువు బాగాలేకపోతే కథ బాగలేదంటారు. బాగ రాయలేకపోవడమని ఎవరూ అనరు కదా అరుంధతీదేవి! కథరాయటానికి

జడ్జి: ఈ సారికూడా నీవు దొంగతనము చేయడానికి కారణం?

దొంగ: బియ్యం ధర పెరిగిపోయింది బాబూ!

జడ్జి: అయితే దొంగతనమా!

దొంగ: మీరు శిక్ష విధిస్తే జైల్లో వేళకు భోజనము పెడతారని.

కె. యస్. ప్రకాశరావు.

విశాఖపట్నం.

★ వాస్తవికత ★

శిల్పం వుండాలి. కథనడవటానికి వస్తువుండాలి ఏమంటావ్?"

"అయితే కథలు నిష్ప్రయోజనాలు కావంటావ్?"

"అంటానేమిటి? ఇందాకటినుంచి నెత్తి కొట్టుకుని చెబుతుంటేను... కాని. అరుంధతీ నాతో యింత తర్కించటానికి కారణం?

"మిస్టర్ సుబ్రావ్."

అంది నవ్వుతూ.

ఇంతకీ పత్రికల్లో సుబ్బారావుకు బదులు "సుబ్రావ్..." అని పడటం వచ్చింది. కాలేజీ జీవితంలో ప్రవేశించిన అరుంధతి తన దినచర్యలో కొంతభాగాన్ని సాహిత్యపరం చేసిందని తర్వాత విన్నాను. సాహిత్య సభల్లో పాల్గొనడం ఉద్గ్రంథాలు పఠించడం. ఆధునికం అనుకోబడుతున్న ఉత్తమ నవలలు, కథలు చదివి విమర్శనా పూర్వకమైన అభిప్రాయాలను డైరీలో వ్రాసుకోవడంకంటె సల్లక్షణాలను అలవర్చుకున్నాననీ, అల్లాంటి కార్యక్రమం తన మనస్సుకెంతో ఆనందాన్ని హాయిని ప్రసాదించేదనీ అరుంధతి స్వయంగా చెప్పింది.

అందుకే నా పనిపట్టావు అనుకుని నవ్వుకున్నాను. ఆ సమయంలో నా ఆనందానికి మేరలేకపోయింది. నాతోటి యువతి బి. ఎ. ప్యాసయిందని కాదు. అజన్మసంస్కారానికి తగినట్టు ఉత్తమ నాగరికతను, ఉదాత్తమైన అభిరుచులను ఏర్పరుచుకున్నందుకు! నా జీవితంలో నేనుఏమిటో సాధించావంటోంది అరుంధతి కాని నేను తృప్తిపడలేను. అలాగా ఎన్నిసార్లన్నా నేను తృప్తిపడినట్లు ఆమెకు తోచివుండదు బహుశః!

* * *

ఒకఏడాది యిట్టే దొర్లిపోయింది. అరుంధతి వుద్యోగం చేస్తానంటుంది. వాళ్ళ నాయన పెళ్ళిచేసుకోవక లేనిపోని భారం నీకెందుకంటాడు. ఏమయితే నేం బి. ఏ. ప్యాసయిన అరుంధతి పంతమే నెగ్గింది. ఆడపిల్లల హైస్కూల్లో టీచర్ గా చేరింది. నూటయిరవై రూపాయలదాకా జీతం! ముగ్గురుమనుషులు, ముసలాయన సంపాదిస్తున్నాడు!

అరుంధతి ఉద్యోగంలో చేరాక నాకో రకమైన ఆలోచనలు చెలరేగుతుండేవి. అరుంధతికి తల్లి, తండ్రీవున్నారు బి. ఏ. ప్యాసై 120 సంపాదిస్తుంది. ఆస్తంటూ లేదు. నేనూ ఒక్కణ్ణే! బి. ఎ కాను, కాని నాలుగేండ్ల మంచి వుద్యోగంచేస్తూ, యీనాడు 160 దాకా సంపాదిస్తున్నాను. అమ్మ, నాన్న వున్నారు. జీవితాలు ఎంత విచిత్రమైనవి! అరుంధతి నాపై మమకారం పెంచుకొని వున్నా, లేక నేను అరుంధతిని నాదానిగా చేసుకోవాలనేసంకల్పంతో ప్రేమానురాగాలను పెంపొందిచుకుంటూ వచ్చినా. చివరకి "బి.ఏ."దారుణంగా మా ప్రేమతంత్రులు తెంచి, హృదయాలను ఖండించేది. కాని అల్లాంటి పొరపాటు అదృష్టవశాత్తు ఉభయులలో ఎవరివల్లా జరక్కపోవడం సుకృతమని తలంచాను. ఒక వేళ జరిగితేఎంత అవాస్తవికత!

అరుంధతి వుద్యోగంలో చేరి ఆరు నెలలు కావచ్చింది. ప్రతిసాయంత్రం అరుంధతి నేను కలిసి కబుర్లు చెప్పుకుంటూ నేవున్నాం. ఎప్పుడూ ఏదో పుస్తకం చదివానని, దాన్ని విమర్శిస్తూ వుండేది. నాకు తోచినట్లు నేనూ సమర్థిస్తూండేవాడిని 'కథలు వ్రాయడం మానేశావేం' అంది ఒకనాడు ఎంతో తీవ్రంగా! ఆవిడ అడిగినందుకైనా నే అరవై జను వ్రాసెయ్యొచ్చునంత ఆప్యాయతతో నిండా మాటల్లో: ఆవిడ అనే ప్రతిమాటకు కరిగిపోవడం, నేను మరీ దగ్గరయిపోతున్నానేమో అనే సందేహాన్ని. నాకు కలిగించింది. స్త్రీ హృదయం కోమలమైంది: సహజంగా జాలిపడే తత్వముంటుంది. ఏ క్షణంలోనైనా అరుంధతి మనస్సు నాయందు లగ్నమైతే, నేను తీరని ద్రోహం చేసినవాడినే అవుతా: అంచేత అరుంధతితో మాట్లాడేప్పుడు జాగ్రత పడటం అవసర మనిపించింది అరుంధతి అంత తీవ్రంగా అడిగినా

"ఆc. ఏం కథల్లే పిచ్చి కథలు!" అని వెటకారంగా అన్నాను.

"నిన్ను సుబ్బారావు అనడం నాకేం బాగాలేదుగాని, నాకుకృష్ణుడంటే ఎక్కువ మక్కువ, కృష్ణా అని పిలుస్తాను బాబూ.." అంది అరుంధతి కుర్చీని యింకా నా దగ్గరగా లాక్కుంటూ ఇదెక్కడి పిచ్చిరా భగవంతుడా అనుకుని. సరేలే అన్నాను.

"అత్తయ్య ఏం చేస్తోంది?"

"వంకాయ కూర వండుతూ ంది."

"కృష్ణా!"

"ఆc!"

"నా వుద్యోగం భలే హాయిగా వుంది."

"మంచిదేగా!"

"కాని, నాన్న పెళ్ళిచేసుకో మంటున్నాడు."

"ఇంకా హాయి!"

అని గభాలున అనేశానుగానీ, ఆ సమయంలో నానోట ఆ మాట రావడం ఉచితంగా తోచలేదు సిగ్గుపడ్డాను కాని ఆమె అరుంధతి, విద్యావతి, విమర్శనాజ్ఞానం వుంది."

"అయితే నీవుకూడా నన్ను పెళ్ళిచేసుకో మనే సలహా యిస్తున్నావా?"

"ఖచ్చితంగా..."

"అయితే, నీకూ నేను అదే సలహా యిస్తున్నాను..." అంది మూతి బిగించి, అదెటో చూస్తూ.

"నీ సలహా తప్పకుండా పాటిస్తాను అరుంధతీ! అయితే నా జీవిత భాగస్వామి ఎవరనేది నిర్ణయం కాలేదు..."

"అందుకే కృష్ణా! నేనూ యిప్పుడే కాదంటున్నాను..." అంది, పంటు జాచుకుని అరుంధతి

"అయితే అందాక ఆగడం మంచిదే!"

"కాని నేను ఎన్నుకోవడం జరిగిపోయింది కృష్ణా!"

"ఇక ఆలస్యమెందుకు?"

"అతడు నన్ను స్వీకరిస్తాడో లేదో?"

"ఎందుకంత అనుమానం? నిన్ను కాదనటానికి అతడి దగ్గర నీకంటే ఎక్కువ అర్హత లున్నాయా?"

"లేకపోవచ్చు! కాని, అతని దృష్టిలో నే నింతవరకు వున్నానో లేనో..."

"అయితే ఒక పనిచేద్దాం. అతని అడ్రసు నాకిచ్చెయ్! మెల్లగా అతని అభిప్రాయాన్ని రాబట్ట ప్రయత్నిస్తాను. నీవంటి స్నేహితురాలికి యీ మాత్రం మాట సాయం చేయలేననుకున్నావా అరుంధతీ!..."

కలం కాగితం తీసుకొని కాగితం పై అడ్రసు వ్రాసి మడిచి నాకిచ్చేసింది. నేను దాన్నలాగే జేబులో వుంచేసి,

"రేపు వుదయం ఆరుగంటలకే బయల్దేరతాను అరుంధతీ..." అన్నాను.

"అడ్రసు ఒక్కసారి చూసుకోరాదూ! తెలుస్తుందో తెలియదో..."

'ఫర్వాలేదులే రేపు చూసుకుంటాను." అని లోపలికెళ్ళాను కాఫీ తీసుకొద్దామని. మళ్ళీ వచ్చేసరికి అరుంధతి లేదు అక్కడ.

* * *

మర్నాడు వుదయం కాఫీ త్రాగకుండానే బయల్దేరి వెళ్ళాను, అరుంధతి వరించిన యువకుని అన్వేషణార్థం కాదు — అరుంధతి వద్దకే! ఈ లోకంలో ఆత్మద్రోహం చేసుకునే అమాయకులు కూడ వున్నారన్న విషయం, అటువంటి వాళ్ళను కాపాడవలసిన బాధ్యత నాలాంటివాళ్ళ కున్నదనే విషయం మొదటిసారిగా తెలుసుకోగలిగాను. అందుకే నేనంత తొందరగా సాగిపోయాను.

వెళ్ళేసరికి అరుంధతి ఒక్కతే గదిలో మాగ్చని పుస్తకం చదువుకుంటోంది. వాళ్ళ అమ్మ పని చేసుకుంటూ దొడ్లో వుంది కాబోలు నాకు కనిపించలేదు. దయానందరావుగారు ఏ స్నేహితుణ్ణి పరామర్శించటానికో వెళ్ళుంటారు.

"రా కృష్ణా!" అని కుర్చీ చూపింది అరుంధతి.

"యీ మర్యాదలకేంగాని, నా మీద నీకున్న గౌరవానికి చూపవలసిన కృతజ్ఞత యిదేనా అరుంధతీ!" అన్నాను వుడికి పోతూనే.

"నాకు చేతనయిన విధంగా చూపించాను కృష్ణా! స్వీకరించగల మనస్థయిర్యం వుంటే స్వీకరించు, లేదంటావా ఈ జీవితం...!" అని విషాదంగా అన్నది.

"అరూ! బి. ఎ. ప్యాసయినావ్! మంచి ఉద్యోగంలో ఉన్నావు. నీ ఆశయాలు, అభిరుచులు నీ సంస్కారానికి ప్రతిబింబాలు! పూలబాటలో సాగిపోవలసిన నీ జీవితాన్ని, చేతులార ముళ్ళకంచెలో కీలాగి, ఆపైన విచారపడితే చేతులు కాలాక ఆకులు పట్టిన చందమౌతుంది జీవితంలో ఏదో ఆత్మీయతను పురస్కరించుకుని సులభంగా నిర్ణయానికి రాకూడదు అరుంధతీ!'

నేను చెప్పిన దిన తీరు ఆదేశమో కాదో గాని. నా మాటల్లో దిగమ్రింగుకోవలసిన దుఃఖాన్ని, ఒక్కసారి కుమ్మరించేసింది అరుంధతి. అంతటితో ఆగక —

'నాకంటే ఏ అర్హతలు నీలో ఎక్కువున్నాయని నీవు కాదంటున్నావు కృష్ణా!" అంది బింకంగా చూస్తూ.

"అరూ...!"

"ఔను కృష్ణా! నేనెంతో నీవూ అంతే! కాకపోతే నీవు రచయితవంటావ్? అంతేనా?"

"అరూ! నన్ను క్షమిస్తానంటే ఒక్క విషయం చెబుతాను. నేను రచయితననే అహంకారం నాకులేదు. ముఖ్యంగా నీవు నన్ను రచయితగా గుర్తించాలనే దురాశతో నిన్ను ఆకర్షించాలనే కోరికతో రచయితను కాలేదు. నీవు వృద్ధిలోకి రావాలని, మంచి విజ్ఞానవంతురాలివై రాణించాలని మనసారా కాంక్షించే నేను, నీకంటె తక్కువ అర్హతలు గలవాడను. అందుకే నీపట్ల నేను జీవిత సంబంధమైన ఆశలను పెంచుకోలేదు. ఇది యథార్థం అరూ!"

పాపం అరుంధతి ఏదో ఆవేశంలో అన్న మాటకు నేనంత దీర్ఘ వివరణ యిచ్చి ఆమె మనస్సును మరీ గాయపరచడం పురుష లక్షణం కాదనిపించింది. తర్వాత నిజంగానే క్రుంగిపోయింది అరుంధతి.

"కృష్ణా! ఒక్కసారి కాదు పదిసార్లు అడుగుతున్నాను, నన్ను క్షమించవూ?"

"అంతగా అడిగితే కాదంటావా?"

"నాలుగేండ్లు చదివి బి. ఎ. ప్యాసయి, నేను సంపాదించిన అర్హతేమిటో నాకర్థం కావడంలేదు, నీవన్నా చెప్పు!"

అన్నది నా కళ్ళలో కళ్ళు పెట్టి.

"అది చాలదూ!" అన్నాను.

"అందుకని, ముక్కు మొహం తెలియని ఎవర్నో చేసుకుంటే అతడి హృదయం ఏ పాషాణమో అయి, నేను నాలోని నేను నిర్విరామంగా నీరసించిపోతుంటే, యీ బి. ఎ. నాకు సుఖాన్ని ప్రసాదిస్తుందా? చెప్పవేం? కృష్ణా! నీకేం తక్కువని నీవు బాధ పడుతున్నావ్! నీ చదువును నేను ఆమోదించాను! నీ రూపును నా హృదయంలో దాచుకున్నా! నీ వుద్యోగం గౌరవ ప్రదమైందని చెప్పగలుగుతాను! అన్నిటికన్న నీ హృదయం! నీకన్న నీలోని నీవు నాకు కావాలి! కృష్ణా యింతకంటే ఏం చెప్పను?"

మనసు విప్పించాలని నేను చేసిన వివరణ కన్న, నన్ను మెప్పించాలని అరుంధతి చేసిన యత్నం మటుకు హృదయపూర్వకమైంది. యథార్థంలో, అరుంధతివంటి యువతి భార్యగా లభిస్తుందంటే కాదనడం మూర్ఖత్వం కాని నావంటివాడు ధటుక్కున ఔననటంకూడా హాస్యాస్పదమే!

"ఆఖరిసారిగా చెబుతున్నాను విను అరూ! మన యిద్దరి వివాహం మన జీవితాల్లో నా సనికత లేకుండా చేయదుకదూ"

నాకు తెలుసు కృష్ణా! జీవితపు విలువ మారిపోతున్న నాగరికత ప్రపంచంలో మన వివాహంలో నా సనికత లేకుండా పోదు. అసలు ఏది నా సనికత?"

"అయితే మన యిద్దరికీ యీ వాగ్వాదాలు తప్పవు గోలా!"

"ఆ అదృష్టంకోసమేగా ఇంత ఏడిపించింది"

"అరూ!" అని అరుంధతిని దగ్గరికి తీసుకున్నాను,

"కృష్ణా!"

"నిన్ను ఏడిపించానా?"

"ఔను!"

"మరి నేనూ ఏడ్చానుగా!"

"అందుకే మనం యిప్పుడు కలిసి నవ్వుకుందాం."

అరుంధతి తెల్లగా నవ్వింది—
నేనూ నవ్వాను చల్లగా.
ఇద్దరమూ విడిపోయాం మెల్లగా. ★

హరివంశం

బృందావనవిహార పర్వం: 2

పాదంబుల్ నురుమాడి,
ఉద్ధత విరూపస్కంధముల్ వ్రచ్చి, రూ
పేదం బిందులు దుల్చి,
బాహువుల యటేపారు శాఖాలి నం
ఛేదక్రీడ నడంచి,
మస్తకతరుల్ శీఘ్రంబ ఖండించి, యి
ట్లా దేవేశుడు రూపుమాపె
తరురూపాఖిల దైత్యాధమున్.

—హరివంశము.

శంఖక్ష్ణప్రమథుని వృత్తాంతం జరిగిన అనంతరం గోకులం అంతా సభ చేసి ఏమి చేయాలని ఆలోచించారు. నందునికి ఒంట్లో బాగుండకపోయినా, ఆయనకూడా వచ్చి సభలో కూర్చున్నాడు. ఆ సభ జరగడమే నందుని వాకిట్లో జరిగింది. అందులో గోప



వృద్ధులు ఇట్లా వాదించారు: "ఓ కృష్ణా! ఓ బలరామా! మీరు తప్ప ఎవ్వరూ ఈ పని చేయలేరని భగవంతుడు చెప్పనే చెప్పాడు. ఇది దేవుని శాసనం. ఆ శాసనాన్ని మీరు పాలించారా రెండు పనులు ఒక్కసారిగా జరుగుతాయి. ఒకటి, భగవంతుడు చెప్పిన మాట చెల్లించడం; రెండు, తల్లిదండ్రులకు, కులంలో బంధుజనులకు అందరికీ మేలును ఒనగూర్చినట్లవుతుంది. పైగా ఈ పని చేస్తే మీకు మంచి యశస్సుకూడా లభిస్తుంది. మీరు మాకు మేలు ఏమన్నా చేయాలనుకున్నారా? ఇంతకన్నా, అందుకు ఇంకో సమయం రాదు. ఏమంటారు?"

కృష్ణుడు ఇట్లా అన్నాడు: "ఇందులో ఏమనడానికి యేమి వుంది! మీరు పెద్దలు. మీ ఆజ్ఞ పాలించక తప్పదు. పైగా ఇది భగవంతుని శాసనం. అందుకని దాన్ని శిరసావహించక తప్పదు."

శ్రీకృష్ణుని ఈ మాటలకు నందుడేమైనా అడ్డు చెబుతాడేమో అని గోపకులు భావించారు. ఆయన అడ్డు చెప్పలేదు. పైగా తన అభిమానాన్ని తెలియజేశాడు. యశోదమాత్రం ఈ సంగతి తెలియగానే ఎంతో విలపించింది. 'ఈ పని పెద్దది. అంత భారాన్ని ఈ బిడ్డల మీద పెట్టడం భావ్యమా?' అని గోల చేసింది.

రోహిణి: "ఒసే! యశోద! నీకు తెలియదు ఊరుకోవే! పిల్లల మీద నీకున్న ప్రేమ నీకేగాని నందయ్యకుగాని, నాకుగాని లేదంటావుటే?"

యశోద మాట్లాడలేదు. చిక్క ముఖం పెట్టింది. వెక్కి వెక్కి ఏడ్చింది. ఇంతలో నందుడు సభలోంచి లేచి నెమ్మదిగా ఇంట్లోకి వచ్చాడు. ఇంట్లో యశోద ఏడుపులు సభలోకి కూడా వినిపించాయి. నందుడు రోహిణీదేవితో "అమ్మగారూ! ఈ పట్టిబాలల దానితో నన్ను ఏమి చేయమంటారు? మీరు చెప్పండి?" అన్నాడు. యశోద వంక సకరుణంగా చూశాడు.

రోహిణి: "నందా! నువ్వు సభలోకి వెళ్ళు. యశోద చేత నేను ఒప్పిస్తాను."

నందుడు: "ఈ గోపిక ఒప్పుకున్నా, ఒప్పుకోకపోయినా, జరగవలసిన పనిమాత్రం ఆగదు."

నందుడు తిరిగి సభలోకి వచ్చాడు. సభ అంతా ఆయన వంక చూసింది. ఆయన ఇట్లా అన్నాడు. "అయ్యా! ఈ పని మా పిల్లల వల్ల అవుతుంది. అందులో నాకు ఏమాత్రం అనుమానమూ లేదు. పరమశివునియంతటివాడు చెప్పగా, ఇంకా అది జరక్కపోవడమంటూ ఎక్కడ ఉంటుంది! అపజయం అంటూ ఎక్కడ వుంటుంది! ఇంతకూ నాకు కావలసింది కూడా ఇదే. మిమ్మల్ని ఇక్కడకు తెచ్చాను. తెచ్చినదగ్గరనుంచి ఈ రోగాలు పట్టుకున్నాయి. నా తండ్రి, దీన్ని తీరిస్తే, అంతకంటే నాకు కావలసింది ఏమిటి?"

ఇంతవరకు పూజలు, అనుష్ఠానాలు జరిపించిన బ్రాహ్మణులు అక్కడే వున్నారు. వారు ఇప్పుడు ఇక పోతున్నారు. నందుడు ఒప్పుకోలేదు. "అయ్యా! ఇప్పుడు ఈ కపిత్థహననం పూర్తి అయ్యేదాకా ఆగండి. అప్పుడు పోదురుగాని" అన్నాడు. బ్రాహ్మణులు సరేనన్నారు. కపిత్థహననానికి ముహూర్తాన్ని కూడా వారే నిర్ణయించారు. ఆ ముహూర్తంలోనే రామకృష్ణులు కపిత్థవన హననంకోసం బయలుదేరారు. ఆ బయలుదేరేముందు శ్రీకృష్ణుడు, సంకర్షణ ప్రముఖుడు ఆవేశించిన బ్రాహ్మణోత్తముని పిలిచి, ఆయనకు పూజలు చేశాడు. తక్కుంగల మహాబ్రాహ్మణవర్గానికి

నమస్కరించాడు. బృందావనంలో ఎప్పటినుంచి ఉన్నదో, ఒక శివాలయం వున్నది. ఇంతవరకు జరిగిన పూజలు, అనుష్ఠానాలు అన్నీ అక్కడే జరిగాయి. శ్రీకృష్ణుడు, ఆ గుడికి ప్రదక్షిణం చేసి, శివుణ్ణి అర్చించాడు. బలరామునిచేత కూడా అర్చనలు చేయించాడు. ఆ తర్వాతనే కపిత్థవనంమీదకు గోపాలబాలుర ప్రస్థానం ప్రారంభమైంది.

కృష్ణుడు, బలరాముడు, కత్తులు, గొడ్డళ్లు, గుదియలు పట్టుకొని యమునాతీరంలో వున్న ఆ విషవనంలో ప్రవేశించారు. పూర్వం సముద్ర మథన కాలంలో ప్రపంచాన్నంతా సంహారం చెందించాలనే సంరంభంతో విజృంభించిన అద్యాని హాన్ని రౌద్రప్రభావంతో రుద్రుడైన పరమశివుడు ఏవిధంగా ఉపసంహరించాడో ఇప్పుడు అదేవిధంగా ఈ విషవృక్షిన్యాస్తాని వాయీ సంరంభంచేత ఊడిపి వేస్తాను చూడండి అన్నట్లు బలరామ ద్వితీయుడై కృష్ణుడు ఆవనంలో ప్రవేశించాడు.

అసలు గ్రామంలో శివపూజలు ప్రారంభం కాగానే రోగాలు చాలావరకు తగ్గాయి. గోపకులలో చాలామందికి ఆరోగ్యం ప్రాప్తించింది. వారు ఇప్పుడు ఉత్సాహంతో తాము కూడా ఈ మహాకార్యంలో పాల్గొనాలనే ఔత్సుక్యాన్ని ప్రదర్శించారు. కృష్ణుడు వద్దనలేదు బలరాముడు వద్దనలేదు. తక్కిన గోపవృద్ధులు వద్దనలేదు. వారు ఇప్పుడు రామకృష్ణులతో కలిసి సింహనాదాలు చేస్తూ, కొందరు వారిముందర కొందరు వారి పార్శ్వాలలో కొందరు వారివెనుక, సైన్యంలోవలె నిలబడి, వారితో కూడా ఆ వనంలో ప్రవేశించారు. వనాన్ని నరికేందుకు కావలయునన్ని సాధనాలను పట్టుకొని మరీ ప్రవేశించారు. ఇది అంతా మామూలుగా వున్న బ్రాహ్మణులకు, వృద్ధగోపకుల కూడా ఉత్సాహం దీపించింది. వారుకూడా వారివెనకనే ఆ వనంలో ప్రవేశించారు.


అడవి కడుదట్టంగా కారడవిలాగా వుంది. మార్గం చేసుకుంటూ కొంతదూరం పోయేసరికి. దుస్సహమైన విషపువాసనలు గాలులలో తేలివచ్చాయి. ఆ వాసనలు కఠోరంగా వున్నాయి. పాము కాటు కంటె భీషణంగా వున్నాయి ఎవ్వరూ వెనుదీయలేదు. ముందుకు నడిచారు.

అప్పుడు వారికి విషమయమైన కపిత్థం దృష్టి గోచరమైంది. పాతాళలోకంలోవున్న ఫణిరాజు కోరల యొక్క విషమంతా ఆ చెట్టు రూపంగా ఎదుగుతున్నట్లు వుంది. కాలకూటానలంయొక్క గర్వం సర్వము ప్రచ్ఛన్నమై వచ్చి ఈ చెట్టురూపం తాల్చిందా అన్నట్లు వుంది. నారకములైన అగ్నులు వందలు వందలుగా వచ్చి, తమ శక్తి నంతటి ఇక్కడ ప్రోవు పెట్టినట్లు ఆ చెట్టు తన పరిణాహంతో విస్తారం వుంది. అభిచారకవిధియొక్క ఆభిజాత్యం సకలమున్నూ, మూర్తిమంతమై అమరినట్లుగా, అధిక విస్తృతమైన ఔన్నత్యంతో, అంబరాన్ని అంటుతూ, అక్కడవున్న చెట్లను పెక్కుమిగిలి. తానే అంతటా కన్పిస్తూ, ప్రభూతవిస్తారమై, ఆ కపటకటుకపిత్థం ఉద్ధతమై రామకృష్ణుల సమవపనంలో సమృద్ధమై, క్రుద్ధమై, కర్త్య కాలిన జీవపద్ధతిని సిద్ధమైంది.

ఆ చెట్టుచుట్టూ చెట్లు మార్గం పరమ దుస్సహంగా వుంది. చెట్టు చేరువకుపోవడం కడు సంకటంగా వుంది. గనపగొడ్డళ్ళు కత్తులు పట్టుకొని కృష్ణుడు ఆ వనాన్ని నరకడం మొదలుపెట్టాడు. తక్కినగలవారుగూడా ఆ వనాన్ని నరుకుతున్నారు. కపిత్థవృక్షం చేరుకు పోవడానికి దారి ఏర్పడుతోంది. ఇంతలో ఇంకో మహా ఉపద్రవం వచ్చిపడింది. ఈ చెట్టు కాలకలి అన్న రాక్షసుడుగదా! వానిభార్యలు, బిడ్డలు, భృత్యులు క్రూరపశువుల రూపంలో సంచరిస్తున్నారుగదా! ఇప్పుడు వాళ్ళు విజృంభించారు. ఎక్కడినుంచి వచ్చిపడినట్లో, హఠాత్తుగా కృష్ణునిమీద, బలరామునిమీద, గోపకులమీద, విరుచుకుపడ్డారు. ఘుగర్జింగవంత ప్రహారణముల చేత గోపాలబృందాన్ని సంహరిస్తానని వారిని చుట్టుముట్టారు. వారి ఆవిజృంభణాన్ని తట్టుకోలేక కొందరు గోపాలురు పారిపోయారు.

వం గోపనందనుడు మాత్రం కదలలేదు. వెరగందలేదు. మందహాసం చేశాడు. అతనిమీదకు వస్తున్న క్రూరజంతువులు హఠాత్తుగా ఆగిపోయినాయి. అప్పుడు కృష్ణుడు 'హో' అని అరుస్తూ వారిమీదకు లంఘించాడు. కొందరిని కొమ్ములుపట్టుకొని ఆకాశంలోకి విసిరాడు. కొందరిని కాళ్ళుపట్టుకొని, మరికొందరిని పైకివేసి కొట్టాడు, కొందరిని చెట్లకు వేసికొట్టి మ్రందించాడు. కొందరిమీద స్వారీ చేస్తూ, నడుములు విరుగగొట్టాడు, కొందరిని నేలమీదవేసి అణచివేశాడు. బహురూపాలుగా విక్రమించి అవక్రమైన పరాక్రమంతో నానావక్ర క్రీడలుచేశాడు. ఆ మాయాజంతు సందోహం చచ్చిపోతూ నిజరూపం ధరించి మరణించింది. నేల అంతా దాని రక్తముతో రుధిరపూర్ణము అయిపోయింది. ఈ యుద్ధంలో శ్రీకృష్ణుడు ఆ పశువును చంపలేదు. కాలకలి భార్యలు ఏడుస్తూ, గోరూపధారిణులు, వచ్చి కృష్ణునిమీదపడ్డారుగాని, ఆ పశువులను కృష్ణుడు చంపలేదు. కొడుకులు, భృత్యులు, అంతా కృష్ణునిచేతిలో మడియగా వాడు ఏహ్యాగ్ర కడు కోపంతో, ఒక్క ఉమ్మడిగా వచ్చి. జడజాత్రేడు జూలు విదలించి, మహోగ్రమైన హుంకృతులు చేస్తూ, కొమ్ములు ఒడ్డొని, వాలువిసిరి, ఖురాగ్రపాతంచేత భూమి అణగునగా త్రొక్కుతూ, ఘోరఘోరధ్వనితో కృష్ణునిమీదకు గోరూపం వదిలి పెట్టకుండానే వచ్చాడు. కృష్ణుడు ఉరికి, తొలగి, దాటి వాటిని తప్పించుకుంటూ, తోకపట్టి కొన్నింటిని దవ్వుగా విసిరి వేశాడు. కొన్నింటి కొమ్ములు వమ్ముచేశాడు కొన్నింటిని ప్రక్కలుతోసి వేశాడు. కొన్నింటిని చేత్తో లీలగా చరిచాడు. గోరూపరాక్షసులకు కృష్ణుడు అందడు. అందినవారిని చంపడు. శాపమే తాగు. కాలకలి భార్యలకు కృష్ణుని ఈ పరాక్రమం భీకరమై తోచింది. వారికి భయం వేసింది అప్పుడు వారు మెడలు గరుపారగా, కదలసారును. తోకలెత్తి మెడలువంచి, మూల్గిచూస్తూ దూరముగా తొలగా





పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
రోజంతా హాయిగా మరియు సువాసన
వెదజల్లుతూ ఉండేలా ఉంచుతుంది
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్కం పౌడరును ఒళ్లంతా జల్లుకొంటే తీక్షణమైన ఎండలుగల వాతావరణములో కూడ మీకు చల్లగా, హాయిగా ఉంటుంది. దీనిని జల్లుకొని ఉత్సాహమును మరియు పూల పరిమళపు హాయిని రోజంతా అనుభవించండి!
POND'S
DREAMFLOWER TALC
POND'S
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
DREAMFLOWER TALC
ఇప్పుడు పెద్ద మరియు మధ్యమ రకపు రెండు అనువైన సైజులలో లభిస్తోంది
(చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతతో యు.ఎస్.ఎ.లో సంస్థాపితము)

హరివంశం

ళలో దూరి పారిపోయినారు.

అప్పటికి ఒక వాన కురిసి వెలిసినట్లయింది. రాక్షస రక్తమేదో మాంసాలతో కృష్ణుని శరీరం మెరుగులు పూచింది. అతణ్ణి చూడగా అప్పుడు గోపాలబృందారకులకు భయం వేసింది. ఇంతటి విక్రమాన్ని వారు ఎప్పుడూ చూడలేదు. వారు దగ్గరకు చేరారుగాని, దగ్గరకు రారు. కృష్ణుడు వారిని పేరు పేరునా పిలిచాడు. "రామా! చూస్తావేమి?" అన్నాడు. "ఈ మాయాకపిత్థవనం జరగబోసివుంది. ఆ గొడ్డలి ఇట్లా ఇయ్యండి. మీరు ఆ గొడ్డళ్ళు, కత్తులు పుచ్చుకోండి. రండి. ఈ చెట్లను నరికేద్దాము" అన్నాడు. అప్పుడు వారిలో భయం పోయింది. "ఓస్! మన కృష్ణయ్యేరా!" అనుకున్నారు.

ఆ చెట్టు స్కంధం ముప్పదిబారలకు పైబడిన పరపుగా వుంది. దేహం తిద్దపరిణాహం కలిగివుంది. దాని ఎత్తు చెప్పడానికి వీలు లేదు. కాంకలి రాక్షసుడు మంత్రముల చేత కట్టుబడిన పిశాచమువలె, స్తంభించి, నిలబడిపోయినట్లువుంది ఆ చెట్టు. తనకళ్ళముందు తన నాటాలకు, ఆత్మజనానికి ఇంతటి అపచారము జరుగగా, స్థావరమైన ఈ చెట్టు ఆకారం ఎందుకు తల్చి నిల్చిపోయినానా అని భయం చేత, విహ్వలత్వం చేత స్తంభాన్ని పొందినట్లు వుంది చెట్టు. ఇంద్రుని వజ్రపాతం చేత రెక్కలు ఊడని పర్వతం ఒకటి స్వస్థానంనుండి ఊడనిబారి ఈ యమునాతీరాన్ని ఆశ్రయించి, రెక్కలను నిశ్చలాలు చేసుకొని, మనసు రాయి చేసుకొని, నిల్చిపోయినట్లు వుంది చెట్టు. ఆ చెట్టుకొమ్మలలో పళ్ళు ఏనుగుల కుంభస్థలాల ప్రమాణంలో గుత్తులుగుత్తులు వేలాడుతూ, బంధుహాననం వల్ల కలిగిన దుఃఖం చేత జార్చిన కన్నీటిబిందువులు కృష్ణమహిమను చూచి భయపడి, నేలకు జారక, ఆకాశంలో విషఫలాకృతి సహించి గడ్డకట్టుకుపోయినట్టు గొలలు తీరిపోయినాయి. ఆ ఎండను చూడగా కృష్ణుడికి కోపం వచ్చింది. "ఈ పళ్ళ గుచ్ఛం వల్లగదా మా బంధువులు రోగాంధువులైనారు. ముందు వీటిపని పట్టిస్తాను" అన్నాడు. బలరామునికి సైగ చేశాడు. ఆ ఇద్దరు కలిసి ఆ చెట్టున ఒక్క కాయ మిగల్చలేదు. ఒక్క పిందెను, ఒక్క పండుకాయను, ఒక్క దోరపండును, ఒక్క ముగ్గిన పండును వుంచనియలేదు. అని గొలలు కట్టినట్లు కొమ్మలను అంటుకొనివున్నాయి. చీకటికుబుక్కు కట్టినట్లు వున్నాయి రామకృష్ణులు చేతికి అందిన వాటిని చేతికి అందినట్లు నేలకు విసిరికొట్టారు. కొన్ని పళ్ళు, కాయలు, పిందెలు, అందకపోతే గోపాలురు రాళ్ళు రువ్వి, కొంకికర్రలతో త్రెంచి. నేలకు రాల్చి, చితకకొట్టివేశారు. ఇంకా అందని చోట్లు వుంటే చెట్టు ఎక్కి కొమ్మలు విరిచి, త్రోకులు పెట్టి, గొడ్డళ్ళతో ముక్కలు కొట్టారు. ఆ చెట్టు ఇట్లా నిష్ఫలం అయిపోయింది. ఫలనిపాతం చేత, శాఖావిభజనం చేత కృశించిపోయింది. కాయలు రాలుతుంటే ధ్వని, కొమ్మలు విరుగుతూ వుంటే ధ్వని, పళ్ళు రాలుతూ వుంటే ధ్వని, గోపాలనివహం 'హో' అని అరుస్తూ వుంటే ధ్వని.—అన్నీ కలిసి మహోగ్రగా ప్రబలి ఆకాశాన్ని ఆకాశాన్ని శబ్దమయాత్మకం చేసివేశాయి. ఆ ధ్వనికి భయపడుతున్నట్లు చెట్టు వణికిపోయింది. రామకృష్ణులు, ఆ చెట్టు వేళ్ళ వరకి వెళ్ళారు. రాక్షసుని పాదం అని మూలాన్ని ఖండించారు. బాహువులు అని కొమ్మలు కొట్టారు. చివారి కొమ్మల గుబురు రాక్షసుని తల అని దాన్ని నరికారు. పరశురాముని గండ్రగొడ్డలికి బలియైపోయిన కార్తవీర్యార్జునివలెగా ఆ చెట్టు అప్పుడు కూలిపోయింది. గోపకులంతా కలిసి చెట్టు చుట్టూవున్న విషకంటకవృక్షాల వరకి వెళ్ళారు. వల్లీగుల్మాలను పెలుకు మార్చారు. అంతకుముందు జరిగిన ఘోరరణంలో హతులైన పశురూప రాక్షసుల కళేబరాలను నిండనివి ఒక్కచోట ప్రోగుచేసి, చెట్లను, చెట్టుకొమ్మలను ఆ కళేబరాలపైవేసి ముట్టించారు. అగ్నిభట్టారకుడు మహోగ్రమాత్రంలో అమ్మహా దనుజ కళేబర ద్రుమరితానాన్ని తన నిడుచాల్కలతోను అప్పళించివేశాడు.

శ్రీకృష్ణునికి విజయం లభించింది. విజయోల్లాసభాసియైన అతణ్ణి వసుమతీ దేవతలు కీర్తించారు. పల్లకప్రభువులు నుతించారు. బృందావనం భువనపావనమైనభాగంతో సంభావనార్హమై ఒప్పింది. రామకృష్ణులకు, తక్కిన గోపకుమారులకు ఇది యేమీ పట్టలేదు. వారి శరీరాలు చెమటతో దొప్పలు దోగివున్నాయి. ఉత్తమాంగాలు భస్మకళికాస్మేరాలై వున్నాయి. సుమహాన్నిశ్వసితాలచేత ఆననాలు ఆకులాలై వున్నాయి. మహాశ్రమ వేగంచేత వారి మేనులు శోభిల్లుతున్నాయి తూలుతున్నాయి. యమునా భూమికి అక్కడినుండి దారి అంతా వెండివల్లిసుక పైనై పండినట్లు వుంది. వారికి యమునా విహారాపేక్ష అధికమైంది. ఆ యమున కూడా గోపాలకృష్ణుని అద్భుత విక్రమాన్ని కళ్ళారా చూచిందేమో, అమందానందాన్ని పొందినదైనట్లు, తరంగాలు తురంగలించి, నీలమేఘపుడాలు గేలికొన్న శరీరంగలవాణ్ణి గురించి, కీర్తనలు రచించి విన్పిస్తున్నట్లు మర్మరధ్వానులు చేసింది. ఫేనాలు ఎగజిమ్మి పిలాపిలా నవ్వింది. ఉత్తుంగ తరంగ హస్తాలు చాచి కౌగలింపగా వెతెంచుచున్న విధంగా ఒప్పి శ్రీకృష్ణుడికి అభిముఖంగా పొంగుతూ, చెంగలించింది. అసలే యెనుగులు జలక్రీడలకు ఉపక్రమిస్తున్న విధంగా, శ్రీకృష్ణుడు తన సహచరులతో జలక్రీడలకు ఉపక్రమించాడు.

ఆ మహావాహినియందు ఒండొండ రిద్దరినుండి అద్దరిదాక నేపారుపురుడున ఈది యీది; మునిగి లోపలని దవ్వుల దవ్వుల నసువుగ నెగసి పెల్లార్చి అర్చి; కడ కానరాని పెన్మడువుల పరతెంచి ఉరికి, వేడుకలి మెరసి మెరసి; ఒండొరు పేర్కొని ఓలి ఓలని తానని అదటున జలు రాడ అడి; వాద్యాలంగి జలము వాయించి, వాయించి; పాడి పాడి కేరలి ఆడి ఆడి; అలసి మూడు జాల ప్రొద్దు ఒకంచుక చల్లబడిన వేళకుగాని వాళ్ళు అల్లనల్లన వల్లని యమునలోంచి మెల్లిగా గట్టు ఎక్కలేదు.

అప్పటికే వ్రేపల్లె అంతా అక్కడకు వచ్చింది. ఎవరి పిల్లలకు వాళ్ళు నూతన పరిధానాలు తెచ్చారు. నందుడు, యశోద, రోహిణి కూడా వచ్చారు. విషకపిత్థ హననంతో నందుడికి, యశోదకు ఎక్కడలేని సత్తువా వచ్చింది. రోహిణి ఆనందం భూనభోంతరాలే పట్టలేదు. గోకులం గోకులం సంతోషంతో పొంగిపోయింది. నందుడు రామకృష్ణులకు నూత్న పరిధానాలు తెచ్చాడు. గోప కుటుంబినులు పిల్లలకు చతుర్విధాన్నాలు పట్టుకువచ్చారు. ఆ ఒడ్డున కూర్చునే అంతా భోజనాలు చేశారు. తాంబూలాలు వేసుకున్నారు కొంతసేపు విశ్రమించారు. ఆ తర్వాత మళ్ళీ ఒకచో ఆటలు; ఒకరిని ఒకరు కౌగలించుకొనుటలు; ఒకచో పరువులు పెట్టుటలు; ఒకచో ఎలుగెత్తి నవ్వుటలు; పాటలు పాడుటలు; వేణువీణాధ్వని నిమిశ్రితంగా పటుపటహ నినాదాలు ఒనర్చుటలు; ఇట్లా గోపాలబాలకవ్రజం అలౌకికమైన సంభ్రమాశ్చర్యాలతో ఒప్పింది. శ్రీకృష్ణుని ముందు, వెనుక, పార్శ్వాల్లో, నడుస్తూ, అతని విక్రమక్రీడను, పౌరుషాన్ని ప్రశంసించింది.

తిరిగి అంతా ఘోషం చేరుకునేసరికి చాలా ప్రొద్దుపోయింది. ఆ మరునాడు గోపవృద్ధులు బ్రాహ్మణులను అర్చించి బహుమానించారు. ఆ బహుమానాలలో నందుని బహుమానమే బహుమానం. రోహిణీ యశోదలు వారిని ఆదరించిన తీరే తీరు. రామకృష్ణులను ఆ బ్రాహ్మణులు చూచిన చూపే చూపు.

నందుడు బ్రాహ్మణులను చాలాదూరం సాగనంపి వెనక్కు తిరిగాడు. అప్పుడు ఆ బ్రాహ్మణులు అతణ్ణి సంబోధించి ఇట్లా అన్నారు. "నందగోపా! నీ కుమారుడు మహానుభావుడయ్యా!"

నందుడు — అయ్యా! బ్రాహ్మణ ఆశీర్వచనం. ★

అన్వేషణ

పోతుకూచి సాంబశివరావు

(గతవారం తరువాయి)

అనుకున్న టైముకు రాజారావు, చక్రవర్తి, టాక్సీలో దిగారు.

'నా కారుందిగా!' అన్నాడు శివరాం ఆశ్చర్యపోయి.

'నీకు పెట్రోలు ఖర్చు ఎందుకు...నువ్వు నా అతిథివి!' అన్నాడు రాజారావు.

'మిత్రమా!...మన స్నేహితుడు శ్రీరామచంద్రునివంటి స్వార్థత్యాగి!' చక్రవర్తి మాటలకు అంతా నవ్వుకున్నారు.

టాక్సీ ఆగింది బాల్ డాన్స ప్రదేశం ముందు. అందరికి సిగరెట్లు అందిచ్చి రాజారావు ముందుదారి తీశాడు. నీటుగా . స్తాబయి సూట్లు తొడుక్కున్న మధ్య వయస్కులు భార్యలను సింగారించి నృత్యానికి తీసుకువస్తున్నారు. యౌవనస్త్రీలు, యువకులు ఖులాసాగా కేరింతలాడుకుంటూ ఉత్సాహంగా లోనికి నడుస్తున్నారు. గుమ్మం దగ్గర సూటు వేసుకున్న యువకుడొకడు అతి మర్యాదగా అందరినీ ఆహ్వానిస్తూ మేడమెట్లకు దారి చూపిస్తున్నాడు. రెండవ అంతస్థులోని పెద్ద హాలులో పువ్వులగుత్తుల్లా పెద్ద బల్బులతో విద్యుద్దీపాలు చలువకాంతులు హాలంతా వెదజల్లుతూ పాలగచ్చు నేలమీద ప్రతిబింబిస్తున్నాయి. తమకోసం అమర్చిన ఆస్థానాలు అలంకరిస్తున్నారు వచ్చినజనం. సిల్కు చీరల్లో నాజూకు గౌనుల్లో వచ్చిన నారీమణులు ఎరుగున్న వారితో పరిచయంగా మాట్లాడుతూ, ఉన్న కొద్దిగాజులు ఆభరణాలు, శబ్దం చేసుకుంటూ ఒయ్యారంగా కదులుతున్నారు.

సంగీతం ప్రారంభమయింది. సన్నని రాగంతో, జలజల ధ్వనులతో, వివిధ రాగాలు నృత్యంచేశాయి నాందిగా. బ్యాండు మ్రోగింది. వచ్చినజనం యిష్టాయిష్టాలు పురస్కరించుకుని జంటలుగా కదిలారు. శివరాం రాజారావులు కూడ యిద్దరు స్త్రీలను చేపట్టి నృత్యంలో లీనమై పోయారు. కాళ్ళు గట్టిగా త్రిప్పలేని చక్రవర్తి మేజా బల్లదగ్గరకూర్చుని బ్రాంది త్రాగుతున్నాడు.

ఒక యువకుడు తన ప్రేమ తన ప్రేయసి అర్థంచేసుకోలేదని విచారంగా ఆంగ్లంలో గేయం పాడాడు. ఆ గేయానికనుగుణ్యంగా సంగీతం కదిలి, జంటలు నృత్యం చేశాయి. కట్టుదిట్టాలు లేక పూర్తి స్వేచ్ఛ ఉన్న ఆ సంఘంలో మసలడం రాజారావుకు చాల సంతోషమయింది. శివరాం కొంతసేపు నృత్యం చేసి విసిగిపోయాడు. చక్రవర్తి నాల్గు గ్లాసులు కాళీచేసి ఎక్కడో ఊహాలోకంలో విహరిస్తున్నాడు.

రాత్రి ఒంటిగంట దాటింది. నృత్యం యింకా కొనసాగుతూ ఉంది. శివరాం దైనిక చర్యలవల్ల బాగా అలసిపోయాడు.

'మన వాడు యింతరసమయ ఘట్టం మధ్య వెళ్ళిపోతాడేమిటి!' పకపక నవ్వాడు చక్రవర్తి.

'అంతేలే!' రాజారావు పెదిమవిరిచాడు.

శివరాం యింటికి రాగానే మేడ కెదురు నిమ్నజాతుల పేటలో ఏడ్పులు వినిపించాయి. లాండ్రీ తలుపులు తెరిచి జనార్దనం బైటికి వచ్చాడు. మేడల్లో నివసించే ఉన్నత తరగతులవారంతా నిద్ర పోగొట్టుకోడం యిష్టంలేక చలికాలంలో రాత్రివేళంలోని అసౌఖ్యం గుర్తించి ముడుచుకుపోయారు యింకా, ఏడ్పులు వినికూడా.

శివరాం, జనార్దనం ఏడ్పులు వినిపించిన వైపు వెళ్లారు. టాంగా శీనయ్య పిల్లలతో ఏడుస్తున్నాడు పెద్దగా పెడబొబ్బలు పెట్టుకుంటూ. పులిగాడు, రంగమ్మ, యితర పొరుగింటి కూలీలు చుట్టూ చేరి అతడిని ఓదారుస్తున్నారు.

సీనయ్య భార్య ఉరిపోసుకు చచ్చిపోయింది. సీనయ్యకు కోపం వచ్చినా, అభిమానం కలిగినా అనంతంగా పరిణమిస్తుంది. చిన్న విషయానికి పిల్లలను చావబాది, వాళ్ళు గాయాలతో బాధపడుతుంటే ఏడ్చి, ఉన్న డబ్బు గుల్లచేసి వాళ్ళకు కావలసినవి యిచ్చేస్తాడు. భార్యనుకూడ కోపంతో యిలాగే చితక కొడతాడు. ఇంటికి రాగానే కూడు యింకా తయారు కాలేదని ఆకలితో భార్యమీద రెచ్చిపోయి, తనకు ఏ సుఖం యివ్వని మొండి పీనుగని కొరడాతో చావగొట్టాడు. దెబ్బలతో సీనయ్య భార్య రాత్రల్లా కోపం తగ్గక సీనయ్య బయటికిపోయాడు. నిత్యదరిద్ర జీవితంలో కష్టాలతోపాటు భర్త ప్రవర్తనవల్ల ఏర్పడి శరీరబాధ భరించలేక చచ్చిపోవాలనిపించింది ఆమెకు. పిల్లలకు భోజనంపెట్టి పడుకోబెట్టి, సీనయ్య ఇంటికి రాకపోగా, ఉత్తి త్రాటితో ఉరిపోసుకు చచ్చిపోయింది సీనయ్య భార్య.

రాత్రి పన్నెండుగంటలకు యింటికి వచ్చిన సీనయ్య కోపం తగ్గించుకుని శాంతంగా తలుపు తట్టాడు. చాలసేపు తలుపు బాదగా పన్నెండేళ్ళ కొడుకు తలుపు తీశాడు. భార్య ఎదురుగా లేదు. వంటింట్లో కొయ్యబారిపోయి మెడచుట్టూ పై మిద్దెకు కట్టిన త్రాటితో వ్రేలాడుతుంది, కొక్కెం నుంచి. సీనయ్యకు దుఃఖం ఆగక తలగోడకేసి బాదుకున్నాడు. పిల్లలు భయపడి పొరుగింటి పులిగాడిని, యితరులను పిల్చుకు వచ్చారు.

సీనయ్యను ఓదార్చి పులిగాడిని, జనార్దనాన్ని సీనయ్య భార్యకు అంత్యక్రియలు చేసే ఏర్పాటులు చెయ్యమని పురమాయించి శివరాం యింట్లోకి నడిచాడు.

శివరాంకు అందిన శుభలేఖల వివాహదినం వచ్చింది. ఇస్త్రీ చేసిన సూటు జనార్దనం తెచ్చాడు. గోపి రాజమ్మ తయారుచేసిన కాఫీ అందిచ్చాడు. కాఫీ త్రాగుతుంటే రాజమ్మ ఎదురుగావచ్చి నిలుచుంది చేతులు నలుపుకుంటూ. గోపి నవ్వాడు ఆమెను చూసి.

'అయ్యా మాగుడిసె వేసుకుంటున్నాం... ఒక పదిరూపాయిలు సర్దవయ్యా...జీతంలో విరగ్గోసుకో' అంది రాజమ్మ వినయంగా.

పెరిగిపోతున్న తన పెద్ద బీదకుటుంబానికి రక్షణగా గుడిసె వేసుకోడానికి దాసి చేసుకుంటున్న ప్రయత్నం గృహస్థుడు సహజమనిపించింది. ఏమిటో తనకు కుటుంబమూ, స్వంతియులు ఏమీ లేవనే లోపం తట్టింది శివరాంకు. కనికరంతో శివరాం పదిరూపాయిలు బహుమతిగాయిచ్చేశాడు రాజమ్మకు. రాజమ్మ నల్లటి ముద్దముఖంలో నవ్వులు ఒకక్షణంవెలిగి వ్యాపించి నల్లగా మాయమైపోయాయి.

శివరాం దుస్తులు వేసుకొని డ్రైవరు మేడ క్రింద నిలబెట్టిన కారులో కూర్చున్నాడు. ఆలోచనలతో. అయిదుగంటల సమయానికి మలేపల్లి దాటి మసీదును విడిచి, సందుల్లో దూరి ఒక బంగళాముందు ఆగింది కారు. పెళ్లికి తరలివచ్చిన స్నేహితులు ఆహూతులు సందడిగా బంగళా కాంపౌండులో పచార

చేస్తున్నారు. నవయువకమండలి నాటక బృందం అంతా అక్కడ కనిపించారు. శివరాం రాగానే కరచాలనంచేసి పెళ్ళిపెద్దలా ఆహ్వానించారు. హుస్సేన్ అలీ యింటివద్ద నుంచి కారులో యిప్పుడే వస్తాడని, పెళ్ళి యీ బంగళాలో జరుగుతుందని చెబుతూ, పెళ్ళికూతురు తండ్రిని శివరాంకు పరిచయం చేశాడు కృష్ణమూర్తి. కొద్ది హిందూస్నేహితులు తప్ప, తక్కినవారంతా షేర్వాణీ, పైజామాలు తొడిగి, ఎర్రజాలు టోపీలు, కాశ్మీరు టోపీలు ధరించి మర్యాదలు చూపిస్తూ వంగి వంగి సలాములు చేసుకుంటున్నారు. హుస్సేన్ అలీ కారులో వచ్చాడు—బ్యాండు సన్నాయీలతో. కారు దిగగానే అతని గుర్తుపట్టడమే కష్టమైపోయింది శివరాంకు. ఎర్రజాలు టోపీ ధరించి, ముఖంముందు మల్లెపూల దండల తోరణాలు వేలాడదీసుకుంటూ, సందుల్లోంచి పరిసరాలు చూస్తూ నిగూఢమైన క్రమశిక్షణతో మౌనంగా నిలుచున్నాడు. కొత్త సిల్కు షేర్వానీ తొడిగి, చేతిదండకు ముఖమల్ చెమ్కీ అలంకరణలు భుజకీర్తుల్లా తొడిగాడు. బావమరది లోనికి రానీయనందున అతనికి బహుమతి ఇచ్చి 'నికా' జరగవలసిన హాలు చేరాడు. ముఖమల్ పరుపులు, తంగడాలు పరచిన మెరుగులు సింహాసనంలాంటి స్థలంలో కూర్చున్నాడు మౌనంగా. జరీతో సిల్కు తో కప్పిన పెద్ద వెండిపళ్ళెం ఎదురుగా పెట్టారు. అహూతులంతా ఆసనాలు అలంకరించారు. 'కాజీ' పెళ్ళికొడుకు, పెళ్ళికూతురు వివరాలు అడిగి నియమాలు వ్రాశారు. హుస్సేన్ అలీ బావమరది మరో ఇద్దరి సాక్షులతో ప్రక్క బంగళాలోని పెళ్ళికూతురు దగ్గరకు వెళ్ళి ఆమె అంగీకారం తెచ్చారు. వివాహమైనట్లు కాజీ ప్రకటించాడు. సభికులంతా దంపతుల ఆయురారోగ్య అభివృద్ధికి చేతులు దోసిలిగా చేసి అల్లాను ప్రార్థించి ముఖాలు తుడుచుకున్నారు, ఆనందం చెలరేగింది అందరిలో. కృష్ణమూర్తి ప్రక్కనున్న ముస్లిం స్నేహితుని ఎర్రజాలు టోపీ తీసి శివరాం నెత్తిమీద పెట్టాడు.

వెండిపళ్ళెంలోని ఖర్జూరం, బాదం, జీడిపప్పు పెళ్ళిపెద్ద సభికుల్లో విసిరేశారు. అవి ఏరుకునే సరదాలో జనమంతా విరగబడి నవ్వుకున్నారు. హుస్సేన్ అలీ లేచి స్నేహితులందరినీ కలుసుకొని ఆలింగనం చేసుకున్నాడు. శివరాం వచ్చినందుకు మురిసిపోయి ఎంతో సంతోషించాడు.

హుస్సేన్ అలీ కవి స్నేహితులు కొందరు వివాహం గురించి గేయాలు చదివారు. చల్లటి కూల్ డ్రింక్స్ అందరికీ ఇచ్చారు.

హుస్సేన్ అలీ భార్య ప్రేక్షకులకు ఎవ్వరికీ కనిపించలేదు. పరదాలో వుండే ఆ స్త్రీని శివరాం వూహించుకున్నాడు. బహుశా హుస్సేన్ అలీ భావిలో భార్యమీద ఒక రసవంతమైన కావ్యమే వ్రాయవచ్చు అనుకొని నవ్వుకున్నాడు శివరాం. ఒక ఆంగ్లకవి చరిత్ర గ్రంథం అతనికి బహుమతి ఇచ్చాడు.

ఎరుగున్న నటకులనూ వీలునబట్టి కారు ఎక్కించుకున్నాడు శివరాం. వనజ యింటి వైపు వెళ్ళారు అంతా. పెండ్లి సమయానికి అరగంట ముందు వెళ్ళిన చిన్న షామియానా పందిరిలో పెళ్ళిమంటపం తప్ప మరేమీ లేదు. అయిదారుగురు మనుష్యులు షామియానా ముందు కుర్చీల్లో కూర్చున్నారు. వారిలో రాజారావు కనిపించాడు. శివరాం ఆశ్చర్యపోయాడు. రాజారావు అందంగా తెల్లని సరాయి, తెల్లలాల్చీ తొడుక్కొని, సెంటు పూతలతో ఘుమఘుమలాడుతున్నాడు. కాల్చే సిగరెట్ పొగలు నోటితో గుప్పించి, కుర్చీలోంచి గబుక్కున లేచాడు శివరాంను చూసి.

'ఏమిటి స్వామీ!... నువ్వు యిలా వచ్చావు...!' నవ్వాడు రాజారావు.

నాటకాలలో తాను ఆగిన వనజ రాజారావుకు ఏవిధంగా పరిచయస్తురాలో అని శివరాం కొద్దిగా ఆలోచించాడు. షామియానా ప్రక్క ఇంట్లో ఆడవాళ్ళ రణగొణధ్వని వినిపిస్తోంది. భుజంగరెడ్డి లోపలినుంచి బయటికి వచ్చాడు. పెళ్ళిమంటపంపక్క హోంగులక్ష్మి హడావిడిగా చేయిస్తూ పురోహితుణ్ణి త్వరగా పెళ్ళి ప్రయత్నాలు చెయ్యమన్నాడు. విద్యుద్దీపాలు షామియానాలో ఆరిపోయాయి. గ్యాసులైట్లను కారులో పరుగెత్తి భుజంగరెడ్డి తీసుకువచ్చాడు. ఎనిమిది గంటల ముహూర్తం తప్పని, తొమ్మిదిగంటల ముహూర్తమే నిజమైనదని, తన కాలయాపన కప్పిపుచ్చుకుంటున్నాడు పురోహితుడు. పెళ్ళికూతురి ముఖమంతా పూలతో కప్పి, బనారసు సిల్కుచీర కట్టి పెళ్ళిమంటపం మీదకు తీసుకువచ్చారు. పెళ్ళి ముహూర్తం గంట ఆలస్యమైనందుకు అంతసేపూ వీధిలో దూరంగా జీపుకారులో జోగుతున్న పెళ్ళికొడుకు పురోహితుణ్ణి పిలిపించగానే పెళ్ళిమంటపంచేరి పుస్తె ముడివేశాడు పెండ్లికొడుకు. నాజూకుల వనజకు పల్లెటూరి వ్యవసాయదారుణ్ణి కట్టారు. పట్నం మోసా లెరుగని అమాయకుడైన అల్లుడైతే చెప్పుచేతుల్లో వుంటాడని ఆశించింది వనజ తల్లి. కూతూ బాకాలమోతతో పెండ్లి జరిగిపోయింది. బహుమతుల ప్రదాన సమయంలో శివరాం, వనజకు వెండి సెమిలి అందిచ్చాడు.

నవయువకమండలి నాటకబృందాన్ని వనజతల్లి భోజనాలకు ఉండమని ఆహ్వానించింది. రాజారావు బలవంతపెడితే శివరాం కూడా భోజనానికి ఆగాడు. భోజనానంతరం రాజారావును ఈ రేగింపుకు కూడా ఉండమని బ్రతిమాలింది వనజతల్లి శివరాం వైపు చూస్తూ. ఆ ప్రతిపాదన నచ్చలేదు రాజారావుకు. శివరాంతో కలిసి కారులో నిష్క్రమించాడు పెళ్ళివారి గృహంనుంచి రాజారావు.

వనజ నెలా ఎరుగుదువని రాజారావును ప్రశ్నించాడు శివరాం.

'అది నీకు ప్రత్యేకం చెప్పనక్కర్లేదు,' నవ్వాడు రాజారావు

'వనజ తల్లి తెలివైంది. కూతురుకు కళంకం రాకుండా సంఘంలో గౌరవంగా మసిలే కళలో ఘటికురాలు!' రాజారావు విచిత్రంగా నవ్వాడు.

శివరాం అర్థం చేసుకున్నాడు వివిధ తరగతుల మనుష్యులను ఆ పెండ్లి పందిరిలో చూసి. భుజంగరెడ్డి కూడా శివరాంను చూసి నవ్వి మౌనంగా ఊరుకున్నాడు. బహుశా తాను వివాహానికి రావడం ఎంత సమంజసమో అని సందిగ్ధంగా ఒకసారి ఆలోచించాడు శివరాం.

'శివరాం! నా బ్రతుకంతా చాలా విచ్ఛిన్నమైపోతున్నట్లుంది....మనశ్శాంతి లేదు...! ముందు నేనేమి చేస్తానో నాకే తెలియదు!' బాధగా నిట్టూర్చాడు రాజారావు.

కారు వేగంలో ఆపేయమన్నాడు రాజారావు. ఇంటివద్ద విడుస్తా అని శివరాం అన్నా, వినకుండా ఒంటరిగా నగరవీధుల్లో నిశీథంలోకి జారిపోయాడు రాజారావు.

వివాహమనేది సాంఘిక జీవనంలో తప్పనిసరి నియమమైపోయింది. బహుశా పురుషుడు పరిపూర్ణత్వం పొందాలంటే జీవితంలో స్త్రీ స్వీకారం ముఖ్యమేమో అని పించింది శివరాంకు.

అంకయ్య. కుమస్తాలసంఘ కార్యదర్శి, బంట్రోతులసంఘం అధ్యక్షుడూ, మరికొందరు మిత్రులు కలిసి ఒకనాడు శివరాంయింట్లో ప్రవేశించారు. రాబోయే ఎన్నికలలో తమ సంఘాల ప్రాతినిధ్యం వహిస్తూ పలుకుబడి

1 వ్యక్తి:- (దినపత్రిక చదువుతున్న వ్యక్తితో) "నేడు ఏ దినమండి?"

2 వ్యక్తి:- "నాకు తెలియదండి!"

1 వ్యక్తి:- "మీరు పత్రిక చదువుతున్నారే! చూడండి."

2 వ్యక్తి:- "ఇది నిన్నటి పత్రికండి."

పంకజ్ హైదరాబాద్.

అన్వేషణ

గల ఆప్తులైన పెద్దనాయకు డొకడు శాసన సభకు పోటీచేయాలని, ఆ నాయకుడిగా శివరాం పేరు ప్రతిపాదించామని తెలిపారు. వారంతా, స్వతంత్ర అభ్యర్థిగా కార్మిక నాయకుడిగా పోటీ చేస్తే, తామంతా ప్రక్కనుండి కృషి చేస్తామని, ధనం, ప్రఖ్యాతి, పలుకుబడి గల శివరాంకు విజయం తథ్యమని అంతా ఘోషించారు. వారివిశ్వాసం తానెందుకు విచ్ఛిన్నం చెయ్యాలని పదవికాంక్ష లేకపోయినా శివరాం ఒప్పుకున్నాడు తన పేరు రాబోయే ఎన్నికలలో తన ప్రాంతం నుంచి ప్రతిపాదించడానికి. అతని పేర పత్రాలు దాఖలు చేయబడ్డాయి.

దీక్షితులు ఉత్తరం వ్రాశాడు లక్ష్మిని తీసికొని పురుడు నగరంలో పోయించడానికి వస్తున్నానని. నౌకర్లు, ధనం, ఉన్న శివరాం యింట్లో లక్ష్మికి అన్ని సౌకర్యాలు లభిస్తాయని ఆశిస్తూ కామాక్షమ్మ తోడు రావడం మానేసింది. బావను చెల్లెలును శివరాం రైలు స్టేషనుకు వెళ్ళి తీసుకు వచ్చాడు.

నిండు గర్భవతియైన లక్ష్మి భారంగా ఉంది. పుట్టబోయే పాపను గురించి దీక్షితులు కలలు కంటున్నాడు. దీక్షితులు, లక్ష్మి యింట్లోకి వస్తూంటే తమ సహజగుణంతో పొరుగింటి అమ్మలక్కలు వారిని పరీక్షించక మానలేదు. రెండురోజులు వారిదరినీ కారులో త్రిప్పి నగర విశేషాలు, వింతలు చూపించాడు శివరాం.

దినచర్యల్లో శివరాం తీరుబడిలేకుండా మునిగి తేలుతున్నా, భోజనాల సమయంలో అంతా ఒకసారి కూర్చుని కబుర్లు చెప్పుకునేవారు. ఆడపిల్ల పుడుతుందని లక్ష్మి, మగపిల్లవాడని దీక్షితులు అల్లరిచేస్తూ వాదించుకునేవారు. ఇద్దరి వాదనలకు పోటీ యిస్తూ నల్లపిల్లి 'మ్యావ్' అంటూ అరిచేది.

శివరాం తాత్కాలికంగా ఏదో పనిమీద యిటూ అటూ యింట్లో తిరుగుతున్నప్పుడు, గదిలో ఒంటరిగా ఉన్న చెల్లెలు బావ ఆడుకునే శృంగార పరియాచకాలు వినీ విననట్లు నటిస్తూ లోలోపల ఆనందించేవాడు. బహుశా వివాహమైతే మనిషి దృక్పథం, జీవిత పద్ధతే మారిపోతుందేమో అనిపించింది శివరాంకు.

మేడక్రింది నిమ్న జాతులు ప్రక్క మేడల ధనికులు శివరాం యింట్లో ఎవరో దంపతులున్నట్లు మేడ వరండామీద చూశారు. రంగమ్మ, పాపమ్మ, వెంకటమ్మ, శివయ్య బలరాం భార్యలు శివరాం లేనప్పుడు యింట్లో

(46-వ పేజీ చూడండి)

నిరాయుధీకరణ సమస్య

నిరాయుధీకరణసమస్య పరిష్కారప్రయత్నాలలో ఆసియా ఆఫ్రికా దేశాలకూడా ముఖ్యమైనప్పటికీ అణ్వస్త్రాలు పాశ్చాత్యదేశాలకు మాత్రమే ఉండటమేకాక ఈ దేశాలు ఇతరవిషయాలలోకూడా బలియమైనవి కావటంచేత ప్రపంచశాంతికి సంబంధించిన నిర్ణయాలు ప్రస్తుతం వారి చేతులలోనే ఉన్నాయి; అందుచేత ఈ వ్యాసంలో యూరోప్‌కు సంబంధించిన విషయాలే ఎక్కువగా చర్చించబడ్డాయి.

మొదటి ప్రపంచ యుద్ధంలో ఒక మనిషిని చంపటానికి సుమారు పది వేల తుపాకిగుండ్లు పేల్చి ఉంటారని లెక్క వేయబడింది. కాని హిరోషిమాలో ఒక ఏటంబాంబుకు కొన్ని వేలమంది చనిపోయారు. ఈ హిరోషిమా బాంబు ఆ తర్వాత తయారయిన బాంబులతో పోలిస్తే చాలా చిన్నది. 1952 లో హైడ్రోజన్‌బాంబును అమెరికా పేల్చింది. 1953 లో రష్యా హైడ్రోజన్‌బాంబు తయారుచేసి పరీక్షించింది. త్వరలో బ్రిటన్ కూడా స్వంతంగా ఈ బాంబును తయారుచేసింది. వీటన్నిటికన్నా పెద్దదైన కోబాల్టుబాంబు మరొకటి తయారయినదని తెలిసింది.

అమెరికా విమానదళంలో స్ట్రాటజిక్ ఎయిర్ కమాండ్‌లోని అయిదు వందల విమానాలలో ఒక్కొక్క దానిలోని బాంబుల

రెండవ ప్రపంచ యుద్ధానంతరం మిత్ర రాజ్య మండలి తాము ఓడించిన రాజ్యాల విషయంలో స్పష్టమైన విధానాన్ని అనుసరించే ఏర్పాటు చేసుకోనలేదు. పోలాండ్, హంగరీ, జెకొస్లొవేకియా దేశాలలో అధికారానికి వచ్చిన మిశ్రమప్రభుత్వాలలో కమ్యూనిష్టులు త్వరలో తక్కిన పార్టీలవారిని తప్పించివేయగా ఈ దేశాలు రష్యాకు లోబడిపోయాయి. బల్గేరియా రుమేనియాలు కూడా రష్యా ఉపగ్రహాలయిపోయాయి. మార్షల్ టిటో మాత్రం 1948 లో యుగోస్లావియాను రష్యా అధికారం నుంచి తప్పించివేశాడు.

జర్మనీని యుద్ధమయిపోయిన తర్వాత మూడు భాగాలుగా విభజించారు. జర్మనీ ఇవ్వవలసిన పరిహారం విషయంలోనే రష్యా అమెరికా బ్రిటన్‌లకు అభిప్రాయభేదాలు కలిగాయి [రష్యా రెండు వేలకోట్ల డాలర్లు కోరగా ఇది మరీ ఎక్కువగా ఉందని చర్చిల్ అన్నారు.] పోలాండ్ - జర్మనీ సరిహద్దుల విషయంలోనేకాక జర్మనీ పునరైక్యకరణ విషయంలోకూడా అమెరికా బ్రిటన్‌లు రష్యాతో ఒప్పందానికి రాలేకపోయాయి. చివరకు పశ్చిమ జర్మనీలో 1948 న ఎన్నికలు జరుపగా ఒక ప్రభుత్వం ఏర్పడింది.

మధ్య యూరోప్‌లో పరిస్థితి ఈ విధంగా ఉండగా గ్రీస్‌లో కమ్యూనిస్టు పార్టీకి తక్కినవారికి మధ్య వైరం అధికమయిపోయి అక్కడి పరిస్థితి కూడా ప్రమాదకరమయిపోవడంచేత 1947 లో బ్రిటన్ గ్రీసును వదిలిపోదలచుకున్నట్లు ప్రకటించింది. ఈ సందర్భంలోనే అమెరికాలో ట్రూమన్ సిద్ధాంతం ప్రతిపాదించబడింది. దీని క్రింద, ప్రజాస్వామ్యం నిరంకుశులకు లొంగిపోకుండా కాపాడేందుకు అమెరికా పూనుకున్నది. ఇంతేకాక యూరోపియన్ దేశాల ఆర్థికస్థితిని అభివృద్ధి చేయడంకోసం మార్షల్ పథకంద్వారా ద్రవ్యసహాయం చేయదలచుకున్నది. దానివల్లనే పశ్చిమ యూరోపియన్ దేశాలన్నీ కోలుకున్నాయనటంలో సందేహంలేదు. తన క్రింది దేశాలు ఈ పథకంలో పాల్గొనటానికి రష్యా ఒప్పుకోలేదు.

ఈ దేశాలను రష్యాసైన్యాలు ఆక్రమించి ఉండటంవల్ల తమ స్వాతంత్ర్యాన్ని రక్షించుకోవడానికి 1949లో ఉత్తర అట్లాంటిక్ కూటమి (NATO) ని పశ్చిమ దేశాలు ఏర్పరచాయి. దీనికి ఎదురెత్తుగా రష్యా వార్సా పాక్టును సృష్టించింది. కాని గాయిట్ స్కెల్ చెప్పినట్లు (Challenge of Coexisterce) ఇది అప్పటికే ఉన్న పరిస్థితికి ఒక పేరుపెట్టడం మాత్రమే. ఉత్తర అట్లాంటిక్ కూటమిలో టర్కీ 1952 లోనూ, జర్మనీ 1955 లోనూ చేరాయి.

1953 లో స్టాలిన్ మరణించిన తర్వాత ప్రచ్ఛన్న యుద్ధం తీవ్రత తగ్గుతుందని ఆశించారు. 1956 లో కృశ్చేవ్ 20వ పార్టీ "కాంగ్రెస్" సభలో చేసిన ఉపన్యాసం స్టాలిన్ అవలంబించిన పద్ధతులనుండి మార్పు జరుగుతున్నదని సూచించింది. అంతకుముందే తూర్పు జర్మనీలో కార్మికులు తమ పరిస్థితులను సహించలేక ఎదురుతిరిగారు. తర్వాత పోలాండ్‌లో (పోజ్నాన్) జరిగిన అల్లరలలో గోముల్కా తిరిగి అధికారంలోకి వచ్చాడు. హంగరీలో జరిగిన విప్లవం రష్యన్ టాంకులకు ఆగలేదు. ఇందులో 25,000 వేలమంది హంగేరియన్లు చనిపోయి ఉంటారని నెహ్రూ అన్నారు. జెకోస్లొవాకియాలో కూడా కొన్ని సంఘటనలు జరిగాయి. వాటినిబట్టి రష్యా "ఉపగ్రహాలు" కూడా స్వాతంత్ర్యంవైపు మొగ్గుతున్నాయని స్పష్టంగా తెలుస్తుంది. [1956 వరకూ ఈ దేశాలు రష్యాకు సంవత్సరానికి 500-600 కోట్ల రూపాయలు చెల్లించుకుంటే ఆ తర్వాత రష్యానుంచి వీటికే దీనికి రెండురెట్లు వెళ్తున్నట్లు అంచనాలు వేయబడ్డాయి] 1955 లో ఆస్ట్రియానుంచి రష్యన్ సేనల నిష్క్రమణ ప్రచ్ఛన్న యుద్ధం తగ్గుదలలో మరొక ముఖ్యమైన ఘటం.

రష్యాను నిస్సంకోచంగా బలపరచేవాడే నిజమైన అంతర్జాతీయవాది అని స్టాలిన్ సిద్ధాంతీకరించగా ఇటాలియన్ కమ్యూనిస్టు నాయకుడు టోగ్లియాట్టీ సోవియట్ పద్ధతులనువిధిగా అనుసరించనక్కరలేదన్నాడు. కృశ్చేవ్ తన (1956) "20వ కాంగ్రెస్" ఉపన్యాసంలో కమ్యూనిస్టు కాపిటలిస్టుల మధ్య యుద్ధం అనివార్యం కాదన్నాడు. ★

నిరాయుధీకరణ సమస్య



ఐసెన్‌హోవర్



క్రుశ్చేవ్

ప్రేలుడుశక్తి రెండవ ప్రపంచ యుద్ధంలో ప్రేలిన అన్ని అస్త్రాల శక్తిని కలిపిన దానికన్నా (ఏటంబాంబు మినహాయించి) రెండు రెట్లు ఎక్కువ అని అంచనా వేయబడింది!


అంటే అణ్వస్త్రాలను యుద్ధంలో ఉపయోగిస్తే ప్రపంచంలో మనుష్యులు ఎక్కువ మంది మిగలరని తేలిపోయింది. ఇది ఇలా ఉండగా ఈ అణ్వస్త్రపరీక్షలవల్ల కలిగే ప్రమాదాన్ని శాస్త్రజ్ఞులు కొందరు గుర్తించారు. రేడియో ధార్మికశక్తికల పదార్థాలు మనశరీరంలో ఎక్కువయిపోయి క్యాన్సర మొదలయిన వ్రణాలను ఎక్కువ చేయుటమే కాక మానవజాతి పరంపరలోనే మార్పు తీసుకురాగల విషయాన్ని వారు తెలుసుకున్నారు. [ఇదే సంచికలో మరొక వ్యాసంలో ఈ ప్రసారాలకు సంబంధించిన కొన్ని విషయాలు చెప్పబడి ఉన్నాయి.]

ఈ పరీక్షలను నిలిపివేయవలసిన అవసరం ఇటీవలనే అందరూ తెలుసుకుంటున్నారు. కాని నిరాయుధీకరణసమస్య ఇప్పటిది కాదు. క్రీ. శ. [1159 లో రోమ్‌లోని రెండవ లేటరన్ చర్చిలో జరిగిన సమావేశంలో అప్పుడే వాడుకలోనికి వచ్చిన విల్లంబులను వాడరాదని నిర్ణయించారని వేలాండ్ యంగ్ తమ 'స్ట్రాటజీ ఫార్ సర్వైవల్'లో వ్రాశారు!] 1918 నుంచి 1939 వరకూ ఎన్నో నిరాయుధీకరణ సమావేశాలూ, తీర్మానాలూ జరిగాయి. 1941 లో చర్చిల్ రూస్‌వెల్‌లు తమ "ఎట్లాంటిక్ ఛార్టర్"ను ప్రతిపాదించారు. దానిలో ఆయుధాల తయారీవల్ల ఆర్థికంగా, రాజకీయంగా, నైతికంగా కలిగేహానిని గురించి నిరాయుధీకరణకోసం కృషిచేయడానికి తీర్మానించారు.

యుద్ధానంతరం ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యాన 1946 జనవరి లో "ఎటామిక్ ఎనర్జీ కమిషన్" ఏర్పడింది. అప్పటికి అమెరికన్లకు మాత్రమే అణ్వస్త్రం ఉన్నది. వారు అణ్వస్త్ర విసర్జన అవసరాన్ని గురించి బారక్ పథకాన్ని ప్రతిపాదించారు. ఈ పథకం ప్రకారం అణ్వస్త్ర పరిశోధన ఒక అంతర్జాతీయ సమితి (ఇంటర్నేషనల్ ఎటామిక్ డెవలెప్‌మెంట్ అథారిటీ) మాత్రం జరపాలని అమెరికన్లు చెప్పారు. అంతే కాక ఈ సమితికి ప్రతికూలంగా ఏదేశమూ 'వీటో' ఉపయోగించకూడదని షరతు పెట్టారు. రష్యా దీనికి ఒప్పుకోనక, అప్పటికి తయారుచేసిఉన్న అస్త్రాలను వినాశం మాత్రమే కాక 'వీటో' ఉండితీరాలన్నారు. అమెరికన్లు ఈ అణ్వస్త్ర విచ్ఛేదం శాంతి యుతంగా ఉపయోగించబడాలని నిశ్చయించారు. కాబట్టి ఐక్యరాజ్యసమితి క్రింద ఉంటేగాని ఒప్పుకోనన్నారు. 1947 లో సాధారణ అస్త్రాల విసర్జనకొరకు కూడా




డీగాల్



రసెల్



గెయిట్‌స్కెల్



పటము (1) వివిధ సైనిక ఒడంబడికల క్రింద విభజింపబడిన యూరప్ రాజకీయ పరిస్థితి.

మరొక 'కమిషన్' ఐక్యరాజ్యసమితి ఏర్పరచింది. 1948 లో దాని ఆధ్వర్యాన జరిగిన సమావేశంలో రష్యా ముందు సైన్యాలను మూడవభాగం తగ్గించుకోవాలనే షరతు పెట్టింది. మొదటనుంచి రష్యా ముందు పరీక్ష తర్వాతనే నిరాయుధీకరణ అనే సూచన అంగీకరించలేదు. ఇది అసలు ఒప్పందం కుదరకపోవడానికి ముఖ్య కారణాలలో ఒకటి. అంతేకాక అప్పటికే రష్యా సైన్యసంఖ్య యూరోపులో అధికంగా వుండడంచేత సైన్యాలను తగ్గించుకోవాలనే సూచన రష్యాకుమాత్రమే లాభంగా వుండేది.

పైన చెప్పిన రెండు కమిషన్లు 1951లో కలిపివేశారు. రష్యాముందు అస్త్రాల నాశనం చేసినతర్వాత వాటికి సంబంధించిన సమాచారాన్ని ఒకరికొకరు తెలుపుకోవాలన్నారు. అమెరికా మొదట సమాచారాన్ని బయటపెట్టడం ముఖ్యమని సూచించారు. రష్యా హైడ్రోజన్ బాంబు పేల్చినతర్వాత మళ్ళీ 1/3 వరకూ సైన్యాన్ని తగ్గించుకోవాలనీ తర్వాత అస్త్రాలన్నిటినీ నాశనంచేయాలని చెప్పింది.

1955 లో రష్యా తన విధానాన్ని పూర్తిగా మార్చుకుంది. సాధారణాస్త్రాల విసర్జన తర్వాతనే అణ్వస్త్ర విసర్జన జరగాలని ప్రతిపాదించింది. కాని ఇది జరిగే సమయంలో అమెరికా యూరోప్‌లో తన స్థావరాలను పూర్తిగా వదిలిపోవాలని చెప్పింది. ఈ సందర్భంలోనే అమెరికా విమానాలద్వారా పర్యవేక్షణ ఉండాలని సూచించారు. ఒప్పందమేది కుదరలేదు. ఒక అంతర్జాతీయాధికారాన్ని రష్యా ఎప్పుడూ గుర్తించలేదని పశ్చిమ రాజ్యాలు భావించడంవల్ల 1956 లో లండన్‌లో జరిగిన సమావేశంలో కూడా ఒప్పందం కుదరలేదు. 1957 లో రష్యా అసలు నిరాయుధీకరణ సమితిలోనుంచి వెళ్ళిపోయారు. 1958 జనవరిలో బుల్గానిన్ కొన్ని కొత్త సూచనలతోబాటు వార్సా ఉత్తర అట్లాంటిక్ కూటములమధ్య నిర్యుద్ధ ఒడంబడిక కుదుర్చుకోవాలన్నారు. ఐక్యరాజ్యసమితిని గుర్తించనివారి ప్రతిపాదనను తాము గుర్తించలేమని అమెరికా నాయకులన్నారు. మళ్ళీ మార్చిలో హైడ్రోజన్ బాంబు పరీక్షలను ఆపివేశామని రష్యా ప్రకటించింది. పరీక్షలన్నీ జరిపిన తర్వాత ఇటువంటి సూచన చేయడం సులభమని అమెరికా ప్రతినిధి అన్నారు.

మధ్యయూరప్‌లోనే అమెరికా రష్యాలు ఒకరికొకరు ప్రతిముఖంగా ఉన్నారు కనుక నిరాయుధీకరణంగాని, సైన్యాల తగ్గింపుగాని జరగాలనడంలో సందేహంలేదు. [ఇగసంచికలో మరొక వ్యాసంలో...... యూరప్‌లోని రాజకీయ పరిస్థితి వివరింపబడింది. యూరప్ మాత్రం చూపబడిన పటం (1) లో ఉత్తర అట్లాంటిక్ వార్సా కూటముల సైన్యసంఖ్యలు ముందలివని చూపబడి ఉన్నాయి.] యూరోప్‌లో క్రమంగా అణ్వస్త్రస్థావరాలు పెరిగిపోతున్నాయి.

రేడియో ధార్మిక శక్తి

రేడియో ధార్మికశక్తి పరమాణు కేంద్రాల విచ్ఛిత్తివల్ల ఏర్పడుతుందని 1903 లో రూథర్ ఫోర్డు సాడీలు ప్రతిపాదించారు. ఈ ధార్మిక శక్తి ప్రసారంలో ఆల్ఫా, బీటా, గామా ప్రసారాలు ఉంటాయనీ వీటివల్ల ఎక్స్ కిరణాల ఉత్పత్తి జరుగుతుందనీ గామా ఎక్స్ కిరణాలకు సజీవమైన పదార్థాలపైన ప్రభావం ఉన్నదనీ కొంతకాలంనుంచి తెలిసిన విషయాలే. ఈ ప్రసారాలు జీవకణాలకు తగిలితే వ్రణాలు మొదలైనవి యేర్పడటం శాస్త్రజ్ఞులు గమనిస్తూనే ఉన్నారు! ఈ ప్రసారాలవల్ల వ్రణాలు కలగటమే గాక వ్రణాలు నయమవుతాయన్న విషయాన్నికూడా కనుక్కున్నారు! ఎక్స్ కిరణాల ఉపయోగం వేరే చెప్పనక్కరలేదు. ఎలుకలు, కుందేళ్ళు మొదలైన జంతువులతోకూడా పరిశోధనలు చాలా జరిగాయి. మనుషులపైన ఇటువంటి పరిశోధనలు జరపడానికి వీలులేదని తెలుస్తూనేవుంది. అయినా ఇంతకుముందు కలిగిన అభిప్రాయాలను బట్టి కొన్ని అంచనాలు వేయటానికి వీలు ఉన్నది.

ఈ ప్రసారాలకు అణువులను విద్యుదీకరణం (Ionisisation) చేసేగుణం ఉన్నది. దీనినిబట్టి ప్రసారానికి ఒక కొలత నిర్ణయించారు. ఇదేఒక రోంట్జన్-ఎక్స్ కిరణాలు కనిపెట్టిన రోంట్జన్ గౌరవార్థం ఈ పేరు పెట్టారు.

(దీనినే 'రో' అనవచ్చు. ఇది ఒక గ్రాము నీటిని 1°c వేడిచేయటానికి కావలసిన శక్తికంటె కొన్ని లక్షలరెట్లు తక్కువ. అంటె ఈ ప్రసారాలకు సజీవ పదార్థాలపైన ఎటువంటి ప్రభావం ఉన్నదో తెలుసుకోవచ్చు!) ప్రస్తుతం ఆసుపత్రులలో వారానికి 0.3 కన్న ఎక్కువ తగలకూడదని నిశ్చయించారు. దీనినే ఇంకా 0.1 తగ్గించాలని కొందరి సూచన.

అటం, హైడ్రోజన్ బాంబులు పరమాణుకేంద్రాల మార్పులలో వెలువడిన శక్తిపైన ఆధారపడతాయి కనుక ఇవి ప్రేలినప్పుడు అధికమైన పరమాణు కిరణప్రసారం ఉంటుంది. హిరోషిమాలో ఆటంబాంబు ప్రేలుడువల్లనే కాక ఈ ప్రసారంవల్లకూడా ఎందరో బలి అయ్యారు. హైడ్రోజన్ బాంబు పరీక్షలలో కిరణప్రసారంగల వస్తువులు గాలిదుమ్ములో కలిసి వాతావరణంలోని కిరణప్రసారాన్ని ఎక్కువచేస్తున్నాయి. ఈ విషయం, చాలామందిలో భయం కలిగించింది. అసలు భూమిలోనూ, అంతరిక్షంలోనూవున్న కిరణప్రసారం మనకి తగులుతూనే ఉన్నది. దీనినిబట్టి సురక్షితమైన పరిమితులు ఎటువంటివో ఊహించవచ్చు. ఒక సంవత్సరానికి సుమారుగా ఒక 'రో' లో 1/10 నుంచి ½ వరకు మనుష్యులకు తగులుతూనే ఉంటుంది. దీనినిబట్టి 50 సంవత్సరాలకు 5 'రో' ల చొ॥న ప్రసారం తగిలితే దుష్ఫలితాలేవీ కలుగవని భావించపడుతూంది.

1955 ఏప్రిల్ లో సర్ జాన్ కాక్రాఫ్ట్ హైడ్రోజన్ బాంబులవలన కలిగిన ప్రసారం 0.1 'రో' వరకు ఉంటుందని అన్నారు. అప్పటినుంచి ఇంకా ధూళి క్రిందికి దిగుతూనేవున్నది కనుక 0.3 'రో' ల వరకూ ఈ ప్రసారం అధికం అవవచ్చు.

ఏమైనా ఈ పరీక్షలవల్ల కలిగిన మొత్తం ఈ ప్రసారం ఒక 'రో' ను మించి ఉండదని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. ఈ ఒక 'రో' కూడా బయలు ప్రదేశాలలోనేకాని ఇళ్ళలో ఉండదని గ్రహించాలి. అంటే ఇప్పటివరకు ఈ అణ్వస్త్ర పరీక్షలవల్ల కలిగిన ప్రసారం చాలా తక్కువ అని అర్థం. కాని, హైడ్రోజన్ బాంబులు ఇదే విధంగా పరీక్షిస్తూవుంటే క్రమేణ హాని కలిగేటంత ప్రసారం యేర్పడవచ్చు.

అణ్వస్త్ర పరీక్షలలో "స్ట్రాన్షియం 90" అనే పదార్థం యేర్పడుతుంది. ఈ పదార్థం రేడియంవలె రేడియో ధార్మిక శక్తిగలది. అంతేకాక రేడియంవలెనే ఇదికూడా దుమ్ములోను, గాలిలోను కలిసి జీవకోటి శరీరంలో చేరి ఎముకలలో పేరుకొనిపోతుంది. దీనిమూలంగా ఎముకలకు కాన్సర్ కలుగుతుంది. ఇది బీటా కిరణాలుమాత్రమే ప్రసరింపజేస్తుంది కాబట్టి రేడియంకన్నా చాల తక్కువహాని కలిగించేది. ఒక మనిషికి ఒక ఔన్సులో 1/25,000 వంతుకన్నా ఎక్కువ ఉండకూడదేమోనని కొందరి అభిప్రాయం.

ప్రాణికోటికి ఇంతటి కష్టనష్టాలు కలగడంవల్ల త్వరలో అణ్వస్త్రాల పాటవపరీక్షలను ఆపకపోతే తర్వాత మార్పులేని పరిణామాలు యేర్పడుతాయని అనటంలో సందేహం లేదు. ★

నిరాయుధీకరణ సమస్య


బ్రిటన్ తనస్వంత అస్త్రాలేకాక అమెరికన్ సాధనాలను అంగీకరించడం, ఫ్రాన్సు తనస్వంత అస్త్రాలను తయారు చేసికోవడం, యూరోప్‌చుట్టూ రష్యా అమెరికాల స్థావరాలు ఏర్పడటం అందరికీ భయంకలిగిస్తున్నాయి.

((2) పటంలో ప్రపంచంలో అమెరికా ఏర్పరచుకొన్న స్థావరాలు సూచించబడ్డాయి.)

జర్మనీకికూడా అణ్వస్త్రాలు లభిస్తే ప్రపంచపరిస్థితి ప్రమాదకరమవుతుందేమోనని కూడా చాలామంది భావిస్తున్నారు.

అణ్వస్త్ర పరీక్ష విరమణ తక్షణం జరగాలని బెర్ట్రాండ్ రస్సెల్ మొదలైనవారు కొంతకాలంనుంచి హెచ్చరిస్తూనే ఉన్నారు. [రష్యా చేసినా చేయకపోయినా పశ్చిమ రాజ్యాలు ధైర్యంచేసికొని మానివేయాలని రాజగోపాలాచారి రస్సెల్ మొదలైనవారు చెప్పగా సిడ్నీహుక్ వంటివారు ఒప్పుకోలేకపోయారు.] [illegible]న్‌కూడా పశ్చిమ రాజ్యాలు ఒంటరిగా పరీక్షలు విరమించకూడదని సూచించారు.

అణ్వస్త్రాల తయారింపులో అసాధ్యమైనది ఏదీలేదని ఇటీవల అమెరికాలో జరిగిన ఒక పరిశీలనా సంఘం తెలుపుతూ, అయిదుసంవత్సరాలలో తయారుచేయగలిగిన దేశాలలో ఇండియా, చైనా, జపాన్, బెల్జియమ్ మొదలైన వాటిని పేర్కొంది. ఇంతవరకూ కొందరు, అణ్వస్త్రాలు ఎలాగూ ఉపయోగించబడవు కాబట్టి తయారుచేయటం తప్పులేదని వాదించసాగారు. కాని సంఘం తనఅభిప్రాయం వెలిబుచ్చటంతో ప్రతిదేశం తను అస్త్రాన్ని నిర్మించడంలోని అపాయం తెలిసింది: బాధ్యత తెలియని ఏదో చిన్న దేశం తయారుచేసి ఉపయోగిస్తే ప్రపంచయుద్ధం, మానవజాతి నాశనం తప్పదని క్రమంగా గుర్తించబడుతూ ఉన్నది. అణ్వస్త్ర పరీక్షలు గాని, స్థావరాలు గాని అమాంతంగా రద్దుచేయటం కష్టమని అందరూ గుర్తిస్తున్నారు. దానికి సంబంధించిన విధానమేదైనా క్రమంగా అమలులోకి రావాలని వేరే చెప్పనక్కరలేదు. ప్రస్తుతం అణ్వస్త్రాల స్థావరాలు అధికంగా యూరోప్ దేశాలలో ఉండటమే కాక ఈ దేశాలే ప్రపంచంలో బలవంతమైనవి అవటం ఏ పథకమైనా ఈ దేశాలకు సంబంధించి ఉండక తప్పదు. మధ్యయూరోప్‌లోని రాజకీయ పరిస్థితిని గురించిన పథకమే ఏ మాత్రమైనా నెగ్గగలదనటంలో కూడా అతిశయోక్తి లేదు.



పటము (2) అంతర్జాతీయ రాజకీయపరిస్థితి. × గుర్తుగల ప్రదేశాలు అమెరికన్ అణ్వస్త్ర స్థావరాలు.

★ నిరాయుధీకరణ సమస్య ★

ఈ సంచికలోనే ఉన్న పటాల్ని పరిశీలిస్తే ఉత్తరఅట్లాంటిక్, వార్సా కూటముల అమరిక కొంతవరకూ తెలుస్తుంది. తటస్థ దేశాలయిన ఆస్ట్రియా, స్విట్జర్లాండ్, ఫిన్లాండు, స్వీడన్లు పోగా ఫ్రాన్సు, నార్వే, పశ్చిమజర్మనీ, టర్కీ, పైనా దేశాలు, డెన్మార్కు, ఉత్తర అట్లాంటిక్ కూటమిలోనూ, తక్కినవి వార్సా కూటమిలోనూ ఉన్నాయి. 1952 లో లిస్బన్లో ఉ. అ. కూ. సమావేశమైనప్పుడు ముందు 50 డివిజన్లు ఏర్పరచి మరొక 50 డివిజన్లు అదనంగా ('రిజర్వు')గా ఉంచడానికి తీర్మానించారు. కాని ఈ తీర్మానాన్ని ఇంతవరకూ అమలు పరచలేదు. 1954 లో యూరోప్లో 30 డివిజన్లు ఉంటే చాలని మళ్ళీ నిశ్చయించారు. అసలు పరిస్థితి ఏమిటంటే ఇక్కడ 20 డివిజన్లు కన్నా లేవు. [పటంలో వివరాలు స్పష్టంగా తెలుస్తాయి. ఫ్రాన్సు 5 డివిజన్లనూ 4 అల్జీరియాలో వాడడంవల్ల ఫ్రాన్సు ఉ. అ. కూటమిలో పూర్తిగా పాల్గొనడం లేదు.]

రష్యాకు 170 డివిజన్లు ఉన్నాయి. ఇవి కాక రష్యా 'ఉపగ్రహాలకు' మరొక 70 ఉన్నాయి. కాని ఇక్కడి రాజకీయ పరిస్థితి వల్ల వాటిని రష్యా పూర్తిగా నమ్మటానికి వీలులేకుండా ఉన్నది. తూర్పు జర్మనీలో ఉన్న 22 రష్యన్ డివిజన్లే రష్యాకు యుద్ధం జరిగే పక్షంలో సులభంగా లభ్యమయ్యేది. సాధారణాస్త్రాలు రష్యాకు పశ్చిమ రాజ్యాలకన్నా చాలా ఎక్కువ ఉన్నాయని ఏకగ్రీవంగా అందరూ ఒప్పుకుంటున్నారు. [ఇటీవల క్రుశ్చేవ్ తమ సైన్యాలను తగ్గించుకుంటున్నామని ప్రకటించారు. అణ్వస్త్రాలూ, రాకెట్లూ విరివిగా ఉండటంవల్ల ఖర్చు తగ్గించుకొనడానికీవిధంగా చేస్తున్నారని నిపుణులు భావిస్తున్నారు.]

బ్రిటిష్ లేబర్ పార్టీవారు ఒక పథకాన్ని ప్రతిపాదించారు. దీని ప్రకారం (1) అమెరికా రష్యాలు తప్ప తక్కిన దేశాలన్నీ అణ్వస్త్ర తయారీని ఆపుచేయాలి (2) స్థావరాలు తక్కిన దేశాలలో ఉన్నప్పటికీ వాటిని వాడే అధికారం అమెరికా రష్యాలకు తప్ప ఆదేశాలకు ఉండకూడదు.

ఇక మధ్యయూరోప్లో ఉన్న పరిస్థితి తీవ్రతను తగ్గించాలంటే అక్కడి సైన్యాల సంఖ్యలను తగ్గించుకోవాలి అంతేకాక, జర్మనీ సమస్యను పరిష్కరించకపోతే మళ్ళీ త్వరలో ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడి తీరుతుంది కనుక దానికొకమార్గం వెదకాలి. గెయిట్స్కెల్ ఒకసూచన చేశారు. క్రమంగా రష్యన్ సైన్యాలు ఉపగ్రహాలను వదిలివేసి తమదేశానికి జరిగిపోవాలి. పశ్చిమ జర్మనీనుంచి ఉ. అ. కూటమి సైన్యాలు కూడా తరలిపోవాలి. జర్మనీలోని రెండు భాగాలూ ఏకమైపోయిన తర్వాత ఈ మధ్య ప్రదేశంలో 48 డివిజన్లవరకూ సైన్యాలను ఉంచి ఈదేశాన్ని ఒకవిధమైన తటస్థ విధానాన్ని అనుసరించాలి. దానివల్ల యూరోప్లో ఆయుధాలు పేరుకుపోవడం తగ్గిపోయి ప్రచ్ఛన్నయుద్ధం తీవ్రత కూడా తిరుగుముఖం పడుతుందని వీరి అభిప్రాయం. ఈ మధ్యప్రదేశంలో ఎటువైపు వారు జోక్యం కలగజేసికొన్నా అవతలివైపువారు ఎదిరించే అవకాశం వున్నది. క్రమంగా యూరోప్లో రాజకీయంగాకూడా సుస్థిరమైన పరిస్థితి ఏర్పడి (1) నిరాయుధీకరణ (2) అణ్వస్త్ర స్థావరాలరద్దు మొదట సంభవమవుతాయి. ఆ తర్వాత అణ్వస్త్రాలే రద్దుచేసికొనగలిగే పరిస్థితి ఏర్పడవచ్చు.

ప్రస్తుతం ఇటువంటివేవీ జరిగే అవకాశం చాలాతక్కువఅని ఒప్పుకోవాలి. అసలు పశ్చిమరాజ్యాలమధ్య ఏకగ్రీవమైన సమ్మతి కుదరడం చాలాకష్టం. ఇంతవరకూ ఉత్తర అట్లాంటిక్ కూటమి నిండుబలాన్ని చేకూర్చుకొనలేకపోవడం, ఫ్రాన్స్ కూటమిలో తక్కినదేశాలవారితో కలిసి పనిచేయకపోవటం చూస్తూనే ఉన్నాము. ఇక రష్యా తన ఉపగ్రహాలను వదిలివేస్తే అక్కడ ప్రస్తుతంవున్న ప్రభుత్వాలు నిలబడగలవా అనేప్రశ్న వేరే ఉన్నది. తూర్పుజర్మనీ సమస్య అన్నిటికన్నా క్లిష్టమైనది. ఇటువంటి పథకాలు అమలులోకివచ్చే అవకాశం అతిస్వల్పం, కనుక ఇప్పుడున్నటుగానే వదిలివేస్తే క్రమంగా తూర్పుయూరోపియన్ దేశాలు స్వతంత్రదేశాలయి పశ్చిమరాజ్యాలతో ఒడంబడికకు వచ్చేపరిస్థితి వస్తుందని లూయిఫిషర్ అభిప్రాయం.

ఖండాంతరవేధుల సహాయంతో రష్యా అమెరికావారు కొన్ని నిమిషాలలో ఒకరినొకరు నాశనం చేసికొనగలరు. ఇది అనుకొనని పరిణామాలకు దారితీయవచ్చు.

ఈమధ్య ఐసెన్హోవర్ ఒక పథకాన్ని సూచించారు. దీని ప్రకారం భూగర్భంలో జరిగే పరీక్షలుతప్ప తక్కినవన్నీ ఆపివేయాలని అన్నారు. వీటిని కనిపెట్టడం కష్టమనే ఊహతో ఈ సూచన చేసినట్లు కనిపిస్తోంది. కాని 1957 లో అమెరికన్ ఎటామిక్ ఎనర్జీ కమిషన్ భూగర్భంలో చేసిన పరీక్ష ఎవరికీ తెలియలేదని చేసిన ప్రకటన అబద్ధమని తర్వాత ఒప్పుకొనక తప్పలేదు.

ఫ్రాన్సు ప్రపంచాభిప్రాయాన్ని ధిక్కరించి తన స్వంత ఏటంబాంబును పరీక్ష చేయడంవల్ల అసలీ సమస్య పరిష్కారం వెనుకబడినట్టేమో ననిపిస్తుంది. ఇక పశ్చిమ జర్మనీకి కూడా అణ్వస్త్రాలు లభిస్తే అసలే ప్రమాదకరమైన పరిస్థితి మరికొంచెం ప్రమాదకరంగా తయారుకావచ్చు. జర్మనీ రెండు భాగాలూ ఏకమయితే ఈ వైఖరి తగ్గుతుంది.

నిరాయుధీకరణవల్ల పెద్ద దేశాలకు ఆర్థిక సమస్యలు ఏర్పడవచ్చుననే అభిప్రాయం లేకపోలేదు. ప్రస్తుతం అమెరికాలో మొత్తం ఉత్పత్తిలో సుమారు 10% రక్షణకోసం వ్యయమవుతూ ఉన్నది.

అమెరికా ప్రభుత్వపు బడ్జెట్లో సగంపైన రక్షణపై వ్యయంగానే ఉన్నది. అయితే ఇక్కడ టెలిఫోనులనుంచి రైళ్ళవరకూ వ్యక్తిరంగంలోనే ఉండటంచేత ఈ ఖర్చు అధికంగా కనుపిస్తుంది. అమెరికన్ బడ్జెట్కన్నా రష్యన్ బడ్జెట్ సుమారు రెండు రెట్లు ఉండటంచేత, అక్కడ సైనికుల జీతాలు అమెరికన్ సైనికుల జీతాలకన్నా 12, 13 రెట్లు తక్కువ అవటంచేత, అమెరికాలో ఉత్పత్తి ఖరీదు ఎక్కువ గనుక రష్యారక్షణవ్యయం16%మాత్రమేననటంవల్ల నిజమయిన పోలిక కుదరదు. రెండవ ప్రపంచ యుద్ధం ముగియగానే అమెరికా 500 కోట్ల డాలర్లపైన రక్షణవ్యయంలో తగ్గించుకున్నా అక్కడి ఆర్థిక పరిస్థితికి ప్రమాదమేమీ రాలేదు. అమెరికా ఉత్పత్తి తక్కిన దేశాలన్నిటికన్నా ఎక్కువ కనుక కొన్ని సర్దుబాటులతో ఈ ఖర్చునుండి తప్పించుకొనగలదు. రష్యాఉత్పత్తి అమెరికా ఉత్పత్తిలో సగంకూడా లేదు కాని ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో నడిచేది కాదు గనుక కావలసిన మార్పులను సులభంగా తీసికొనిరాగలదు.

ఐసెన్హోవర్ రక్షణవ్యయం తగ్గిస్తున్నారని ఈ సంవత్సరం అమెరికన్ బడ్జెట్ వెలువడిన తర్వాత ఆదేశంలో కొందరు విమర్శించారు. కాని ఈ తగ్గింపువల్ల ముందుముందు కలిగే లాభం వీరు గుర్తించినట్లు కనపడదు. క్రుశ్చేవ్ కూడా రష్యా సైన్యాలను తగ్గిస్తున్నామని ప్రకటించారు. సైన్యాలపైన ఖర్చు దుర్భరమవటంచేతనే ఇలా చేశారని కొందరి అభిప్రాయం.

మరికొన్ని రోజులలో జరగబోయే అగ్రనాయకుల సమావేశంలో నిరాయుధీకరణ సమస్యా పరిష్కారానికి ప్రారంభం జరగకపోతే మానవజాతి వినాశం మరికొంచెం దగ్గర పడుతుందేమో! ★

రాశిఫలాలు

దైవజ్ఞ పాతూరి శ్రీరామమూర్తి

9-3-1960 బుధవారం మొదలు

15-3-1960 మంగళవారం వరకు.

మేషం:

(అశ్విని, భరణి, కృత్తిక 1 పా.)

ఈ వారం మీ గ్రహబలం చాలా అనుకూలంగా ఉన్నది. ముఖ్యంగా వృత్తి-వ్యాపారాలలో గౌరవంతోపాటు శ్రమకు తగినంతగా ధనాదాయంకూడా పొందగలుగుతారు. తలచిన ప్రతిపనీ సులభంగా సకాలంలో జరుగుతుంది. మీ ఉత్సాహాన్ని భంగపరచి మీ కార్యక్రమాలకు భంగం చేయవలెయునని మిత్రులమాదిరిగా నటించే మనుష్యులు కొందరు ప్రయత్నిస్తారు. ఈ సమయంలో సాధ్యమైనంతవరకు కలహప్రసంగాలకు పోకుండా ఓర్పుతో ఉండటం అవసరం. మీ ఆరోగ్యం కుటుంబంలోని వారి ఆరోగ్యంకూడా సంతృప్తికరంగా ఉంటుంది. ప్రయాణాలు చేయవలెయునని అనుకుంటారు. కాని సులభంగా జరుగవు. ఇతరులకు సహాయం చేయవలసిన బాధ్యతలు పెరిగే అవకాశాలున్నవి. కుటుంబంలో సుఖసంతోషాలు లభిస్తవి. 9, 10 తేదులలో బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. దుబారా ఖర్చులు, పుణ్య కార్యాలు.

వృషభం:

(కృత్తిక 2, 3, 4, పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

భారాన్ని తగ్గించుకుందామని ప్రయత్నిస్తూ అకస్మాత్తుగా కొత్తకార్యక్రమాలలో ప్రవేశించటం తప్పనిసరి అవుతుంది. ఒకానొక సమయంలో మిమ్ములను ద్వేషించిన మనుష్యులు ఈ సమయంలో మిమ్ములను గౌరవంతో చూస్తారు. సంఘంలో పలుకుబడి, మాట చలామణి బాగా పెరగగలవు. తరుచు ప్రయాణాలు చేయవలసివస్తుంటుంది. ఈ సమయంలో ఏపని తలపెట్టినా నెరవేరుతుంది. కాని శ్రమ, మానసికంగా ఆందోళన అధికంగా ఉంటవి. మీరు ఎదురుచూస్తున్న వార్తలు సకాలంలో వస్తవి. ఈ వారం ఆరంభంలో పిల్లల ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం కుటుంబంలో శుభప్రదమైన కార్యాలు సంతృప్తికరంగా జరుగుతవి. విలువగల వస్తువులుగాని స్థిరాస్తులు మొదలయినవిగాని కొనే ప్రయత్నాలు అనుకూలించినట్లే కనుపిస్తవి. గాని ఇతరులవల్ల మోసం జరుగకుండా చూచుకోవటం అవసరం. 13 14 లలో ధనలాభం, వృత్తిలో అభివృద్ధికరమైన మార్పులు, కార్యసిద్ధి.

మిథునం:

(మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

అన్నిరంగాలలోను మీ బుద్ధి చురుకుగా పనిచేయగల సమయం. ఏ పంతముకు ఆగొడుగు పట్టి ఇతరుల మనస్సుకు బాధ కలుగకుండా మీ అంతస్తును కాపాడుకొంటూ కార్యం సులభంగా సాధించుకోగలుగుతారు. ఖర్చులు మాత్రం అధికంగా తోచవచ్చు. అయినా ఇతరుల సహాయం నిమిత్తం ఎదురుచూడవలసిన అవసరం ఉండదు. అధికారులతో అభిప్రాయభేదాలు రాగల సూచనలున్నవి. వృత్తి వ్యాపారాలలో అభివృద్ధికరమైన కాలం. ఇతరుల వ్యవహారాలలో ప్రవేశించటంవల్ల మీ స్వంతపనులలో ఆలస్యం కనుపిస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. ఇతరులతో కలసి చేయు వ్యాపారంవంటి పనులలో ఆటంకాలు కనుపించినా నిదానంగా అనుకూలత కనుపిస్తుంది ఆత్మబంధువులవద్దనుంచి అకస్మాత్తుగా కష్టవార్తలు తెలియగల అవకాశాలున్నవి. కుటుంబంలోను మనశ్శాంతి లభిస్తుంది. శుభకార్యప్రయత్నాలు ఒక నిర్ణయానికి రాగల సమయం. 11, 12 లలో సంతోషం—అకస్మాత్ ధనలాభం—

> ### గ్రహస్థితి
>
> కన్యలో రాహువు; ధనుస్సులో గురు-శనులు; మకరంలో అంగారకుడు; మకర-కుంభాలలో శుక్రుడు; కుంభంలో సూర్య-బుధులు; మీనంలో కేతువు; కర్కాటక సింహ-కన్యలలో చంద్రుడు.

కర్కాటకం

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

సంఘంలో మీ గౌరవానికి లోపం రాకుండా కాపాడుకుంటారు. కాని మానసికంగా సంతృప్తికరమైన సమయం కాదు. అన్నివిధాలా మిమ్ములను తొందరపెట్టి అనవసరమైన కార్యకలాపాలలో దించే మనుష్యులు తటస్థపడతారు. కుటుంబంలోని వారితో కలహప్రసంగాలు వస్తవి. ఈ సమయంలో ప్రారంభించిన పనులు ఆరంభంలో చురుకుగా సాగుతున్నట్లు కనుపించినా మధ్యలో నిలచి ఎటూ తప్పించుకొనటానికి అవకాశం లేని స్థితిలో చిక్కుపడవలసి వస్తుంది. మొత్తంమీద దైవబలంవల్ల నిదానంగా బయటపడగలుగుతారు. వృత్తిలో పైవారివల్ల ఆదరాభిమానాలు లభిస్తవి. కోర్టుకచేరీలలో అనుకూలమైన కాలం. వారాంతంలో మీ ఆరోగ్యం గురించి జాగ్రత్తగా ఉండటం అవసరం. ఉష్ణప్రకోపంవల్ల నరములయందు బాధకనపించవచ్చు. సాహసకార్యాలకు పూనుకొనవలసిన సమయం కాదు. 14, 15 లలో గౌరవప్రాప్తి. శుభకార్యాలలో పాల్గొనటం. బంధుమిత్ర సమావేశం.

సింహం:

(మఖ, పుబ్బ, ఉత్తర 1 వ పాదం)

ఈ సమయంలో తలపెట్టిన ప్రతిపనీ సంతృప్తికరంగా జరుగుతుంది. ఇంతకుముందు విశేషంగా ప్రయత్నించినా ఉపయోగం కనుపించక పోవటంవల్ల విరమించుకున్న పనులు ఈ సమయంలో నెరవేరుతవి ఆదాయం విశేషంగా పెరగకపోయినా సంఘంలో గౌరవప్రతిపత్తులు సంపాదించుకోగలుగుతారు. స్థిరాస్తులు మొదలయినవి కొనే ప్రయత్నాలకు అనుకూలమైన కాలం. ఒకటి రెండు సందర్భాలలో స్నేహితులవల్ల నిష్ఠురాలు రాగల అవకాశాలున్నవి. దూరప్రయాణాలు సుఖంగా నెరవేరుతవి. పిల్లల ఆరోగ్యం లోపిస్తుంది. ఇంటా స్వస్థత లభిస్తుంది. వారం …కంలో కారణం లేని అసంతృప్తి, ఆం… మిమ్ములను బాధిస్తవి. వ్యవహార విషయాలలో మీ బుద్ధిబలంతో విజయం సాధించగలుగుతారు, మీరు ఇతరులకు చెప్పినమాటను చెల్లించుకుంటారు. అయితే మధ్యలో చిక్కులను ఎదుర్కొనవలసి రావచ్చు, 12. 13 లలో వృథా ఖర్చులు, నిరుపయోగమైన పనులయందు ఆసక్తి.

కన్య:

(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఒకప్రక్క శ్రమ, ధనవ్యయము కనుపిస్తున్నా మరొకప్రక్క కార్యసిద్ధి, సంఘంలో పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి, మిమ్ములను చూచి ఓర్వలేనివారు కొందరు అపవాదులను ప్రచారం చేయటానికి ప్రయత్నిస్తారు. కాని వారే చిక్కులలో తగులుకొనటం జరుగుతుంది. వృత్తివ్యాపా

రాశిఫలాలు

రాలలో మాట చెలామణి, అధికారము బాగుంటవి. డబ్బు సర్దుబాట్ల విషయంలో మొదట్లో కొంచెం శ్రమ కనుపిస్తుంది. కాని సమయానికి అకస్మాత్తుగా లభించటంవల్ల మాట దక్కించుకోగలుగుతారు. ప్రస్తుతం మీరు చేసే ఆలోచనలు క్రమక్రమంగా కార్యరూపం పొంది చక్కగా ఫలించగల అవకాశాలున్నవి. కొంతకాలంనుంచి నెరవేరకుండా ఉన్న పనులు ఈ సమయంలో అనుకూలిస్తవి. కుటుంబంలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. సాధారణంగా మీరు బంధుమిత్రులకు వ్రాసే ఉత్తరాలలో సాధ్యమైనంతవరకు మృదువైన భాషను ఉపయోగించటం అవసరం. 10,11,12 లలో తిప్పట, ముందు పొరపాట్లు చేసి సర్దుకోవటం, దండుగ ఖర్చులు.

తుల :

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ముందు ఇతరుల సలహా నమ్మి చేసిన పనులు ఈ సమయంలో ప్రతికూలంగా తయారు కాగల సూచనలున్నవి. ప్రతి చిన్న పని భారంగా తోస్తుంది. కుటుంబంలో ఖర్చులు అధికం. బాహ్య విషయాలలో గౌరవం, పేరుప్రతిష్ఠలు పెరిగినంతగా ఆదాయం కనుపించదు. ఎప్పుడూ ఇతరులకు సలహా చెప్పటము, ఇతరుల పనులు పైన వేసుకుని చేస్తు ఉండటము వీటితో కాలం సరిపోతుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యం అంత తృప్తికరంగా ఉండదు. అకస్మాత్తుగా క్రొత్త మనుష్యులతో పరిచయం లభిస్తుంది. వృత్తి ఉద్యోగాలలో క్రమక్రమంగా పాటివారి ఆదరాభిమానాలు పొందగలుగుతారు. బంధువులవద్దనుంచి శుభవార్తలు తెలుస్తవి. తీర్థయాత్రలు మొదలయిన పుణ్యకార్యాలు సంతృప్తికరంగా జరుగుతవి. మీ సహాయం కోరవచ్చే మనుష్యులు మిమ్ములను వత్తిడి చేస్తారు. కాని ముందుగా ఏ సందర్భంలోనూ వాగ్దానాలు చేయటం మంచిది కాదు. మీకు రావలసిన ధనం సమయంలో వస్తుందనుకోవద్దు. 15, 16 లలో వృత్తిలో శ్రమ, కార్యభంగం, శుభమూలకమైన ఖర్చులు.

వృశ్చికం:

(విశాఖ 4 వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ).

ఈ సమయంలో మీ నిజాయితీని కాపాడుకోగలుగుతారు. ఒకరిద్దరు పెద్దమనుష్యులు ఇతరులవల్ల మీకు మాటవచ్చే పనులకై మిమ్ములను ప్రోత్సాహపరుస్తారు. మీరు మాత్రం వారి సలహాను తొందరపడి అనుసరించటం మంచిది కాదు. అధికశ్రమవల్ల మీ ఆరోగ్యం కొంతవరకు చెడుతుంది. ఆదాయం బాగానే ఉంటుంది చాటున మిమ్ములను నిరసించి నిరుత్సాహంగా మాట్లాడిన వారే సమక్షంలో మిమ్ములను అనుసరిస్తారు. వృత్తిలో మీ బుద్ధిబలంతో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. ఆరంభంలో ఇంతకుముందు ఇతరులకు చెప్పినమాటను చెల్లించుకోనలేకపోతమనే ఆందోళన కలుగుతుంది. కాని దైవబలం బాగుంది కనుక అవతలివారివల్ల మాటరాకుండా బయటపడగలుగుతారు. పిల్లల ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండదు. అధికారులతో వివాదాలు రాగల సూచనలున్నవి. పుణ్యకార్యములయందు ఆసక్తి అధికమవుతుంది. 9,10 తేదులలో శుభకార్యాలలో పాల్గొనటం, క్రొత్తమనుష్యుల పరిచయము, ధనలాభం.

ధనుస్సు :

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ పా. 1)

మనోనిబ్బరం అవసరం. ఈ సమయంలో ఎవరు ఏ విధంగా సలహా చెప్పినా నిదానంగా యోచించి మీ అవకాశాన్ని చూచుకుని ప్రయత్నించటం మంచిది. అనవసరంగా స్వల్ప విషయాలుకూడా పెరిగి కలహాలు రాకుండా చూచుకోండి. ఆదాయంతోపాటు ఖర్చులుకూడా విశేషంగా పెరుగుతవి. వస్త్రాభరణాలు మొదలయినవి కొంటారు. బంధుమిత్రుల రాకపోకలు అధికం. అధికారులవల్ల జరుగవలసినపనులు నిదానంగా అనుకూలిస్తవి. కుటుంబంలో సుఖసౌఖ్యాలు లభిస్తవి. మీ మాటను అందరు విశ్వసిస్తారు. ఇంతకుముందు చేయజాలకున్న పనులు ఈ సమయంలో సుఖంగా నెరవేరుతవి. ఇతరులవద్దనుంచి రావలసిన ధనం సకాలంలో చేతికి వస్తుంది. సాధ్యమైనంతవరకు బంధుమిత్రుల కార్యకలాపాలలో జోక్యం కలిగించుకోవటం మంచిది కాదు. అనవసరంగా మాట పడవలసి వస్తుంది. వారాంతంలో మిత్రులవద్దనుంచి అసంతృప్తికరమైన వార్తలు వస్తవి. 9, 10 లలో శ్రమతో కూడిన పనులు, ముందుగా అనుకోని ఖర్చులు.

మకరం :

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

ఆడంబరం పెరుగుతుంది. క్రొత్త మార్గాలలో ఆదాయం వృద్ధిపరచుకునే ప్రయత్నాలు సాగుతవి. అనారోగ్యం చేయదు. కాని గృహసౌఖ్యం బాగుండదు. అనుకున్న ప్రయాణాలు సక్రమంగా జరుగవు. వృత్తి వ్యాపారాలలో ఇతరులతో పోటీ కనుపిస్తుంది. కాని చివరకు అనుకూలత ఉంటుంది. పిల్లలమూలంగా ఆనందం లభిస్తుంది. మీరు ముందుగా అనుకోని కార్యకలాపాలలో అకస్మాత్తుగా ప్రవేశించవలసిన అవసరం కలగటంవల్ల మనస్సులో ఆందోళన కలుగుతుంది. కాని దైవానుగ్రహంవల్ల మిత్రుల సహాయంతో సులభంగా నెరవేర్చగలుగుతారు. ఈ సమయంలో సాహసించి ఏ పనిలో ప్రవేశించినా విజయం సాధించగలుగుతారు. తూర్పు ఉత్తర దిక్కులనుంచి ఆదాయం బాగుంటుంది. ఈ సమయంలో మీ సహాయం నిమిత్తం అనేకమంది ఎదురు చూస్తారు. ఎవరిదో ఒకరి ధనం మీ చేతిలో పుష్కలంగా కనిపిస్తుంటుంది. 12, 13 లలో గొప్పవారితో సమావేశం, కార్యరంగంలో ముందడుగు వేయగలుగుతారు.

కుంభం :

(ధనిష్ఠ 3, 4 పా శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా)

ముఖప్రీతి మాటలతో మిమ్ములను గౌరవించి మాట్లాడినట్లు నటిస్తారు. కాని అవసరంలో సహాయం చేస్తారని నమ్మకోవద్దు. అయితే ఇంతకుముందున్నా మీ పరిస్థితులలో అనుకూలత కనుపిస్తుంది. ఇతరుల సహాయం నిమిత్తం ఎదురుచూడవలసిన అవసరం క్రమంగా తగ్గుతుంది. మీ వృత్తి ఉద్యోగాలలో పాటివారి ఆదరాభిమానాలు బాగా లభిస్తవి. శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. కుటుంబంలో ఆనందంగా ఉంటుంది. వ్యవహారరంగంలో మీ యోచనలు ఫలిస్తవి. స్నేహితులతో ఇంతకు ముందువచ్చిన కలహాలు తొలగిపోయి మనశ్శాంతి లభిస్తుంది. నౌకరులవల్ల వస్తునష్టం కలిగే అవకాశాలున్నవి. వారాంతంలో మితిమీరిన ఖర్చులు వచ్చి పడటంవల్ల ఆందోళన కలుగుతుంది. కాని సమయంలో సహాయం లభిస్తుంది. కుటుంబంలోని వారి ఆరోగ్యం లోపిస్తుంది. 14, 15 లలో ఇతరుల కార్యబాధ్యత, శ్రమతో కూడిన ఆదాయము, సంతోషవార్తలు.

మీనం :

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి)

ఎంత శ్రమగా యున్నా మీమీద ఉన్నటువంటి బాధ్యతను నెరవేర్చుకుని మాటను కాపాడుకుంటారు. ఏపని తలపెట్టినా సంపూర్తిగా నెరవేరేటంతవరకు సందేహాలు వస్తు ఉంటవి ఆటంకాలు కూడా తప్పవు. అయితే ఎంతమంది ఎన్ని చెప్పినా స్థిరబుద్ధితో ఉండటంవల్ల పదిమందిలో గౌరవం పొందగలుగుతారు. మీకు మీ మిత్రులకు మధ్య కలహాలు రాగల వార్తలను కొందరు సృష్టిస్తారు. యథార్థం నిదానంగా తెలుస్తుంది. ఓర్పుతో సమయానుకూలంగా ప్రవర్తించగలుగుతారు. గనుక అందరివల్ల మంచి అనిపించుకోగలుగుతారు. మీ ఆరోగ్యం బాగుంటుంది. వాహనాలు మొదలయినవి ఎక్కే సందర్భాలలో జాగ్రత్త అవసరం. ప్రయాణాలు సాగవు. ఈ సమయంలో విశేషంగా ధనం పెట్టుబడి పెట్టవలసిన అవసరం కలుగుతుంది. 9, 10 తేదులలో యత్న కార్యసిద్ధి, బంధువులవల్ల అనుకూలత, ప్రయాణ సూచనలు.

ముత్యం కథ

"తాతయ్యా కథ చెప్పవూ" అని అడిగాడు బుజ్జి. "అవును తాతయ్యా నువ్వు తప్పక కథ చెప్పాలి. ఈరోజే మా పరీక్షలయిపోయాయి." అన్నాడు బాబు. ఈ మాట విని మిగతాపిల్లలందరూ తాతయ్య చుట్టూ చేరారు కథ వినడానికి. తాతయ్య కథ మొదలుపెట్టాడు. "ఒక దేశంలో ఒక రాజుగారు వుండేవారు. ఆయనకు ఒక్కగానొక్క కుమార్తె. ఆ అమ్మాయి పేరు 'ముక్తమాల.' అంటే ముత్యాలహారమని అర్థం. రాజుగారు, తనకూతురికి ఆ పేరు ఎందుకు పెట్టారంటే, ఆ అమ్మాయి ముత్యంలాగ తెల్లగా, మెరిసిపోతూ అందంగా వుండేది." "ముత్యమంటే ఏమిటి తాతయ్యా? అని అడ్డు తగిలింది ఆ రేళ్ళ చిట్టి. ఇంతవరకు ఎప్పుడూ ముత్యం పేరు వినలేదు ఆ చిట్టితల్లి. "మీ అమ్మ చేతి వుంగరానికి వుండే, తెల్లగా, నున్నగా, గుండ్రంగా, మెరుస్తూ, అదే ముత్యం" అన్నాడు తాతయ్య. "అమ్మకు అదెలా వచ్చింది?" ప్రశ్నించాడు బుజ్జి తమ్ముడు. "ఎలాగేమిట్రా, నీ మొహం, నగల కొట్లో నాన్నగారు కొంటే వచ్చింది" అన్నాడు బాబు.

"అసలీ ముత్యాలు ఎక్కడినుండి వస్తాయి?" ఆశ్చర్యంగా అడిగింది ప్రక్కింటి ఇందిర. వెంటనే రాజు "వానచినుకులు సముద్రంలో వుండే ఆలిచిప్పలమీద పడగానే, అవి ముత్యాలవుతాయి. చేపలవాళ్ళు వాటిని పట్టితెచ్చి అమ్ముతారు" అన్నాడు. వెంటనే తాతయ్య, పెద్దగా నవ్వాడు. "నేను చెప్పింది తప్పా తాతయ్యా" అని రాజు చిక్కమొహం వేసుకొని అడిగాడు. "నా చిన్నప్పుడు నేనూ అలాగే అనుకునేవాణ్ణిరా. ఇప్పటికీ కొందరు ఛాందసులు అలాగే అనుకుంటారు. అయితే ఈరోజు రాజు కథ

భూపతిరాజు వంశీవహాల


మానేసి ముత్యం కథ చెబుతాను. అందరూ శ్రద్ధగా వినండర్రా" అని చెప్పడం మొదలెట్టాడు తాతయ్య.

"మీరందరూ ఆలిచిప్పలను చూశారుగదూ! అటువంటి ఆలిచిప్పలు రెండు అతుక్కొని, సముద్రంలో చాలా వుంటాయి. వాటిని పట్టుకొని, రెండు ఆలిచిప్పలను విడదీసిచూస్తే, వాటిమధ్య ఒక పురుగు వుంటుంది. వాటిని "ఆయిస్టర్లు" అంటారు. ఈ పురుగులే మనకు ముత్యాలను యిస్తాయి అసలు



ముత్యాలు ఎలా తయారవుతాయంటే, ఏదైనా చిన్న యిసుకరేణువుగాని, లేక చిన్న కీటకముగాని, ఈ ఆలిచిప్పల లోపలికి ప్రవేశించి, ముత్యపు పురుగుయొక్క మెత్తని శరీరానికి గుచ్చుకుంటూ వుందనుకో. అప్పుడు ముత్యపు పురుగు వెంటనే, తన శరీరమునుండి ఊరిన "నేకర్" అనే పదార్థంతో, ఆ గుచ్చుకుంటున్న వస్తువును పొరలు పొరలుగా చుట్టివేస్తూవుంటుంది. అప్పుడు ముత్యం తయారవుతుందన్నమాట. ఎన్ని ఎక్కువ పొరలుంటే, ముత్యం అంత పెదదిగా వుంటుంది కొన్ని మంచిముత్యాలు నాలుగు సంవత్సరాలపాటు కూడా పెరుగుతూవుంటాయి అసలు శ్రేష్ఠమైన ముత్యమంటే, ఏ మాత్రం వంకర లేకుండా గుండ్రంగా, పెద్దగా, చాలకాంతితో ప్రకాశిస్తూ, చాల నునుపుగా వుంటుంది. ఇటువంటివి చాల అరుదుగా దొరుకుతాయి. దొరికితే మాత్రం చాల ఖరీదు చేస్తాయి."

"ఇక ఈ ముత్యాలు, ముత్యపు పురుగుల్లోనుండి ఎలా తీస్తారో చెప్తాను, వినండి చేపలవాళ్ళు సముద్రంలోకి పడవలమీద వెళ్ళి 'ఆయిస్టర్ల'ను ఏరి తెస్తారు. ఆలిచిప్పలనుండి పురుగులను విడదీసి, శుభ్రంగా కడిగి, సముద్రపు టొడ్డున కుప్పలుగాపోసి, కొన్ని రోజులు అలాగే వుంచుతారు. అప్పుడవి మొదట కుళ్ళి, తరువాత ఎండిపోవుంటాయి. ఇక అప్పుడు వాటిలోనుండి ముత్యాలను ఏరితీస్తారు." "అయితే తాతయ్యా, ఒక్కొక్క ముత్యాన్ని పగలగొట్టి చూస్తే లోపల చిన్నపురుగుగాని, యిసుకరేణువుగాని వుంటుందా?" అని ఆశ్చ



(గతవారం తరువాయి)

5

రాబిన్‌హుడ్ జట్టు షెర్‌వుడ్‌లో ఉంటున్నకొద్దీ వాళ్ళను గురించిన చింత షెరీఫ్‌కు ఎక్కువైపోతోంది. వాళ్ళను గురించిన కథలూ కబుర్లూ పరగణా అంతా చెప్పుకుంటున్నారు. రాబిన్ హుడ్ సాహసకృత్యాలు పరగణా పొలిమేరల బయటకూడా చెప్పుకుంటున్నారు.

చిత్ర



అసలే పోతే ముద్దెం ఓడన్నట్లు పరగణా ప్రజలంటే మండిపడేవాడు షెరీఫ్. కారణం మరేం లేదు. వీళ్ళల్లో ఒక్కడూ రాబిన్‌హుడ్‌ను పట్టుకోలేకపోయాడు పైగా అతనికథలు కులాసాగా చెప్పుకున్నారు. రాబిన్ [illegible] ప్రజల కులాసా అతనికి అర్థం కాలేదు. [illegible] రోజున నాటింగ్‌[illegible]లో తన బంగళాదగ్గరికి అందర్నీ రప్పించి యిలా అన్నాడు షెరీఫ్.

"ఇదుగో — ఇంతమంది మీరున్నారు. ఇంతమందిమి మేం ఉన్నాం — ఎంతమంది ఉండి ఏం లాభం? అందరం ఆ బందిపోటు ముండని పట్టలేని పందలం! వందల మీద పందెం పెట్టానే! రెండు వందల పౌన్ల బహుమానం ప్రకటించానే! ఒక్కడు — మీలో ఒక్కడూ వాణ్ణి పట్టలేరూ? ఇంతకన్నా అవమానం ఏం కావాలి?

వాడి మాట చెబితే నుసిచేసి నేను చస్తుంటే — ఓ చెంపన మీరంతా వాడి కథలు కులాసాగా చెప్పుకుంటారూ? ఇంతకన్నా అన్యాయం మరేమైనా ఉందాంట?

అవతల మన ప్రభువు మాట ఎవరికయినా పట్టిందీ? చీమ కుట్టినట్టయినా ఉందీ? ఏ ప్రభువుకు మనం బిడ్డలమో, ఎవరి ఉప్పు మనం తింటున్నామో ఆ ప్రభువుకే మనం అన్యాయం చేస్తున్నాం. సిగ్గు... సిగ్గు."

అలా అనేసి మర్నాడు షెరీఫ్ దండిగా కొంత దండును అండగా తీసుకుని లండన్ బయులుదేరాడు. చక్రవర్తి దర్శనం చేసుకుని ఉన్న పరివారం చాలడంలేదనీ, ఆ బందిపోటును బందీచేయడానికి సమర్థులైన భటులు ఇంకా కావాలని అర్థించడానికి షెరీఫ్ ప్రయాణం కట్టాడు. అయితే తనకి చీవాట్లు తప్పవని అతనికి తెలుసు. అతను కోరిన సదుపాయాలన్నీ చక్రవర్తి ఇదివరలోనే చేశాడు.

షెరీఫ్ చెప్పిందంతా చక్రవర్తి ఆలకించాడు కొంచెం తల పంకించాడు. షెరీఫ్‌కు రాజు ఆలోచన

యేమిటో అంతుపట్టలేదు. అలా ఆలోచనలో మునిగిన రాజు తెప్పరిల్లి 'ఇంకా రాబిన్‌హుడ్‌ను పట్టుకోవాలనే కలలు కంటున్నావా? అయితే యిప్పటున్న బలగం నీకు చాలకపోయిందా? సైనికశాఖలో ఉన్న మేటివీరులందర్నీ నీ పరం చేశానే! ఇంకా ఏన్నేం చేయమంటావు? పైగా యింకా సైన్యం కావాలనిఅడుగుతావు – మొత్తానికి నత్తా కలవాడివే!

నలుగురు బందిపోటు పందల్ని పట్టుకు ప్రాణం తియ్యడానికి మా ప్రాణం తీసేస్తున్నావు. సైన్యం, బాణాలు, కత్తులు, కఠార్లు పెట్టుకుని ఏంచేస్తున్నట్లు ఇన్నాళ్లూనూ?

ఇంతకూ ఎందుకీముడత పేచీ... నీవల్ల అయితే అవునని చెప్పు! లేదా లేదని చెప్పి తప్పుకో, మా నాటింగ్‌హాం పరగణాకు సమర్థుడు, సాహసీఅయిన కొత్తషెరీఫ్‌ని నియమించుకుంటాం. ఫో... వెళ్లు ముందు. వెంటనే ఆ తుంటరి వెధవల్ని పట్టుకో-ఫో" అని సింహంలా గర్జించాడు.

షెరీఫ్ అదిరిపోయి ఆదెబ్బతో వెళ్ళినవాడు వెళ్ళినట్లు పరగణాకు తిరిగివచ్చేశాడు. అతనికి తీరని భయం కలిగింది. అవమానం భరించలేకపోయాడు. ఈ రెంటితో రాబిన్‌హుడ్ మీద కోపం మరీ ఎక్కువైపోయింది!

ఆ రాత్రంతా షెరీఫ్ సలహాదార్లతో దారి ఏమిటా అని ఆలోచించాడు. తెల్లవారేవేళ వాళ్ళకో దారి తోచింది.

"విల్లంబుల పోటీ ఏర్పాటు చేస్తే..." షెరీఫ్ ఆలోచన అంతా బావుందన్నారు. అలాంటి పోటీకి రాబిన్ తప్పక రాగలడని వాళ్ల నమ్మకం. షెరీఫ్‌తో అనుభవంగల ముసలాయన ఒకాయన ఇలా అన్నాడు: "వాడెట్లాగూ రాకుండా ఉండడుగ! దానికో పనిచేద్దాం. విల్లంబుల పోటీలో గెల్చినవాడికి బంగారు బాణం ఒకటి బహుమానం అని పరగణా అంతా చాటింపువేయించు. రెక్కలు కట్టుకుని వాల్తాడు యిక్కడ. అయితే మన్ని ఏమార్చేందుకు ఏ మారువేషమో వేసుకుంటాడనుకో. పసిపట్టి పట్టుకుంటే సరి."

అలాగే బాణాలపోటీమాట పరగణా అంతా మోగిపోయింది. పక్కనున్న లింకన్‌షైర్, డర్బీషైర్ పరగణాలకు కూడా పాకిపోయింది. ఈదెబ్బతో రాబిన్ దొరికాడనుకున్నారు జనం. అంత తేలిగ్గా దొరుకుతాడా అనుకున్నాడు షెరీఫ్. "అయితే బంగారుబాణం బహుమానం! రాక అఘోరిస్తాడా యేమిటి? వాడొస్తాడా వాడితల్లో జేజమ్మ దిగివస్తుందా?" అని సలహాదార్లు నచ్చచెప్పారు! లండన్‌లో మాడిపోయిననవ్వు మళ్లీ షెరీఫ్ మొహంమీద మొలకెత్తింది!

రాబిన్‌హుడ్ ఓరోజు పొద్దున్నే కొంతదూరం నడచిపోయి ఓ సెలయేటిఒడ్డున ఒంటరిగా దిగులుగా



రాబిన్‌బాణం అంతకుముందు గురికితగిలి నాటుకుపోయినబాణాన్ని రెండుగా చీల్చుకుపోయినాటుకుంది.

రాబిన్‌హుడ్

కూర్చున్నాడు. దిగాలు పడి దిగులుగా ఉన్న రాబిన్‌హుడ్‌తో ఓ సంతోషవార్త చెబుదామని పరగణా వెళ్ళిన 'డన్ కాస్టర్' పులి డేవిడ్ పరుగుపరుగున వచ్చాడు. కానీ అతను రాబిన్‌ని చూసి నివ్వెర పోయాడు. నీరు కారిపోయాడు. సెలయేటి అలపాటతో గొంతు కలిపి రాబిన్ ఏదో దిగులుగా కూనిరాగం తీస్తున్నాడు. డేవిడ్ చాలా అమాయకుడు. మంచివాడు. రాబిన్ జట్టులో అందరికీ అనుకూలంగా ఉంటాడు. పరగణా వెళ్ళి పరిస్థితులు కనుక్కొచ్చి చెబుతూ ఉంటాడు. నిక్కచ్చి మనిషి. అతన్ని అంతా 'డన్ కాస్టర్ పులి' అంటారు. అతను పొంగిపోతాడు.

అయితే యిప్పుడతను క్రుంగిపోయాడు! రాబిన్‌హుడ్ ఏదో దిగులుగా ఉన్నాడని అతని బాధ. ఎందుకుండాలని కూడా అతని చింత. తానో మాంఛి విషయం చెప్పాలని వచ్చాడు.

వెంటనే వెనుదిరిగి అతను లిటిల్ జాన్ దగ్గరికి పరిగెట్టుకుంటూ వచ్చేశాడు. రాబిన్ ఏదో దిగులుగా దిగాలుగా ఉన్నాడని చెప్పాడు. నాటింగ్ హాం బాణాల పోటీ మాట ఏకధాటిగా చెప్పేశాడు. లిటిల్ జాన్ ఎగిరి గంతేశాడు. 'భలే అయితే ఆ బంగారు బాణం మందే. రాబిన్ వెదురు బాణం వదిలి బంగారు బాణం మూడో నాటికి తెచ్చి మనకిస్తాడు. చూస్కో మరి దెబ్బ' అని రాబిన్ ఉన్నవైపు పరుగెత్తాడు. కాని హుషార్‌గా వచ్చిన లిటిల్ జాన్ ఉసూర్ మనాల్సి వచ్చింది. రాబిన్‌హుడ్ విచారంగా ఉండటం లిటిల్ జాన్ ఎన్నడూ చూడలేదు. విన లేదు. మరి అవిచారమెందుకో తెలిలేదు. రాబిన్ బాధగా తీస్తున్న కూనిరాగం స్పష్టంగా వినిపించడం లేదు. ఇలా అనుకుంటూ లిటిల్ జాన్ రాబిన్‌హుడ్‌కు ఎదురుగా వెళ్లాడు. సొంతమనిషి అయినా చింత ఎందుకో అడగలేకపోయాడు.

'ఏమిటి విశేషం జాన్ ఇంత పొద్దున్నే' రాబిన్‌హుడ్ అడిగాడు.

'ఆఁ-మరి విశేషమే నాయకా. ఈ సంగతి విన్నావా. మన నాటింగ్ హాం భాయీ లేడూ షెరీఫ్? ఓ పెద్ద పరగణా బాణాలపోటీ ఏర్పాటు చేశాట్ట! అలా అని పరగణా అంతా టముకూ వేయించాట్ట. ఇంతకీ అసలు విశేషం గెల్చిన వారికి బంగారు బాణం బహుమానం' అని చెప్పేశాడు లిటిల్ జాన్.

'ఇదంతా నిజమేనా' అంటూ ఆత్రంగా లేచాడు రాబిన్‌హుడ్. అంతకుముందున్న దిగులు పూర్తిగా పోయింది అతని మొహంలో!

'ఆహా' అన్నాడు లిటిల్ జాన్-'డన్ కాస్టర్ పులి డేవిడ్ తెచ్చాడీ వార్త' అన్నాడు.

'భలే వార్త! అయితే ఆ బంగారు బాణం మందే' అన్నాడు రాబిన్.

'అద్గో అదే వద్దు-కాస్త నిదానించు. ఆలోచించు. ఈ సన్నాహం మన్నిపట్టే పన్నాగం కాకూడదా కొంపతీసి!' లిటిల్ జాన్ హెచ్చరించాడు.

'అయితే కానీ-నేను భయపడను. ఈ జన్మకు నాకు బాణమే ప్రాణం. బాణాల పోటీకన్న పండగ నాకు లేదు జాన్. పుడుతూనే బాణం చేపట్టాను. ఆ బాణాలే నన్ను అడవిలో పడేసిందీ, మిమ్మల్ని నాకిచ్చిందీ కూడా. ఆ బాణాలే ప్రాణాలుగా బతుకుతున్నాను. ఇహ నా బాణానికీ ప్రాణం కూడా యిస్తాను. అప్పటికిగాని నా ఆత్మ శాంతించదు జాన్' అన్నాడు రాబిన్‌హుడ్.

ఆ మాటలకు లిటిల్ జాన్ గుండె కరిగి రెండు కన్నీటిబొట్లు రాలాయి.

'ఒక్కటి చెబుతా విను. చూస్తూ చూస్తూ పులినోట తల పెడతామా? ఉన్నపళాన బాణాల పోటీ పేరిట పగబట్టిన షెరీఫ్ దంపు పసిగట్టి పట్టుకున్నా పట్టుకోవచ్చు. అందుకని ఒపని చెయ్యి, మోసాన్ని మోసంతోనే జయించాలి ఈమోసం మనకే మోసం! మీ వంతే సి వేషం, భాషా మార్చి వాళ్ళ నేమార్చి పని సాధించుకురా నాయకా. నామాట విను' అని బతిమిలాడాడు లిటిల్ జాన్.

"మంచి సలహా చెప్పావ్ జాన్. శూరులైన వాళ్ళు నాలుక్కాలాల పాటు బతకాలంటే తగిన జాగ్రత్త కూడా అవసరం. నువ్వన్నది నిజం నిజం నగే — మన ఆకుపచ్చ నేట గస్తుకుమార్చేసి కొందరం బిచ్చగాళ్ల వేషం, మరికొందరం కటిక వేషం వేద్దాం. మీలో కొందరు రైతు వేషాలు వెయ్యండి. రాత్రి వచ్చిన

(క్లాసులో ఇన్‌స్పెక్షన్ జరుగుతున్న సమయంలో)

ఇన్‌స్పెక్టర్ : ఏమండీ మేష్టారూ సోషల్‌లో ఏదైన ప్రశ్న వేయండి.

మేష్టార్ : ఒరే సింహాచలం ఆంధ్రప్రదేష్‌లో ఒక ప్రముఖ పుణ్యక్షేత్రమును పేర్కొనుము అని వెంటనే ప్రశ్న వేసెను.

విద్యార్థి : "సింహాచలం" అని వెంటనే జవాబిచ్చాడు.

కేశవకుర్తి, సూర్యప్రకాశరావు.
విశాఖ.

బిచ్చగాడికి మంచిబట్టలు కట్టకొట్టి పాత బట్టలు తీసుకున్నాంగా. నేను ఆ వేషం బనాయిస్తా గడ్డం అడ్డం తీసేస్తా. మీసం గీయించి ఎడం కంటికి గంత కట్టుకుంటా. దాంతో షెరీఫ్ రెండు కళ్ళకూ గంత కట్టినట్లే!

అయితే ఒక్కటి. మీరంతా యుద్ధానికి సిద్ధంగా జనంలో కలిసి పోవాలి. మధ్యలో ఏమన్నా జరుగుతే రంగంలోకి దూకాలి. జాగ్రత్త'...అన్నాడు రాబిన్.

ఆ నాటికి మూడో నాటికి నాటింగ్‌హాంనాటి కిల్లా రాజధానిలా తయారైంది. ఆ రోజు భారీ పరగణా పోటీ. పరగణా చుట్టపట్లనించి పరుగెత్తుకొచ్చారు జనం వేలం వెర్రిగా. నాటింగ్‌హాం ఊరిబయట చదును చేసిన పచ్చికబయలు నిండా మహాజనం గుమిగూడారు చుట్టూ జనాన్ని అదుపుచేసేందుకు దిమ్మలు పాతి ఇనపకంచెలు కట్టారు. పెద్ద పెద్ద 'బేరన్'లుకూడా వచ్చారు. బేరన్లంటే పెద్ద భూస్వాములన్నమాట! వీళ్లకి ప్రత్యేకంగా కుర్చీలువేశారు. బహుమతి అయిన బంగారు బాణం షెరీఫ్‌కి ఎదురుగా బల్లమీద నిలబెట్టారు. అది వేసవి యెండకు మరింత ధగధగ మెరుస్తోంది. పోటీకి వచ్చిన వాళ్లంతా వేసేచోట విడిగా ఉన్నారు. వాళ్లల్లో దాగిఉన్నాడు బిచ్చగాడిరూపంలో రాబిన్‌హుడ్. వీళ్ళంతా ఓవందమంది ఉన్నారు.

బాణం వదిలేచోటునించి పెట్టిన గురి రెండు ఫర్లాంగులుంటుంది. ఓ గుండనిబల్ల చెక్క ఏటవాలుగా ఎదురుగా అక్కడపెట్టారు. సరిగ్గా ఆబల్లకు నడిమధ్యన ఒక చుక్క ఉంది. ఎవరైతే ఆచుక్కమీద తగిలేట్టు సరిగ్గా కొడతారో వాళ్ళది ఆ బంగారు బాణం!

చాలామంది వచ్చి బాణాలు వదిలారు. జనం అంతా భలే జోరుగా ఈలువేసి ఉషార్ చేస్తున్నారు. ఎందరెందరో వచ్చి బాణాలతోపాటు ఆశలుకూడా వదులుకుని దిగాలుపడి జారుకున్నారు.

ఈ వీరులందరినీ షెరీఫ్ రెండు వందల కళ్లతో కనిపెడుతున్నాడు. ఓ వందమంది షెరీఫ్ మనుషులు రాబిన్ కనిపిస్తాడేమోనని కళ్ళేసి ఉంచారు. కాని వీళ్ళను అన్ని కళ్ళతోపాటు, అన్ని తలకాయలు కత్తులూ, కటార్లూకూడా తెలివిగా కనిపెట్టి ఉన్నసంగతి వాళ్ళకు తెలీదు.

వదిలే బాణాలు కొన్ని గాలికి, కొన్ని ధూళికి మొత్తంమీద ఎగతాళికి పోతున్నాయి. కాని మధ్యలో ఓ బాణం ఫటాల్‌మని దూసుకుపోయి గురికి తగిలింది. తగిలి అలా నిలిచిపోయింది. షెరీఫ్ మనుషులు గబగబా పరుగెత్తుకొచ్చి ఆ కొట్టిన వీరుణ్ణి నఖశిఖ పర్యంతం తనిఖీ చేశారు. అతను డెర్బీషైర్‌నించి వచ్చిన ఆసామీ! అతను రాబిన్ హుడ్ కాదు. బాణం గురికి తగలగానే జనం అంతా గోలగా కోలాహలంచేశారు. షెరీఫ్ కంతా తెలుసు. రాబిన్ రాలేదని గ్రహించాడు ఆబంగారుబాణంఅతనికేయివ్వబోయాడు కాని ఆ కల్లోలంలోంచి ఓ సింహగర్జన వినిపించింది. ఏడడుగుల పొడుగున్న ఒక రైతు 'ఆగండి' అని గర్జించాడు. అతను వేషంలోఉన్న లిటిల్ జాన్! అంతా ఆశ్చర్యపోయి అతని వంక చూశారు. అతను రెండడుగులు ముందుకు వేసి—'ఇంకా పదిమంది వీరులున్నారు. వాళ్లంతా కొట్టినతర్వాత గెలుపెవరిదో చూడాలి. ఈ కొట్టిన వీరుడికన్నా కూడా బాగా కొట్టేవాడు రావచ్చు' అన్నాడు ఇంతలో షెరీఫ్ ఓ గమ్మత్తు చేశాడు. రాబిన్‌ని పట్టాలనే కసి కొద్దీ బంగారం బాణం బహుమానం పెట్టాడేగాని నిజంగా బయటవాడెవడో గెలవడం షెరీఫ్‌కి యిష్టం లేదు. పోటీకివచ్చినవాళ్ళలో రాబిన్ వచ్చిన జాడ లేకపోగా పైగా యీ దండగకూడా ఎందుకనిపించింది. అందుకే తనకు కావలసినవాడూ, విలువిద్యలో మేటీఅయిన డెర్బీషైర్ ఆసామీని కూడా పోటీ వీరుల్లో రహస్యంగా ఉంచాడు. ఇంతకూ ఒప్పందం మరేంలేదు. ఇతను గురిపెట్టి గెల్చిన బాణం తిరిగి మెల్లిగా షెరీఫ్‌కి చాటుగా యిచ్చుకోడం! ఆ ఒప్పందంమీద అతనూ పోటీకి వచ్చాడు. ఇప్పుడు గురికితగిలిన బాణం అతనిదే! తతిమ్మావాళ్ళను కూడా కానివ్వండి' అని షెరీఫ్‌ను హెచ్చరించాడు.

ఆ మాట రైటంటే రైటన్నారంతా.



దారితప్పిన తమ్ముల
మేలు కోరి సర్వస్వం
ధారపోసిన త్యాగశీలి
- రత్నం -

రాబిన్ హుడ్

కొన్ని బాణాలు గాలికి పోయాయి. అయితే చిట్టచివరకి చింపిరిగుడ్డలతో ఉన్న ఒకబిచ్చగాడు వచ్చాడు. వాడు ఎడంకంటికి గంత కట్టుకున్నాడు. వాణ్ణిచూసి జనం అంతా ఎద్దేవాగా అల్లరి చేశారు. కొందరు 'ఏ పుట్టలో ఏపాముందో ఎంచెబుతాం' అన్నట్లు చూస్తున్నారు.

ఈ బిచ్చగాడు తన ఎత్తువిల్లంబునీ ఠీవిగా పట్టుకుని ఎక్కుపెట్టాడు. కుడికంటి కొనలోంచి నిటారుగా గురిపెట్టి సూటిగా చూశాడు. అంబును గురిచేశాడు. అంతా అతని తీరుకు ఆశ్చర్యపోయారు. ఇతనో కొత్తతరహాగా ఉన్నాడు. ఇంతలో ఫణాల్‌మని మోగి జుయ్యియ్‌మని దూసుకుపోయింది బాణం. మరుక్షణంలో అంతకుముందు గురికితగిలి నాటుకుపోయిన అంబును రెండుగా ఫణాల్‌మని చీల్చి సరిగ్గా మధ్యలో గుచ్చుకుపోయింది!! ఒక్కుమ్మడిగా పెద్దపెట్టున చప్పట్లు జయజయ ధ్వానాలు దుమ్ముతో పాటు రేగిపోయాయి. జనం అంతా బిచ్చగాణ్ణి పైకెత్తేశారు. హుషార్ చేశారు. జోహార్ చేశారు. జనంలో ఉన్న రాబిన్‌హుడ్ మనుషులు వెయ్యికళ్లతో వాళ్ల జాగ్రత్తలో వాళ్లున్నారు. షెరీఫ్ మనుషులు నిఘాబట్టి చూశారు. తనిఖీ చేశారు. షెరీఫ్‌కూడా అనుమానం తగల్లేదు. అయితే అంత నేర్పు పరగణా మొత్తం మీద లేదే-ఈ బిచ్చగాడికెట్లా వచ్చిందా అనుకున్నాడు. ఆమాటే అడిగాడు.

"మట్టిలో ఉన్నా, మాణిక్యం

మాణిక్యం గాకుంటదా? ఆదాకీ హోదాకీ బీదైనా, బీదా బిక్కీ గురిలో గుణంలో బరితవ్వరు దొర య్యా" అన్నాడు రాబిన్ హుడ్!

ఆ మాటకు అక్కడ చేరిన బీదలు, బిచ్చగాళ్లు సంబరంగా చప్పట్లు కొట్టారు.

ఇంతా చేసినహంగామా, పెట్టిన ఖర్చూ మట్టిపాలై పోయిందని దిగాలు పడ్డాడు షెరీఫ్. మాట ప్రకారం బంగారు బాణం రాబిన్ చేతిలో పెట్టాడు. ఆ సమయంలో మహాజన మంతా ఒక్క పెట్టున ఝుంఝు మాయమానంగా సంబరం చేశారు. దుమ్ము రేపేశారు.

పెద్ద వానకురిసి వెలిసినట్లు ఈ సందడిఅంతా అయ్యేటప్పటికి సాయంకాలం అయింది. జనంఅంతా ఒక్కొక్కళ్లూ వెళ్ళిపోతున్నారు. ఆజనంలోంచి ఎవరో ఓ యిరవై యేళ్ల అమ్మాయి రాబిన్ వైపు వచ్చింది. ఆమె రాగానే రాబిన్ చేతిలో అపరంజిబాణం వెలవెల బోయింది. ఆ అమ్మాయి రాబిన్ కళ్లలోకి సూటిగా చూసింది. ఆమె మొహం జాలిగా ఉంది. ఆమె అందంగా ఉన్నా బాధగా ఉంది. అలాగే చూసింది. ఆమెనుచూడ గానే రాబిన్ కూడా అలాగే అయి పోయాడు. వాళ్లిద్దరూ కళ్లతోనే ఏమిటో అనుకున్నారు. నోటితో అనుకోబోయారు. సాటివాళ్ళక్కడే ఉన్నారు. వీలుకాకపోయింది. అంతా ఒక్క క్షణంలో జరిగింది. ఆ అమ్మాయి దూరమైంది.

రాబిన్ హుడ్ తన వాళ్లతో చీకటివేళకి అడవిలో గూటికిచేరాడు. ఆచీకట్లో రాబిన్ హుడ్ మొహం ఎవరికీ కనపడలేదు. కాని అంతకు ముందు ఇదంతా చూసిన లిటిల్ జాన్ గుండెలోనూ ఏదో చీకటి కమ్ము కుంది.

ఆరాత్రి అంతా సంబరాలు చేసుకున్నారు. కాని రాబిన్ అదోలా ఉన్నాడు. ఫయర్ టక్ వేడి వేడి మాంసం వండి పెట్టాడు. పుల్ల సారాయిఎక్కించారంతా. దట్టంగా ఉన్న అడవి పొదల్లో దిట్టంగా పడు కున్నారు. దిట్టంగా నిద్దరపోయారు.

(ఇంకా వుంది)

ముత్యం కథ

(39-వ పేజీ తరువాయి)

ర్యంగా ప్రశ్నించాడు బాబు. "ఆ. తప్పక ఏదో ఒకటి వుంటుందిరా. మీకు ఇంకొక తమాషా చెప్తాను, వినండి. పూర్వకాలం చైనా వారు ముత్యపు బుద్ధుడిబొమ్మలు తయారు చేసి అమ్మేవారట. ఎలా చేసే వారంటే, మొదట ఏదైనా తేలిక లోహంతో చిన్నచిన్న బుద్ధుడి బొమ్మలు చేసేవారు, తరువా ఆ యిస్టర్లనుపట్టుకొని, ఆలిచిప్పలను కొద్దిగా తెరచి ఆ బొమ్మలను లోప లికి నెట్టి మళ్ళీ సముద్రంలోకి పడేసే వారు. ఆ బొమ్మలు, ముత్యపు పురుగు మెత్తటి దేహానికి గుచ్చుకో గానే, అది 'నేకర్'ను ఆ బొమ్మ చుట్టూ పొరలుగా చుట్టుతుంది కొన్ని నెలలయినతరువాత, ఈ ఆయిస్టర్లను మళ్లీ పట్టుకొని, ఆ బొమ్మలను పైకితీస్తే, అవి చక్కగా ముత్యపు బొమ్మల్లాగా వుంటాయి. ఇప్పుడు జపానువారు, దాదాపు అదే పద్ధతిలో ముత్యాలను తయారుజేస్తు న్నారు. ప్రతి ఆయిస్టర్ లోపలికి యిసుకగాని, యింకేదైనాగాని, వెళ్లేనే ముత్యం తయారవుతుంది. లేకపోతే అవదు. అందుకని జపాను వారేమి చేస్తున్నారంటే, ఆయిస్ట ర్లను చాలా పట్టుకొని, సముద్రపు టొడ్డున నిర్మించిన పరిశోధనాలయా లలో, ప్రతి ఆయిస్టర్‌కు, చిన్నఆప రేషన్ చేసి, లోపలికి ఏదైనా చిన్న వస్తువును పంపిస్తున్నారు. తరువాత వాటిని, సముద్రంలోకి వదలివేస్తారు. కొన్ని సంవత్సరాలయినతరువాత, మళ్లీ వాటిని పట్టుకున్నప్పుడు, ప్రతి ఆయిస్టర్‌లోను ముత్యాలు దొరుకు తాయి. ఇదర్రా ముత్యాలకథ" అని ముగించాడు తాతయ్య. "భలేగా వుంది తాతయ్యా, ముత్యం కథ" అన్నారు అందరూ. ★

★ అన్వేషణ ★

(30-వ పేజీ తరువాయి)

తొంగిచూసి లక్ష్మితో పరిచయం కల్పించుకుని 'శివరాం మహోపకారి' అని పొగిడి ఏం కావలసి వచ్చినా కబురంపితే చేస్తామని వాగ్దానమిచ్చారు. పొరుగింటి అమ్మలక్కలు, లక్ష్మిని పలకరించి, వచ్చినవార్త తెలుసుకొని, శివరాం యింటికి ఒంటరిగా ఉన్నప్పుడు ఎవరెవరో వస్తారని, అందులో ఆడవాళ్లుకూడా ఉంటారంటూ వ్యంగ్యంగా మాట్లాడారు. పొరుగింటి మనిషి, లక్ష్మితో స్నేహంచేసుకుని, తీరుబడి సమయంలో శివరాం లేనప్పుడు ఆమెతో గడుపుతూ శివరాం వేసిన చిత్రాలు దొంగతనంగా చూసి. ప్రక్క మేడల ధనికుల స్త్రీలు, లక్ష్మిని ఒకసారి పలకరించి వెళ్ళిపోయారు. శివరాం లేనప్పుడు దీక్షితులు అతని పుస్తకాలు, చిత్రాలు చూస్తూ, పల్లకిలితో ఆడుకుంటూ గోపితో పరిసరాలగురించి కబుర్లు చెబుతూ, భార్యతో పరియాచకాలాడుతూ కాలం గడిపేవాడు.

ఒకరోజు ప్రొద్దున్న పదిగంటలకు శివరాం కోర్టుకు వెళ్లడానికి సిద్ధమయ్యాడు. లక్ష్మికి ప్రసవవేదన కలుగుతోందని దీక్షితులు చెప్పాడు. అంతకుముందే తనకు తెలిసిన డాక్టరుకు చెప్పి ఉంచిన శివరాం తక్షణం ఆమెను ఆస్పత్రిలో చేర్పించాడు. గోపి, జనార్దనం రంగమ్మ, లక్ష్మికోసం కార్యాలు చూస్తామంటూ ముందుకు వచ్చారు. మూడురోజులు గడిచినా లక్ష్మి ప్రసవించలేదు. ఆస్పత్రిలో డాక్టరుగారు అనుమానించి ఆమెకు పూర్తిగా నెలలు నిండలేదని ఇంటిదగ్గర విశ్రాంతి తీసుకోమని పంపించేశాడు

డాక్టరు పరీక్షచూసి లక్ష్మి ఆశ్చర్యపోయింది. మూడు తొమ్మిది నెలలు గర్భమౌతుందేమో అని భయపడింది. చూద్దామని ఆశించేపాప దూరమై పోతున్నదేమిటంటూ దీక్షితులు భార్యను హేళనచేశాడు.

రెండురోజులు గడిచాక లక్ష్మి కంగారు పడుతూ చెప్పింది భర్త చెవిలో ఏదో రహస్యం. దీక్షితులు శివరాం చెవిలో ఊదాడు. గోపిని క్రిందకు పంపి రంగమ్మను కబురుచేశాడు శివరాం. రంగమ్మ, పోచమ్మ వెంకటమ్మ ఇంట్లోకి ఒక్క పరుగున వచ్చి పడ్డారు. శివరాం కారువేసుకొని డాక్టరు దగ్గరకు పరుగెత్తాడు. దీక్షితులు ముందు గదిలో కాలుకాలిన పిల్లిలా తిరిగాడు. కల్లపిల్లి కాలు విరిగినట్లు గంతుతూ కంగారుగా నడయాడింది. గోపి చోద్యంగా విచిత్రం చూస్తూ కూర్చున్నాడు.

లోపలి గదిలోంచి 'కేర్'మని ఏడ్పు వినిపించింది. దీక్షితులు కంగారు వదనంలో నవ్వులు వెలిశాయి. రంగమ్మ బయటికివచ్చి తక్షణం క్రింది దుకాణంలో కర్పూరం తెమ్మంది. శివరాం డాక్టరును వెంటవేసుకు వచ్చేటప్పటికి లక్ష్మి సన్నగా చిక్కిపోయి కందగడ్డలాంటి పసిపాపను ప్రక్కనుపెట్టుకొని మంచంమీద ఒరిగి కనిపించింది.

డాక్టరువచ్చి లక్ష్మి ఆరోగ్యం పరీక్షించాడు. అంతా సాఫీగానే జరిగిందని మందు పంపిస్తానన్నాడు. గోపీమందు తేవడానికి డాక్టరువెంట వెళ్ళాడు.

దీక్షితులు నవ్వుతూ లక్ష్మిమంచం దగ్గరికి వెళ్లి నిలుచున్నాడు.


'మీరే నగ్గారు!' నవ్వింది లక్ష్మి.

తన ప్రతిబింబాన్ని చూసుకొని దీక్షితులు మురిసిపోయాడు.

'ఇంక అద్దం అక్కర్లేదు. మీకు' నవ్వింది లక్ష్మి.

'ఆడపిల్ల పుట్టేదాకా నేను వాడుకునే అద్దం నీకు బహుమతినిస్తాలే!'

మేనమామ పేరు పెడతానన్నాడు దీక్షితులు. శివరాం ఒప్పుకోలేదు. చనిపోయిన బ్రహ్మయ్యగారే మమతలు మరచిపోలేక తన యింట్లో జన్మించారన్నాడు శివరాం.



చిత్రం: వి. నాగరాజు, అనంతరాజుపేట.

పురిటిరోజులు గడిచాక శిశువుతో యింట్లో ప్రతీవ్యక్తి ఆడుకోటం మొదలెట్టాడు. పల్లపిల్లి పాపదగ్గరకు చేరి 'మ్యావ్ మ్యావ్' మంటూ సంగీతం వినిపించేది. లక్ష్మి జోలపాట పాడేది మాతృమూర్తిగా మారి. దీక్షితులు పితృప్రేమతో పాపను చూసి కూనిరాగాలు తీసేవాడు. గోపి పాపను ఎత్తుకొని ముద్దులు కురిపిస్తూ త్రిప్పేవాడు. శివరాం గంభీరంగా సరదాగా అంతర్గతమైన ఆనంద భావాలతో పాపను చూసేవాడు.

బారసాల ఘనంగా జరిపించేరు శివరాం. దీక్షితులు తల్లిదండ్రులు కోడలు సుఖంగా పురుడు పోసుకుందని విని ఆనందించేరు. నెల రోజులు గడవగానే దీక్షితులు భార్యను తీసికొని పయనం కట్టాడు. అన్నగారి దగ్గర యింకా కొంతకాలం ఉండాలనుకున్నా భర్తమాట కాదనడం యిష్టంలేక లక్ష్మి పయనమయింది. రెండునెలలు ఒక కుటుంబంతో కలకలలాడిన యిల్లు మళ్ళీ శివరాంకు పాడుపడిన గృహంలా కనిపించింది. దీక్షితులు, లక్ష్మి, అన్యోన్యానురాగం చూసి, తన జీవితం కూడా తిప్పకుండా మార్చుకుని, ఒక కుటుంబం ఏర్పరచుకోవాలని అభిలాష పడ్డాడు శివరాం.

శివరాం ఆదేశానుసారం అంకయ్య తన యింట్లో రాబోయే ఎన్నికల కార్యక్రమం నిర్దుష్టంగా నిర్ణయించడానికి ప్రముఖ కార్మిక నాయకుల సమావేశం ఏర్పాటు చేశాడు. ఎన్నికలలో సహాయపడగలిగిన ఉత్సాహవంతులైన కార్మికులను కూడా ఆహ్వానించాడు అంకయ్య. సమావేశంలో పాల్గొనడానికి శివరాం కారులో ఆజంజాహి రోడ్డులోని అంకయ్యయింటి ముందు దిగాడు.

ఉభయనగరాల వివిధ ప్రాంతాలలో, ముఖ్యంగా కార్మికులు ఎక్కువగా ఉన్న చోట్ల, తమకు సన్నిహితులైన వారిని ఎన్నికలలో నిలబెట్టి శాసనసభలో తమ ప్రాతినిధ్యం సంపాదించుకోవాలని ఉపోద్ఘాతం ఇచ్చాడు అంకయ్య. ఎన్నికల సమయంలో ప్రజల మనస్తత్వాలు పరిశీలిస్తూ ఓట్లు సంపాదన రీతుల్లోని కౌశల్యం విప్పి చెప్పాడు శివరాం. ఏ ప్రాంతంలో ఎవరు సహాయం చెయ్యవలసినది నిర్ణయించుకున్నారు. ఎన్నికలకు ముఖ్యమయిన ధనసంపాదన ఏర్పాట్లు తర్వాత చర్చించుదామని సమావేశం వాయిదా వేశారు.

దినమంతా కోర్టులో కేసు వాదనలో శివరాం అలసిపోయాడు. సాయంత్రం ఎన్నికల విషయాల చర్చతో మెదడు వేడెక్కిపోయింది. కారు నడుస్తూంటే కాచిగుడా రైల్వేస్టేషనుముందు కొండమీద కోవెల చాలా సందడిగా కనిపించింది. మనసు మార్పుకు దైవచింతన సహకరించగలదని కారు ఆపించేరు శివరాం.

కోవెలమెట్లవద్ద భిక్షువులు తమ చిప్పలు డబ్బాలు సత్తుగిన్నెలు తెరుచుకు కూర్చున్నారు దైవభక్తులు రాల్చే పైసలకోసం. మెట్లు ఎక్కి ఆలయం సమీపం చేరాడు. గుడిముందు గచ్చుప్రాంగణంలో స్త్రీ పురుషులు గుంపులు గుంపులుగా నిల్చున్నారు.

శివరాం గుడికి ప్రదక్షిణం చేసి, జన సమ్మర్దంలో నిలబడి, కొబ్బరికాయ, దక్షిణ పూజారికి చెల్లించి యిచ్చిన ప్రసాదం, పువ్వు తీర్థం అందుకున్నాడు. జేగురురంగు స్వరూపంలో ఆంజనేయస్వామి విగ్రహంతోక ఆడిస్తూ చేతులు జోడించి రామధ్యానం చేస్తూన్నట్లు ప్రశాంతగంభీరాకారంలో ఉంది. కోవెలలోని ఆ ప్రశాంత వాతావరణం, దైవస్మరణ, శివరాంకు కొంచెం మనశ్శాంతి కలిగించింది.

ఇచ్చిన కొబ్బరి చెక్క ప్రసాదం కొరుకుతూ కోవెలలోని దేవుడి లక్షణాలు తనలో వ్యాపించినట్లు కూర్చున్నాడు శివరాం. ప్రక్కనే తిన్నెమీద కాలు వేసుకుని, కాషాయాంబరాలు ధరించి నిమీలిత నేత్రుడై, ముండిత శిరస్కుడై ఆజానుబాహు డొకడు కూర్చున్నాడు. తిన్నెమీద నిలబడి రావిచెట్టు ఆకాశంలోకి కొమ్మలు వ్యాపించుకుని ఒంటికాలుమీదనుంచుని చేతులు పైకెత్తి తపస్సుచేస్తున్న మునీశ్వరుడిలా వుంది. ఆ చెట్టుకు ఆ కాషాయ వస్త్రధారిణికి సమానమైన పోలిక లున్నాయనుకున్నాడు శివరాం.

తినివేసిన కొబ్బరిచిప్ప పారేయ్యాలని లేచాడు శివరాం. రావిచెట్టువైపు నడిచాడు. ఆ కాషాయవస్త్రధారి ముఖం పరిచయమున్నట్టే కనిపించింది. తేరిపార చూశాడు శివరాం.

'చక్రవర్తీ!' ఆశ్చర్యంగా నోరావలించాడు శివరాం. నిమీలిత నేత్రుడైన చక్రవర్తి ప్రశాంతంగా శివరాంవైపు చూశాడు.

'ఓ! లాయరు శివరాంగారా?...ప్రాపంచిక కార్యక్రమాలలో మునిగితేలే ప్రజానాయకుడికి, లాయరుకు, కోవెలలోకి వచ్చే తీరుబడి ఎలా కలిగిందో?' మామూలు ధోరణిలో నవ్వాడు చక్రవర్తి.

'ఏమిటీస్థితి?' శివరాం నవ్వు ఆపుకోలేకపోయాడు.

'దశావతారాల తర్వాత దైవానికి సన్నిహితమైన పదకొండవ అవతారం యిది... సన్యాసి అవతారం...అన్నీ త్యజిస్తే నే దైవానికి దగ్గరవుతాం... మారిపోయాను మిత్రమా...పూర్తిగా మారిపోయాను... నవ్వుతూరాలనేవాడిని...కాని నేనే మారాలని గుర్తించుకున్నా' చివరికి మందస్మితం చేశాడు చక్రవర్తి గంభీరంగా.

'ఎందుకు మారిపోయావు?' కొంటెగా ప్రశ్నించాడు శివరాం.

'నిజం చెప్పెయ్యనా?'

'ఊఁ'

'నన్ను ప్రేమించిన ప్రేయసి ఇంకొకరితో లేచిపోయింది!' పకపక నవ్వేడు చక్రవర్తి.

కాషాయవస్త్రధారి విచిత్రంగా పకపక నవ్వడం కోవెలలోని భక్తులకు వింత గొలిపింది. అది గుర్తించాడు శివరాం.

'బయటికి పోదాం!


చక్రవర్తి పాంకోళ్లు తొడుక్కుని లేచాడు, మెల్లిగా నడిచేరు. గన్నేరుచెట్టు దాటి ప్రక్కకు మళ్ళి కొండమీదఒక వారగా కూర్చున్నారు శివరాం, చక్రవర్తి కాస్సేపు.

'అయితే మరో ప్రేయసిని వెతుక్కోడానికి శనివారం వాడుకచ్చే యీ స్త్రీల గుంపులోకి సన్యాసిలా దూరావా?' శివరాం హేళనచేశాడు సంభాషణ కలుపుతూ.

'లేదు మిత్రమా...అది అంతా వేళాకోళం...ఒకను నాకు ఆంజనేయ ప్రసన్న మంత్రం బోధించాడు...జీవితాంతంవరకు యింక అస్ఖలిత బ్రహ్మచారిలా వుండాలని తీర్మానించుకున్నాను...మన వేషం... ఆఫీసులో గుమాస్తా...బయట సన్యాసి... అంతే'

'మంబాబుగారువేరీ?' రాజారావును గురించి ప్రశ్నించాడు శివరాం. అప్పటే అతన్ని చూసి రెండునెలలు గడిచిపోయిందనుకున్నాడు.

(ఇంకావుంది)





భామాభిరామాయణం

విజయా కౌండిన్య


"ఏనుకెల్లు కడ్తాంగాని శంకరానికి పోటు కంటావా" అని మనకో సామెత వుంది. ఈసుకొద్దీ ఇతరుల్నీ, పొరుగక్కనీ చూసి, అంతూపొంతూ లేని అనుకరణలూ అర్థం పర్థం లేని సరదాలూ ఆడవాళ్లకి పుట్టడం సహజం. ఆ సరదాల్ని తీర్చలేక బస్తీల్లోనూ, మహానగరాల్లోనూ వుండే క్రింది తరగతి, ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాలకి చెందిన మగవాళ్లు పడే యాతన ఇంతా అంతా కాదు.

అయితే, బస్తీల్లోనూ మహానగరాల్లోనూ ఉంటున్నవారికి ఆడవాళ్లకైనా, మగవారికైనా సినిమాలు, నాటకాలూ, భరతనాట్యాలూ, పాటకచేరీలు లేక ఎగ్జిబిషనులూ వంటివి చూడాలని సరదా పుట్టడం అతి సామాన్యం, బహు సహజం. కానీ, ఆ సరదాలు మాత్రం నాగాలేకుండా ప్రతి నిత్యం తీరాలంటే క్రింది తరగతి, మధ్యతరగతి మగవాళ్లెంత బాధపడాల్సి వుంటుందో?!

అతి సహజమైన అలాంటి సరదాలూ, కోరికలూ తీరాలంటేనే కష్టమనుకుంటే మహానగరాల్లో వుంటున్న మధ్యతరగతి మనుషుల్లో కొందరికి ఇంకా చిత్రాతిచిత్రమైన కోరికలూ, సరదాలూ పుట్టుకొస్తూవుంటాయి. అవి ఎలాంటివంటే—

కొందరు ఆడవాళ్ళకి ఎప్పుడు చూసినా ఏదో ఒకటి తింటూండడం సరదా. ఈరకంవాళ్ళకి సాధారణంగా ఇంట్లో చేసుకున్నవేవీ తినడానికి పనికిరావు బజార్లో కొనుక్కు తినాల్సిందే. ఇంట్లో చేసుకున్న వాటితోపాటు బజార్నుంచి కొనుక్కు తెచ్చుకుని తినకపోతే వాళ్ళకి ఆరోజు నిద్ర పట్టదు. పరికదా జీవితమంతా ఏదో వెలితి పడ్డట్టుగా మతిపోయి ఉంటారు. అలాంటి వాళ్ళ చేతిలో డబ్బు గనక ఉంటే దాచి దాని చేత బజారునుంచి ఫలహారాలు తెప్పించుకోడం, వీధిని పోయే ప్రతీ పళ్ళగంపనీ, ప్రతీ తినుబండి వస్తువునీ పిలిచి కొంటూండడం అలవాటు. చేతిలో డబ్బు లేకపోయినా, ఆజ్ఞలు పెట్టే పెద్దదిక్కు లేకపోతే ఇంట్లో వున్న పప్పూ బియ్యం అమ్మేసో, లేక పప్పూ బియ్యం వగైరా వెచ్చాలకని మగవాడిచ్చిన డబ్బుని ఆ విధంగా ఖర్చు పెట్టేసో అన్నీ కొనుక్కు తింటూ, ఆవిధంగా ఆ సరదా తీర్చుకుంటూ వుంటారు. ఇదికని పెట్టి మగవాడు కేకలేస్తే 'మీకు భార్యనే కదా, ఆపాటి రూపాయో, అర్ధో ఖర్చుపెట్టుకుండికికూడా హక్కు లేదా! రూపాయి డబ్బులకికూడా తగనా?' అంటూ కల్లబొల్లి దుఃఖంతో ఎదురు జవాబు చెప్తావుంటారు.

నిజానికి ఒక రూపాయో, అర్ధో కోసం ఏ మగవాడూ కూడా భార్యని అజ్ఞాయిషీ చెయ్యనే చెయ్యడు. కాని అలా ఖర్చు పెట్టే రూపాయలూ, అర్ధలూ, మొత్తంగా నెలనాటికి ఎంతవుతుందీ? అన్నదే ఆలోచించరు ఆ తరగతి ఆడవాళ్లు. తీరా మగవాడే కనక కాస్త అధికారంతో గద్దించి అడిగితే, ఇరుగూ పొరుగూ ఇంటోవాళ్లు, వూళ్లో వాళ్ళూ అందరూ విశేషంగా కేకలూ, రాగాలూ, ఆపైని అందరూ మగవాడినే తప్పుబట్టి విమర్శించేంత రాద్ధాంతాలు జరుగుతాయి. అంతేకాని మగవాడి రాబడెంత, నెలసరి ఖర్చులెంత, అవనీ పోను మిగిలెంత, తరిగెంత, అన్న దృష్టితో అవన్నీ పరిశీలించుకున్న తరువాతే కదా సరదాలు తీర్చుకోడం, అనే రీతిలో ఆ తరహా ఆడవాళ్ళు ఆలోచించరు. పరికదా వూళ్లో వాళ్ళుకూడా ఆ రీతిగా చెయ్యమని సలహాలిస్తారు. మిగిలి అలాంటి ఆడవాళ్లనే వెనకేసుకొచ్చి అందరూ మగవాడినే విమర్శిస్తారు.



కొందరికి ఇంకోరకం సరదా వుంటుంది అదేమిటంటే, ఎప్పుడు చూసినా గొప్పకోసం మెప్పూ మెహర్బానీ కోసం వూళ్ళో వాళ్ళకి ఏదో ఒకటి వుట్టి చెబుతూండడం. ఈ రకంవాళ్ళకి పిండి వంటలు చేసుకోడానికి పండుగపబ్బాలే రానక్కర్లేదు.

‘ముందు వేపు మునగచెట్టు పూచింది, వెనక వేపు పొగచెట్టు కాచింది, పిట్టమీద పిచ్చుక వాలింది, పిల్లిపిల్ల ఈనింది’ అంటూ ఏ చిన్న సాకు దొరికినా చాలు, ఇంట్లో పిండివంటలూ ఫలహారాలూ తయారుచేసి, పొరుగువాళ్ళకి పొట్లాలు చుట్టాలకి కావిడలూ, దాసీవాళ్ళకి దాక్షిణ్యం, వచ్చేపోయే వాళ్ళకి వాయనం అని పేరుపేరునా పంచిపెడుతూ, తిన్నంత తిని, ఆ పైని తిన్నంత మిగలగా దారిపోయే బిచ్చగాళ్లకి ధర్మానికి వదిలేస్తూండడం ఒకరకమైన సరదా, ఆనందమూ. అలా చెయ్యకపోతే వాళ్ళకి తోచనే తోచదు.

కానీ అంతతో వూరుకుంటారా? పక్కింటి పిన్నిగారూ, ఎదురింటి అక్కగారూ, వెనకింటి వదినగారూ అందరూ కలసి ప్రోగ్రాం వేసుకొన్న సినిమాకి తనూ వెళ్తానని చెప్పి, చిల్లరనోట్లు లేకపోతే పెద్దనోటే పట్టుకుని వెళ్లి తిరిగి వచ్చాక అంతా ఖర్చయిపోయిందని చెప్పి అర్ధో, పావలానో చిల్లర తిరిగిస్తారు.

ఎలా ఖర్చయిందని వివరం అడక్కుండా వూరుకోవటం కష్టంకదా! అడిగితే చెప్పే జవాబు: ‘తెల్లారిలేస్తే మొగమొగాలు చూసుకునే మొగాలుకదా ఆమాత్రం పదణాలకి మొగం చూసుకుంటామా చెప్పండి. అక్కడికీ బస్సుచార్జీలు వెళ్ళేప్పుడు పిన్నిగారూ వచ్చేప్పుడు వదినగారూ పెట్టేశారు. అక్కడ సోడాలూ, కిళ్ళీలూ, కాఫీలూ అన్నీ అక్కగారే ఇప్పించేరు. మనం ఆమాత్రం టిక్కెట్లేనా కొనకపోతే వాళ్ళేమనుకుంటారు?’ ఈ జవాబుతో మగవాడికి పూర్తిగా ఒళ్ళు మచ్చెమటలూ పొయ్యకుండా వుంటుందా!

ఇవేకాకుండా కొందరాడవాళ్ళకి గొప్పవాళ్ళతో స్నేహం చెయ్యాలని వుంటుంది. స్నేహం చెయ్యడం మంచిదే. దాన్నెవరూ కాదనరు. అయితే చిక్కంతా ఎక్కడుందంటే, స్థాయీ, పెట్టూ, తరహా, తాహతూ సరిపడినవాళ్లతో స్నేహంచేస్తే బాగుంటుంది కదా! కాని యీ తరహా ఆడవాళ్ళుమాత్రం తాము గొప్పవాళ్ళతో స్నేహంగా వుంటూ వుండడం మాని తమ సాటివాళ్ళు తమకంటే క్రిందివాళ్ళుకూడా తమని గొప్పగా ఎంచి, గౌరవంగా చూసి తమపట్ల అధికమర్యాదలు చూపిస్తూ ప్రవర్తించాలని తహతహ.

అందుకని యీ తరహా ఆడవాళ్ళు, కట్టు, బొట్టు, తలకట్టు మొదలుకొని సమస్తమైన నిత్యవిధులూ గొప్పవాళ్ళని అనుకరిస్తూ, వాళ్ళలాగే ఖరీదైన బట్టలూ, ఖరీదైన వస్తువులూ ఖరీదైన కోర్కెలూ పెంచుకోవాలని ప్రయత్నిస్తూ వుంటారు.

అలా ప్రయత్నించేప్పుడు వాళ్ళ దృష్టీ ఆలోచనాకూడా హెయిరాయిల్సూ, ఫేస్

సరళ సలహా!

మగువలు మగవారితో పాటు వాగ్వాదాలకి దిగేముందు నాదో చిన్న సలహా!

థామస్ హార్డి అనే సుప్రసిద్ధ ఆంగ్ల రచయిత ‘టెస్’ అనే నవల వ్రాశాడు. ఆ మహనీయుడు ముమ్మూర్తులా స్త్రీ జీవితాన్ని అందులో అద్దంలోలా చూపించాడు. స్త్రీ వ్యక్తిత్వం ఎంతటిదో, ఎటువంటిదో స్త్రీకి తెలియజెప్పే సుగుణమైన రచనలలో ఇది ఒకటి. ఈనాడు కాలేజీపిల్లలు చాలామంది అమాయికమైన ‘అతి’ పోతున్నారు. మాటల్లో, చేతల్లో, ప్రవర్తనలో ఈ ‘అతి’ మితి లేకపోవటానికి ఉదాహరణ!

గాడితప్పిన బండి, పట్టాతప్పిన రైలు ఒక్కొక్కప్పుడు పెద్ద ప్రమాదానికి గురికాకపోవచ్చు. ఆడది మితితప్పితే ప్రమాదం తప్పదు. పైరెంటికీ ఉన్న పోలికా ఆడదానికి లేదు.

మగువలంతా తప్పక చదవాల్సిన గ్రంథం ‘టెస్!’

పౌడరూ, స్నో, సబ్బూ, వీట్ల మీద వుంటాయి.

ఈ విషయంలో ఈ రకం ఆడవాళ్ళు చెప్పేమాటలు ఎలా వుంటాయంటే ‘ఏమండీ మైసూరుశాండల్ సబ్బు తీసుకురండి! మైసూరు శాండల్‌తో ఒళ్లురుద్దుకుంటే ఒళ్లు చల్లగా వుంటుందిట. ముఖానికి మైసూర్ శాండల్, ఒంటికి ఉసుకులోను, కాళ్ళు చేతులకి క్యూటికురా, మధ్య మధ్య మార్గో సోపూ. అంట్లూ కంచాలూ తోముకుందికీ, హమామూ వంట చేసేటప్పుడు చేతులు కడుక్కుందికి లైఫ్‌బాయ్, బట్టలుతికడానికి సన్‌లైటు, ఈ మోస్తరుగా రకానికో సబ్బు వాడితే మంచిదని మా అన్నయ్య చెప్పేడు. వాళ్ళత్తారింట్లో అలాగే వాడుతారట కూడా. మనకీ మైసూరుశాండలేనా తీసుకురండీ!” అని పురమాయిస్తారు.

ఇది ఇలా వుండగా సోపుల విషయం సబ్బుల విషయమే కాకుండా “ఏమండీ! ఒంట్లో నీరసంగా వుంది. ఓవల్టీన్, హార్లిక్సూ తాగాలండీ” అని ప్రారంభిస్తారు. దానికి మగవాడు సమాధానం చెప్పేలోగానే ‘పొద్దున్నే బోర్నవీటా, మరో ఘడియకి రాగిమాలు. కాస్త పొద్దెక్కాక ఓవల్‌టిన్, ఎండవేళప్పుడు గ్లూకోనూ, పళ్ళరసమూ, చల్లబాటువేళ హార్లిక్సు, పడుక్కోబోయే ముందు పాలూ తాగితే మంచిదని మా తమ్ముడు చెప్పేడు. వాళ్లత్తారింట్లో అందరూ అలాగే చేస్తారట” అని సంకల్పం వల్లెవేస్తారు.

ఈ తరహా వాళ్ళలోనే మరికొందరు ‘మా అన్నయ్య అత్తవారింట్లో అందరూ హాయిగా గదుల్లోనే కుర్చీలూ, సోఫాలూ వేసుకుని కూర్చుంటారు. ఒకరికి వంటగది ఎటువేపు ఉంటుందో తెలీనే తెలీదు. ఈ ఇంట్లో మాత్రం (కేవలం భర్త, తను ఉంటున్నప్పటికీ) వంటింట్లోనే మనిషి పాతుకుని వుండిపోవాలి. ఏమిటో ఖర్మ” అంటూ భర్తకి వినపడేలాగ పనిచేసుకుంటూనే [illegible] సణుగుతూ వుంటారు.

ఈ రీతిగా అనే ఆ మాటలు అన్నయ్యకి, తమ్ముడికి అత్తవారింట్లో అలవాటైతే కాని పుట్టింట్లో పూజ్యం అని చెప్పక చెబుతున్నా— వాళ్ళకి వాళ్ళ అత్తవారిళ్ళలో వున్న సుఖం తన అత్తవారింట్లో లేదని భర్తని దెప్పిపొడవడమే కదా. మగవాడి మనసుకి ములుకుల్లా తగిలేట్టు ఇలాంటి మాటలతో బాధపెట్టడమే కాకుండా కనీసం అందులో ఏదో ఒకటి కొనితెచ్చేవరకూ మగవాడి ప్రాణాలు తీస్తారు. అదీ వాళ్ళ సరదా.

ఇకను చీరలూ మొదలైన వాటి సంగతి చెప్పే అక్కర్లేదు. గొప్పవాళ్ళతో చేసే స్నేహం వల్ల వాళ్ళతో సరి అయిన స్థాయిలో వుండడంకోసమని ఖరీదైన చీరలు కావాలని ఎక్కడలేని గోలా చేస్తారు. ఖర్చులు చాలక ఒక నెలలోగాని ఏ మూప్పై నలభై రూపాయల చీరో గనక కొనేస్తే ఆ నెలలో ఆ మగవాడి పరిస్థితి ఎలా వుంటుందో ఆలోచించండి.


ఇకను, అందాలూ, అలంకారాలూపట్ల అనుకరణల సంగతి చూద్దాం: ఒకరిని చూసి ఒకరు అతిగా అలంకరించుకోవాలని ఆడవాళ్లు చేసే అనుకరణలకి అంతూ పొంతూ



తన అన్న అనమన్నట్లుగా అని భర్తను ఆడించి సమిష్టి కుటుంబాన్ని భిన్నం చేసిన చదువుకున్న అవివేకవతి — అరుణ

అనేదే వుండేది. కొందరు సినిమాల్ని చూసి కూడా అలాంటి అలంకరణల్ని అనుకరిస్తుంటారు. తిలకట్టు మొదలుకొని బట్టకట్టు విధానం వరకూ అన్నీ అనుకరణలే.

ఎప్పుడూ ఇంతే—23 శంకర్.



మచ్చుకి చెప్పాలంటే — వనజని చూసి వారపాపిడి, పార్వతిని చూసి పక్కపాపిడి, నీరజని చూసి నిలువుపాపిడి, సీతని చూసి చిన్నపాపిడి, మాలతిని చూసి మధ్యపాపిడి, అని పాపిడి తీసుకోవడం మొదలుకొని, ములపలముడి, జంట వలపల ముడి, అడ్డుకట్ట ముడి, చక్రం ముడి, బంతి ముడి, బర్మా ముడి, జాలపాల ముడి, రెండుజడలముడి, మూడుపేవరాలముడి, ముచ్చట ముడి అని రకరకాల జడముళ్ళని రోజుకోరీతిగా అలంకరించుకొంటూ ఉంటారు.

ఇటీవల నేనొకసారి ఆస్పత్రికి వెళితే అక్కడికొక అమ్మాయి వచ్చింది. అప్పుడు అక్కడున్న ఆడవాళ్ళందరూ ఆ అమ్మాయి జడముడి వింతగా చూస్తూ "ఏ రకం ముడి" అని అడిగేరు. ఆ అమ్మాయి అది "స్వస్తిక ముడి" అని చెప్పింది. ఇంకొన్నాళ్లు పోతే "నక్షత్ర ముడి" 'నామాల ముడి" అంటూ కొత్తరకం ముళ్లు వస్తాయంటే మనకేం ఆశ్చర్యం కాదు కూడా!

పరికదా, వాలుజడలమాట చెప్పే అక్కర్లేదు. వాటిల్లో వుండే రకాలు వర్ణనాతీతం. అయితే పూర్వకాలంలో కూడా 'మూడు పాయల జడ,' 'నాల్గుపాయల జడ,' 'ఐదు పాయల జడ,' అంటూ ఏడుపాయల జడవరకూ రకరకాల వాలుజడలు వేసేవారు. కాని ఆ జడల్ని పూరికే వేసేవారు కారు. జడవేసి జడమీద పువ్వులు కుట్టినప్పుడు ఆ జడమీద ఏరకం పువ్వులు కుడతారో పువ్వుల రేకుల విస్తీర్ణంబట్టి ఆయారకం వెడల్పయిన జడల్ని వేస్తూ వుండేవారు. ఇప్పుడవన్నీ పోయి ఏవో కొత్త కొత్త రకాల వాలుజడలు వేసుకుంటున్నారు.

అలాగే చీరలూ జాకెట్లూ కూడా. యీ జాకెట్లలో వచ్చిన అనుకరణలవల్ల పూర్వం వుండే పొడుగు చేతుల రవికలుపోయి, అంటు కొంగు, బుట్టచేతుల జాకెట్లు మొదలుకొని అంచులుకుట్టిన పొట్టిచేతుల జాకెట్లనుంచి రకరకాలుగా మారి ఆఖరికి మళ్ళీ యథాప్రకారం పూర్వపు పొడుగుచేతుల రవికలే (చోళీలు) వచ్చేయి. ఈ చోళీలలో కూడా రకాలున్నాయనుకోండి.

ఆటుపైని చీరలు కట్టుకోవడంలోగల అనుకరణలు సరేసరి. వాటిని గురించి రాయాలంటే ఓ పెద్ద భారతం అవుతుంది. దాని మాటకేంగాని, ఇంకా చిత్రమేమిటంటే కాటుక పెట్టుకోడం, గాజులు వేసుకోడం.

కళ్ళకు పెట్టుకునే కాటుకని 'కలువరేకు' లనీ, 'మత్స్యరేఖ'లనీ రకానికోరీతిగా పెట్టుకుంటారు. యికముందు 'మస్కారా' లని బర్రిగా ముఖమంతా కాటుక పూసుకున్నా పెద్దగా ఆశ్చర్యపోనక్కరేదు.

ఈ రీతి అనుకరణలతో అలంకరించుకొంటుంటే, స్త్రీలు 'ఒకో' రోజు రంభా ఊర్వశి అవతారాల్లా కనుపించినా ఒక్కొక్కసమయంలో మట్టుకు తాటకి, శూర్పణఖ అవతారాలుగా కళ్ళముందు కనబడేసరికి వాళ్ళ భర్తలు చూస్తూ వూరుకోలేక, ఒప్పని చెప్పలేక, ముక్కు నవ్వేనల్లే కిక్కురుమనకుండా, బాధపడుతున్నా వూరుకోవలసిందేకదా! ఆ రకమైన బాధనైతే భరిస్తాడు కానీ ఆ అలంకరణలకిగాను, తనకొచ్చే స్వల్పజీతంలోనూ కొంత డబ్బును ఖర్చు చేస్తూ వుంటే ఏం చేస్తాడూ?!

మహానగరాల్లో వుండే మధ్యతరగతి కుటుంబాలకి చెందిన మగవాళ్ళపడే యాతన లిలా అనుభవిస్తుండగా వీటికితోడు తమ అర్ధాంగుల బాధలను ఆవేదనలను సానుభూతితో అర్థం చేసుకునే భర్తలెందరున్నారు? తమ పందాలు కొన్నిని తగ్గించుకుని భార్యల ముద్దుముచ్చటు వీలైనంతలో కొన్నైనా తీర్చగల భర్తలెందరు చెప్పండి? ఎక్కడుంచియినా నాలుగు డబ్బులురాగానే అవి జేబులో పోసుకొని తాము మాత్రం సినిమాలకెళ్ళి తెగ లేసుకొస్తారేగాని (తగలేయడం అని తెలిసి కూడా, ఇద్దరూకలసి అధికంగా తగలేయాలన్నమాట) ఆడవాళ్ళని వెంటపెట్టుకుని తీసుకెళ్ళాలి, వాళ్ళకీకూడా సరదాతీర్చాలి అని తపాతపాలాడే భర్తల సంఖ్య ఎంత?" అంటూ మొత్తం మగజాతినే నిష్ఠురాలతో నిందించాలని సరదాపడే ఆడవాళ్ళుకూడా వుంటారు.

అంతే కాకుండా రాసినట్టుగానే "భర్తతోపాటు కులాసాగా కబుర్లు చెబుతూ, గోడువెంట సరదాగా నవ్వుతూ నడుస్తూ, పిల్లాడిని మధ్య మధ్య నడిపిస్తూ, (అలా నడిపించేప్పుడు రకరకాలవోక భావవికారాలతో భర్తని, పిల్లవాడినీ చూస్తూ వాళ్ళతో మాట్లాడుతూకూడా నన్నమాట) వెడుతూంటే కలిగే ఆనందం అనుభవించా"లని సరదాపడేవాళ్లూ వుంటారు పరికదా—

"ఎదురుగా ఉన్న అందాలరాణి నీరజ తనభర్త వెనుక మోటారు సైకిలుపై కూర్చుని జడ ముందు కేసుకు, తనవంక చూసేసిన నవ్వులు నవ్వుతూ చూస్తూ వెడుతున్నా..."

"వీధి చివరవున్న పద్మ సైకిలుమీదనైడా విడిగా ఆఫీసుకెడుతూ మధ్యమధ్య చేతి గడియారం దర్జాగా చూసుకుంటున్నా..."

"ప్రక్కింటి కాలేజీ అమ్మాయి టకటకా స్నేహితురాండ్రతో కలిసి హ్యాండ్ బేగ్ వూగించుకుంటూ పోతున్నా...."

చూసి ఆవేవీలేని స్త్రీ తన పరిస్థితికి బాధపడుతుందని, ఆ విషయం భర్తలు ఆలోచిస్తారా? అని కూడా హనుమవతిగారు ప్రశ్నించారు.

ఇక్కడ ఒక్క సంగతి చెప్పక తప్పదు. 'కోరికలు, గుర్రాలయితే బిచ్చగాళ్ళు ఆరోహిస్తారని' ఇంగ్లీషులో ఒకసామెత వుంది. ప్రతినిత్యం జీవితంలో రకరకాల మనుష్యుల్ని చూస్తూనే వుండి వాళ్ళలాగ వుండాలని ఉద్దేశించుకోవడం, అనుకరించడం వంటివి

ఎంతయినా మరీ...

అంత చేటు సిగ్గా?

మగవాళ్లకి అలంకారాలు చాల వుంటాయి. ఉదాహరణకి గడియారం-సూటు-బూటూ-ఉంగరాలు-ఇంకా పోతే కళ్ళజోళ్ళు. కాని ఆడవాళ్లకి అలంకారం ఏమంటే పెద్దలు "నారీణాం భూషణం లజ్జా" అన్నారు. అంటే స్త్రీలకి సిల్కు చీరలు-నెక్లెసులు-చేతులకి బంగారపు గాజులు-తలలో పూవులు- ఇవన్నీ అలంకారాలు గావు. సిగ్గే వాళ్ళకి అలంకారం. అన్నీ లేక సిగ్గుంటే ఆడవాళ్లు అందం వుంటారాంటే అది వేరే ప్రశ్న.

ఈ సిగ్గుకూడా రోజురోజుకి చాలా రకాలుగా మారుతుంది. కొందరికి అమ్మని చూస్తే సిగ్గు కొందరికి అయ్యని చూస్తే సిగ్గు-మరకొందరికి స్నేహితుల్ని చూస్తే సిగ్గు-చుట్టాల్ని చూస్తే సిగ్గు కొందరికి. మగవార్ని చూస్తే సిగ్గు కొందరికి. బావని చూస్తే సిగ్గు-అత్తని చూస్తే సిగ్గు-మామని చూస్తే సిగ్గు ఇట్లా సిగ్గు మల్లెతీగలాగా చాలాదూరం అల్లుకుపోయింది. రానురాను ప్రతి విషయంలో సిగ్గు ఎక్కువైంది. ఈ సిగ్గుకు గూడా ఒక లైసెన్సు-లిమిట్ ఉంటే మంచిది. లేకపోతే హాస్యంవచ్చినట్లు అది కొండవీటి చేంతాడులా పెరుగుతూనే వుంటుంది.

ఈ మధ్య జరిగిన సంఘటన ఒకటి చెపుతా, ఆరేళ్లనుండి ఒకమ్మాయి నాదగ్గర చదువుతూంది చదువు చెప్పేప్పుడు జంకుగొంకులు లేకుండా అడిగి అన్నీ తెల్సుకొనేది. అసలు సిగ్గంటే ఏమిటో ఆ అమ్మాయికి తెలీదు ఒకరోజున నేను వాళ్లింటికి పోవటం తటస్థించింది. ఆ అమ్మాయి అమ్మ "అమ్మాయీ మీ మేష్టారు వచ్చేరే అంది" అమ్మా వినంగానే గబుక్కున వస్తుందిగదా అనుకున్నా. కాని అది జరగలా! తలుపుదగ్గరకొచ్చి ఆగింది. తలుపుచాటునుంచోని నన్ను చూస్తోంది. వాళ్ళమ్మ "అదేమిటే మీ మేష్టారిదగ్గరా సిగ్గు" అంది. అన్నాగూడా ఆ అమ్మాయి తలుపుచాటునుండి రానేలేదు. చదువుకునేటప్పుడు నన్ను అనేక ప్రశ్నలు వేసే. ఇప్పుడు నా ముఖంకూడా చూడలేదేమిటాకి అనుకున్నా!

పి. రాధ

ఇంకొకటి. ఓ ఇళ్ళింట్లో పెళ్ళికొడుకుని-పెళ్ళికూతుర్ని కలిపి పీటలమీద కూర్చోబెట్టారు. వచ్చేటప్పుడు అందరూ వచ్చారు. అంతకుముందు అనేక పర్యాయాలు పాడిన వాళ్లందరూ పాటపాడమంటే మాకు రాదంటే మాకు రాదని తలలువంచుకున్నారు. నిజంగా వాళ్లకి రాక గాదుసుమా! అదోరకం సిగ్గు-అట్లా ఎందుకు చెప్పాలంటే సిగ్గంటే ఎట్లా వుంటుందో తెలియక- ఈసిగ్గు తెల్సుకోటం కష్టం! అసలు సాధ్యం గాదు ఆ బ్రహ్మయ్యగారైనా సిగ్గుకు ఫలానారూపం అని గుర్తు చూపించాడా? లేదు.

ఈ సిగ్గుకూడా ఎంతో కాలం వుండదు. అప్పటికప్పుడే. అంతా అయిదునిమిషాలు గూడా వుండదు. అంతలోనే ఎలక్ట్రిక్ షాక్ తీస్తుంది. కొత్తగా కాపరానికి వచ్చిన నావిడ చాలా ఇదిగా వుంటుంది. రెండు మూడురోజులుపోగానే ఆ ఇదంతా ఇంద్రజాలంలాగా మాయమౌతుంది. ఇక పాతపురాణాలన్నీ తిరగవేస్తుంది.

పోతే స్త్రీలకి సిగ్గే భూషణం అని పెద్దలన్నారని దాన్ని అంటిపెట్టుకొని లేనిపోని సిగ్గుని అప్పు తెచ్చుకొనేవాళ్లు చాల మంది ఉన్నారు. ఒకావిడ సిగ్గుతో దాగిపోతూ ఉంటుంది పదిమంది ఉన్నారని. ఆమె నడకప్పుడు కొంచెం డిగ్రీ పెరుగుతుంది. అసలు నడకే మారుతుంది. చివరికి చెప్పలేనంత వికారంగా తయారవుతుంది. అయ్యగారిని చేయబోయి కొయ్యగార్ని చేసినట్లుంటుంది. ఇట్లా సిగ్గు లేకపోయినా కల్పించుకోవటం తమని తామే బోల్తా కొట్టించుకోడం అవుతుంది.

సిగ్గుపడే స్త్రీ మాట్లాడుతుంటే చాల సోగ్గా వుంటుంది రెండుమూడేళ్ల అబ్బాయే నయమనిపిస్తుంది. మాటలు సరిగా రావు. తెలుగు మాట్లాడటానికి ప్రయత్నించే ఇంగ్లీషు వాళ్లలాగ ఉంటారు. ఏదో చెప్పాలనుకుంటారు. ఏదో చెప్తారు. అచ్చం దమయంతికి గూడా ఈ సిగ్గే వచ్చింది. ఆమె నలునితో సాఫీగా మాట్లాడదామనుకుంది. కాని వెధవసిగ్గొకటి అడ్డం వచ్చిపడింది. నోటెంట మాటలు రాలేదు. ఎట్లాగో కట్లాంతంటాలు పడి తనభావాన్ని తెలిపింది. ఇదంతా సిగ్గు తెచ్చిన తంటాయే సుమా!

రానురాను ఈ సిగ్గు ఒక ఫ్యాషన్ అయిపోయింది. అంటే అతిశయోక్తి మాత్రం గాదు. ఈ సిగ్గుకి ఈ కాలంలో విలువ లేనే లేదు. ఇవి మోడరన్ సిగ్గు పురాణకాలంలో వున్న స్త్రీలకన్నా నాగరెట్లు కృత్రిమంగా సిగ్గుని సృష్టించుకొంటూంటారు నేటి ఆడవాళ్ళు!

ఇదంతా దేనికి చెబుతున్నానంటే సిగ్గే అలంకారమని ఆఖరికి అభాసుపాలయ్యే సోదరీమణులకు రక్షణకోసంగాని వారిమీద అసూయమాత్రం గాదు. నిజం చెప్పాను. అంతే. "లోకో భిన్నరుచిః" ఎవరెట్లా అర్థం చేసుకుంటారో చెప్పలేను. ★

పెట్టకుంటే ప్రతి స్త్రీకి నిమిషానికొకటి గంటకొకటి కోరిక పుడుతూనే వుంటుంది. అన్నీ తీర్చాలంటే ఇంచుమించు ఏ మగవాడికీ సాధ్యపడదు.

ఈరీతిగా మహానగరాల్లో వుండే మధ్యతరగతి మనుషులు చిత్రవిచిత్రమైన, అర్థం పర్థం లేని కోరికలూ, సరదాలూ పెట్టుకుని అవేవి తీర్చలేదని మగవాళ్ళని ఆడిపోసుకోడం ఏమంత మంచిది కాదు.

కేవలం అలంకరణల విషయంలోనే కాక పొదుపూ పొడిమీ విషయంలోను, తనకీ కుటుంబానికీ ఉపయోగకరమైన విషయంలోనూ, ఇతరులలో ఉన్న మంచిని గ్రహించి అనుకరించడమే కాకుండా నెలసరి రాబడి, కుటుంబ ఖర్చులు దృష్టిలో ఉంచుకొని అందుకుతగ్గట్టుగా మహానగరాల్లో ఉండే మధ్యతరగతి మనుషులు తమ కోరికలు నెరవేర్చుకుంటూ ఉండే పద్ధతి భార్యాభర్తల మధ్య పొరపు లేకుండా ఉభయతారకమవుతుంది. అలావుంటే నిజంగా ఆ యిల్లు స్వర్గ సమానమే!! ★

'జారీ చెంబులవలె, ఈగలున్న తేనెపటవలె, సంక్రాంతి పిడకలవలె, పద్మవ్యూహముల ఇప్పుడు జడ చుట్టలవతరించినవి.'

—సాక్షి



తనపాలిట దైవాలను తాళిగట్టిన భార్య తూలనాడగా, వినలేక కాదనలేక క్షోభ పడిన అనకుండు — రాజు

★ మార్పు ★

(16-వ పేజీ తరువాయి)

వరకూ పరిశీలించుకుని, మధుతో మాట్లాడక తప్పలేదు. సాయంత్రం నాలుగు గంటలకు కుసుమ, మధును తీసుకువెళ్ళి ఉత్సాహంగా డిస్పెన్సరీ అంతా చూపించింది. ఏర్పాట్లన్నీ బాగున్నాయి. రోగులకోసం ఏర్పరిచిన హాలులో ఆడా మగా, పెద్దా చిన్నా అందరూ కలిసి ఇంచుమించు వందమంది దాకా కూర్చున్నారు. అప్పటిలో ఒక నర్సు, కంపౌండరు, ఇద్దరు నౌకర్లు పని చేస్తున్నారు.

"అయితే ప్రాక్టీసు చాలా బాగుందన్న మాట," అన్నాడు మధు తృప్తిగా.

"ఆ ఓమాదిరిగా బాగానే ఉంది" అంది కుసుమ నిరుత్సాహంతో.

"సరే అయితే ఆరుగంటలకు వస్తావు కదూ?"

"ఓ. యస్. తప్పకుండా" అని కుసుమ తన పనిలో నిమగ్నురాలయింది.

మధు యింటికి రాగానే "డిస్పెన్సరీ బాగుంది. మూడు నెలలలోనే ప్రాక్టీసు యింత అభివృద్ధి అయిందంటే మెచ్చుకోవలసిందే" అన్నాడు.

రఘునాథంగారు ఆయన అలవాటు ప్రకారము గంభీరమైన ఒక చిరునవ్వు నవ్వి మౌనముగా ఊరుకున్నారు.

రాధమ్మమాత్రం ఊరుకోలేక "ఫీజు అడగకుండా వైద్యంచేస్తే ఈరోజుల్లో ప్రాక్టీసు పెరగడాని కేముంది నాయనా?" అంది తన అక్కసు వెళ్ళబోసుకుంటూ.

"అంటే?" అన్నాడు మధు ఆశ్చర్యపోతూ.

"ఆ ఏముంది? ఫీజు యిచ్చినవాళ్ళు ఇచ్చినట్లు, లేనివాళ్ళు లేనేలేదు. తండ్రి గడించిన సొమ్ముతో కూతురు ధర్మాసుపత్రి నడుపుతోంది. అంది" వ్యంగ్యంగా.

"స్వంత ప్రాక్టీసు పెట్టిన మొదట్లో మరి ఆమాత్రం ఔదార్యం చూపెట్టక పోతే యెలా? ఆ తరువాత ఆదాయం దానంతట అదే పెరుగుతుంది." అన్నాడు మధు.

"నేను అనేది అది కాదు" అని రాధమ్మ మళ్ళీ ఏదో చెప్పబోయినా మధుముందు ఈ విషయాల ప్రస్తావన అనవసరమని భావించి, రఘునాథంగారు 'పోనిదూ నీ కెందుకూ డబ్బుగోల' అని ఆమె ధోరణికి అడ్డుపడ్డాడు.

దాంతో ఆ ఇల్లాలు మూతి ముడుచుకుంది.

ఆ తరువాత మధు మేడమీదకు, రఘునాథంగారు షికారుకు బయలుదేరారు.

ఆరున్నర గంటలకల్లా బట్టలు వేసుకుని సిద్ధమై కుసుమ రాకకై నిరీక్షిస్తూ మధు పై డాబామీద స్తంభానికి ఆనుకుని నిల్చున్నాడు.

ఆనాడు పౌర్ణమి. ఆకాశంలో వెతికినా ఎక్కడా మేఘాలు లేవు. అదే సమయానికి కన్నుల పండువుగా చంద్రోదయ మవుతోంది. చల్లని బంగారు కాంతులను విరివిగా వెదజల్లుతున్న నెలరాజుని చూస్తే మధు మనస్సు సంతోషంతో ఉప్పొంగిపోయింది. దానికితోడు చల్లగాలికి డాబామీదకి పాకిన మాలతీలత పూల సౌరభ్యం మరింత ఆహ్లాదాన్ని కలిగిస్తోంది. అతనిలో మధురమయిన ఆలోచనలు చెలరేగేయి. సముద్ర తీరాన నిర్జన ప్రదేశంలో, ఆ చల్లని వెన్నెలలో, కుసుమ ఒడిలో తల పెట్టుకుని, తియ్య తియ్యని కబుర్లతో హాయిగా, ఆనందంగా నిద్ర పోవచ్చు ననుకున్నాడు. ఆమె ఆదరణ సాన్నిహిత్యం తనకు శాంతిని ప్రసాదిస్తుందని ఆశపడ్డాడు.

కాని ఎంతసేపటికీ కుసుమ రాకపోవడంతో నిరుత్సాహంతో క్రుంగిపోయాడు. ఎవరో అదేపనిగా తన చెవులలో 'వెన్నెలల సొగసంతా ఏటి పాలేనబరా' అని పాడి వేధించినట్లు బాధపడ్డాడు.

ఆనాడు కుసుమ ఇంటికి వచ్చేసరికి రాత్రి పదిగంటలు దాటింది. అసలు బీచికి వెళ్దామనుకున్న విషయమే ఆమెకు జ్ఞాపకం ఉన్నట్లు లేదు. ఇంటికి వచ్చినదగ్గర్నుంచీ తాను అంత వరకూ హాజరైన సీరియస్ కేసులు. రోగుల బాధలు, టి.బి.నివారణకోసం వసూలు చేసిన నిధుల వివరాలూ, ఎంతసేపూ ఇవేకబుర్లు. మధు ఆమె ధోరణిలో 'మార్పు' తేవడానికి ప్రయత్నించేసినా ఆమె ఆ అవకాశం ఇవ్వలేదు. దాంతో విసిగి, కోపంతో త్వరగా భోజనం ముగించి పడక వేశాడు.

* * *

ఆ మర్నాడు ఉదయం ఏడుగంటలకల్లా రాధమ్మ, రఘునాథంగారూ, పది మైళ్ళ దూరంలో ఉన్న స్వంతమామిడితోట కాపు చూడడానికి వెళ్ళేరు.

మధు. కుసుమ హాల్లో కూర్చున్నారు.

ఎలాగైనా మళ్ళీ ప్రతిదినపు కల్పించు



కుందామని దృష్టితో, ఖరీదైన తన ఫ్లాష్ కెమేరాను తీసి "కుసుమా" అన్నాడు ఆమె కళ్ళలోకి తియ్యగా చూస్తూ.

కుసుమ కొంచెం కళ్ళు పెద్దవిచేసి ఎందు కన్నట్లు ముఖం పెట్టింది.

"తలకు స్నానంచేసి నే తెచ్చిన ఆకాశరంగు చీరకట్టుకుంటే నీకు ఫోటోలు తియ్యాలి" అన్నాడు.

"అయితే ఫోటోలుతీసే హాబీబాగా ముదిరిందన్నమాట"

"ఆ, నిన్ను చూచిన తర్వాత ఒక రీలు పూర్తిచేద్దామనిపిస్తూంది" అన్నాడు ఉత్సాహంగా.

"అబ్బ ఇవాళా? నాకు అసలే తీరికలేదు. ఇప్పుడు లంకలపాలెం వెళ్ళాలి. అక్కడ ఒక డిస్పెన్సరీ ఓపెన్ చెయ్యబోతున్నాం" అంది సగర్వంగా.

Statement about ownership and other particulars about newspaper

ANDHRAPATRIKA
Illustrated Weekly

1. Place of Publication : 6&7, Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication : Every Wednesday
3. Printer's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address: 6&7, Thambu Chetty Street, Madras-1.
4. Publisher's Name : Sri S. Radhakrishna
   Nationality: Indian
   Address : (As above)
5. Editor's Name; Sri S. Sambhu Prasad
   Nationality Indian
   Address. 29, Chamier's Road, Adyar, Madras 28.
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital.

NAME	ADDRESSES
1. Mr. S. Sambhu Prasad	29, Chamier's Road, Adyar, Madras-28.
2. Mrs. S. Kamakshamma	Do
3. Mr. S. Nageswara Rao	Do
4. Mr. S. Radhakrishna	6 & 7, Thambu Chetty Street, Madras-1.

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(*Sd*) S. RADHAKRISHNA,

27-2-1960 Signature of Publisher.

మధు చాలా బాధపడ్డాడు.

అంతలోనే డి. ఎమ్. ఓ. రెడ్డిగారు కారులో వచ్చారు. ఆయన హాలులోకి వస్తూనే,

"ఏం కుసుమా! ఇంకా రెడీకాలేదు? ఈ కలక్టరు అందరిలాకాదు. తొమ్మిదంటే సమంగా తొమ్మిదికి తయారౌతాడు, పద పద" అన్నారు.

కుసుమ డి ఎమ్ ఓ గారిని మధును ఒకరికొకర్ని పరిచయంచేసి,

'అరగంటలో తయారైవస్తా. మీరు మాట్లాడుతూ కూర్చోండి' అని చెప్పి లోపలికి వెళ్ళిపోయింది.

డి.ఎమ్.ఓ. మంచిస్ఫురద్రూపి. వయస్సు సుమారు ముప్పయి ఉంటుంది. మాటల్లో 'కుసుమవెరీఏంబిషస్ అండ్ హార్డ్ వర్కింగ్' ఐ లైక్ హర్ వెరీమచ్ "అని అన్నారు.

మరో అరగంటలో కుసుమ టిప్‌టాప్ గా తయారై వచ్చింది. డి ఎమ్.ఓ. తో కలిసి ఉత్సాహంగా ఆయన కారులో వెళ్ళిపోయింది.

మధు మనస్సు పరిపరివిధాల పోయింది. అప్రయత్నంగానే అక్కడే పనిచేస్తున్న బంట్రోతు వెంకన్నను పిలిచి డి. ఎమ్. ఓ. గారికి వివాహమైందా అని అడిగేడు.

'లేదని' సమాధానం వచ్చేసరికి మరింత నిరుత్సాహపడ్డాడు.

ఆ సాయంత్రం "కుసుమా! సినిమాకు వెళ్దామా?" అన్నాడు.

అప్పటికే బావ అన్నదానికల్లా తను కాదని చెప్తూన్నందుకు కుసుమ లోలోనే బాధపడుతుంది. అందుచేత తప్పని సరిగా 'సరే' అంది. తీరా బయలుదేరేముందు అర్జంటు ఫోన్ కాల్ రావడంనుంచి అనుకోకుండానే సినిమాకు వెళ్ళడం జరుగలేదు.

ఇలా రెండు రోజులు గడిచేయి. కాని మధు అనుకున్నవి, ఆశించినవి, ఏమీ జరుగలేదు. కుసుమకు ఒక్క క్షణం తీరిక ఉండదు. లంకలపాలెం డిస్పెన్సరీకి ఆనరరీ ఎసిస్టెంటు సర్జను, రెడ్ క్రాసు సంస్థకు ఎసిస్టెంటు సెక్రటరీ, టి. బి. నివారణ నిధికి ట్రెజరరు, లేడీసక్లబ్బుకు వైస్ ప్రెసిడెంటు. ఇవన్నీ కాక రాత్రీ పగలూ అన్న విచక్షణ లేకుండా స్వంత ప్రాక్టీసు. ఇవన్నీ మధు గుర్తించినా, తనతో మునుపటివలె చనువుగా తిరగనందుకు ఇదే కారణం కాదని ఇంకేదో ప్రబలమైన కారణం ఉండి ఉంటుందని నమ్మేడు. ఎన్నో ఆశలతో వచ్చిన మధు స్థితి దరిదిగా పండిన పంట ఏదో కారణం చేత దక్కకుండాపోయిన కర్షకునిలా అయింది. అయినా మధు చాలా విశాల హృదయం కలవాడు, గంభీర స్వభావుడు.

ఆనాడు రాత్రి తొమ్మిదిగంటలకల్లా కుసుమ ఇంటికి వచ్చింది. రఘునాథం గారు ఏదో పుస్తకం చదువుకొంటున్నారు.

రేడియో వింటున్న రాధమ్మ వాల్యూం తగ్గించి "బావ రేపు ఉదయం వెళ్ళిపోతా డుట" అంది ముక్తసరిగా.

"అదేమిటి అప్పుడే ఏం తొందర?" అంది కుసుమ.

"నువ్వు రాత్రీ పగలూ, ఇల్లూ వాకిలీ అనకుండా, తేవ గాలిపటంలా తిరుగుతూ, ఇక అతను ఉండలేనని బాధపడడం కూడా ఎందుకు? అంది.

కుసుమ ఆమె అంతర్యం గుర్తించి, మారుమాట్లాడకుండా స్టెతస్కోప్ సోఫాలో గిరవాటు వేసి టకటక జోడు చప్పుడు చేసుకుంటూ మేడమీదకు వెళ్ళింది.

ఏకాంతంగా ఏదో పత్రిక చదువుతున్న మధును చూసి కుసుమ తనకు తెలియకుండానే ఎందుకో బాధపడింది. తను ఐదు సంవత్సరాలక్రిందట బావతో ఎంత సరదాగా ఉండేదో, ఎన్ని ఆశలు కల్పించిందో గుర్తుకువచ్చి మనస్సు చివుక్కుమంది. కాని మళ్ళీ అలాంటి ఆలోచనలను త్రుటిలోనే తొలగించుకుని మామూలుగానే "ఏం బావా! రేపే వెళ్ళిపోతావా?" అంది అది తన విధాయకమని భావించి.

"ఆ వెళ్ళాలి" అన్నాడు ముభావంగా.

"అదేమిటి బావా! తీరికలేక నేను నీతో సరదాగా గడపలేకపోయినంత మాత్రాన అలిగి వెళ్ళిపోవాలా?" అంది లాలనగా.

"అబ్బే అలాగని ఎవ్వరన్నారు? ఇంతకూ మనిద్దరం ఎందుకు సరదాగా గడపాలి?" అన్నాడు లేని నవ్వు తెచ్చుకొని.

ఆమాట కుసుమకు ఛెళ్ళుమని కొరడాతో కొట్టినట్లయింది.

"నీవు తనకు వివాహేచ్ఛ లేదనైనా చెప్పివేయడం న్యాయమని భావించింది.

అందుచేత మళ్ళీ కలుగజేసుకుని "నీ వనక పోయినా నాకు తెలుసు. నీతో ఇదివరకులా సరదాగా గడపలేకపోతున్నా. నిజమే. కాని అంతమాత్రంలో నీవంటే ఇష్టం, అభిమానం లేదనికాదు. కేవలం తీరికలేకే."

"సరేలే ఇవన్నీ ఇప్పుడు ఎందుకు?"



★ మార్పు ★

కాస్త కటువుగానే అన్నాడు.

"నువ్వు నన్ను అర్థం చేసుకోలేకపోతే నేనేం చెయ్యలేను. కాని నా ఆదర్శాలూ ఆశయాలూ నెరవేరేవరకూ ప్రేమకు, వివాహానికి ప్రాధాన్యం ఇవ్వలేను."

"అయితే ప్రేమించుకుని పెళ్ళిచేసుకున్న వాళ్ళు అంతా తమ ఆదర్శాలకు, ఆశయాలకు తిలోదకాలిస్తున్నారంటావా?" అన్నాడు.

'దేశంలో దారిద్ర్యం తాండవిస్తూంది. సామాన్యప్రజలు తగిన వైద్యసదుపాయాలు లేక యమయాతన పడుతున్నారు. ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ఒకప్రక్క నుంచి పాపం పెరిగినట్టు జనాభా పెరిగిపోతోంది."

'అయితే?'

"ఇలాంటి క్లిష్టపరిస్థితులలో అనేకాలం కుంగకూడా యథాశక్తి సామాన్యప్రజలకు సహాయం చెయ్యగద్దంటావా?"

"చెయ్యగద్దని ఎవరంటారు? కాని ఒక్కటి గుర్తుంచుకో. ఇంత పెద్దదేశంలో ఒక వ్యక్తి కృషి అనగా మహాసముద్రంలో నీటిబొట్టుతో సమానం. ఎంత ఉత్సాహమున్నా నువ్వొక్కర్తివి నీకోరికలు, సౌఖ్యాలను నాశనం చేసుకొని, విశ్రాంతి విరామం లేకుండా ఏకపనిగా అహోరాత్రాలు "ఆదర్శాలూ-ఆశయాలూ" అంటూ ఊపిరాడక, శక్తికిమించిన కార్యభారంతో సతమతమవడం అనవసరం. అవివేకం."

"అంచేత వెంటనే వివాహంచేసుకుని పిల్లలను కంటూ కూర్చోమంటావా?" అంది హేళనగా.

"ఎంతమంచి ఆదర్శాలుంటే మాత్రం యుక్తవయస్సులో స్త్రీకి దాంపత్యజీవితం, మాతృత్వం అవసరం లేదంటావా?"

"క్షమించు. ప్రస్తుతానికి ప్రేమకు, వివాహానికి ప్రాధాన్యం ఇవ్వలేను" అంది ఖండితంగా. ఈ వాదోపవాదాలవల్ల మధుసూదన మనస్సులో కొన్ని అనుమానాలు నివృత్తిఅయి కొంత తేలికపడ్డా, ఆమె తనకు దూరంగా ఉండ నిశ్చయించినప్పుడు ఇక అక్కడ ఉండి మాత్రం ఏం లాభమని కాస్త ఆమెలో మార్పు తేవాలని భావించి, ఆమర్నాడే విజయవాడ వెళ్ళిపోయాడు.


ఒక సంవత్సరం తిరగకుండానే కుసుమ ప్రాక్టీసు విపరీతంగా పెరిగి, ఊళ్ళోని మిగిలిన డాక్టర్ల ప్రాక్టీసు బాగా దెబ్బతింది. వాళ్ళందరికీ కుసుమంటే ఈర్ష్యాద్వేషం పట్టుకున్నాయి. తనకు ప్రాణస్నేహితురాలైన రాజ్యలక్ష్మిమాత్రం ఇంకా ఎసిస్టెంట్ సర్జన్‌గా గవర్నమెంటుఆసుపత్రిలో పనిచేస్తున్నా, డి. ఎం. ఓ. రెడ్డిగారిని వివాహం చేసుకోవడంనుంచి, ఇదివరకులా అంతసహాయపడలేకపోతోంది. అంచేత మిగిలినసంస్థలలోని కార్యభారమంతా హెచ్చుగా కుసుమ భుజస్కంధాలమీదనే నడుస్తూంది. ఇక ప్రాక్టీసు విపరీతంగా పెరిగినా, ఆదాయంమాత్రం పూర్తిగా క్షీణించింది. కుసుమ యథాశక్తిని సామాన్యప్రజలకు సహాయంచెద్దామనుకుందిగాని కేవలం ధర్మాసుపత్రిని పెట్టి అందరికీ ఉచితంగా వైద్యం చేద్దామని ఎన్నడూ అనుకోలేదు. కాని సహజంగా మొహమాటస్తురాలూ, దయాదాక్షిణ్యాలుకలది కావడం మూలాన్న 'ఎవరినీ ఇంత ఇమ్మ'ని ఖండించేదికాదు. ఇవ్వలేనన్నవాళ్ళను సరే అని ఊరుకునేది. అయితే ప్రజలలో న్యాయం, నీతి ఏ కొద్దిమందిలోనో తప్ప ఇంకా ఆస్థాయికి పెరుగలేదు అసలే పేదదేశం, దానికితోడు 'గాజు మెత్తనైతే గుణం కూడు కాళ్ళతో పరిగెత్తుతుం'న్నారు' ఆమె ఔదార్యం ధర్మబుద్ధి ఆధారంచేసుకుని ఫీజు ఇవ్వగలిగిన వాళ్ళుకూడా క్రమంగా తమకు జరుగుబాటు లేదనో ఆర్థిక ఇబ్బందులలో ఉన్నామనో సొమ్ము చెల్లించడానికి వాయిదా వేసేవారు. దీనికితోడు కంపౌండరూ, మిగిలిన సిబ్బంది ఏకమై కుసుమ కృషిని ఒకప్రక్కనుంచి పొగుడుతూనే, లోపాయకారీగా అవినీతిగా సొమ్ము చేసుకోవడం మొదలు పెట్టేరు. నెలకు డిస్పెన్సరీ క్రింద పదిహేను వందలు ఖర్చైతే ఏ మూడు నాలుగు వందలో వసూలవడం బ్రహ్మాండంగా ఉండేది. ఈ పరిస్థితులలో తండ్రిదగ్గర తీసుకున్న ఏభైవేలలోనూ మొదట ఆసుపత్రి ఆరంభించానికి ఖర్చైన పాతిక వేలూ పోనూ మిగిలిన ఇరవై వేలు ఖాళీ అయ్యాయి. రాను రాను ఈ విషయం కుసుమకు అర్థమౌతున్నా మొదట్లో అలవాటైన ధారాళబుద్ధి మార్చుకోలేకపోయింది. ఇప్పుడు కావాలంటే మాత్రం ఎవరిని ఖండించి పుచ్చుకోగలదు?

ఇక లంకలపాలెం ఆసరరి సర్దను పదపి మరీ విసిగిస్తుంది. ఆ ఊళ్ళో రెండుపార్టీలు. నిత్యం ఏదో తగవులు, కొట్లాటలు. దెబ్బలు తిన్నవాళ్ళకు సర్టిఫికేటు ఇస్తే ఒకబాధ, ఇవ్వకపోతే మరోబాధ. ఇలా ప్రాణం విసిగిపోయింది. ఇక రెడ్‌క్రాస్, టి. బి. నివారణ మొదలగు సంస్థలలోకూడా, ఊళ్ళో మిగిలిన డాక్టర్లు అంతా ఏకమై కుసుమకు సహాయం చెయ్యకపోవడంవలన కార్యభారమంతా ఒక్కర్తెమీద పడింది. వీటన్నిటికీ తోడు ఊపిరిసలపని ప్రాక్టీసు, అర్ధరాత్రిలేదు, అపరాత్రిలేదు, సామాన్యప్రజలు తీర్థప్రజలా వచ్చి ఆమెను బాధిస్తున్నారు.

క్రమంగా పరిస్థితులను అర్థంచేసుకుంటూంది. మొదట్లో ఎవరినైతే సామాన్యప్రజలని అమితంగా జాలిపడేదో వాళ్ళను చూసి ఇప్పుడు అసహ్యపడుతూంది! కాని చెయ్యగలిగేదేముంది?

"మామా! కుసుమ ఇవ్వడం ఇష్టం లేకపోతే మరో సంబంధం చూసుకుంటారట" అని రఘునాథంగారి బావమరది నిష్ఠూ

వివాహము



3-2-60 తేదీని విశాఖపట్నంలో శ్రీ కె. వి. వెంకటాద్రి (ప్రొప్రయిటరు రాజా సెల్కు స్టోర్సు) గారి కుమార్తె చి. సౌ. నిర్మలకు-శ్రీ బొడ్డు అచ్యుతరామంగారి కుమారుడు చి॥ అప్పల నరసయ్య బి. యస్. సి.కు ఇచ్చి "లక్ష్మీభవనం"లో వివాహం వైభవముగా జరిగెను.

రంగా వ్రాసినజాబు రాధమ్మకు చూపించాడు.

"అవును నిజమే. అతను బొంబాయిలో స్థిరపడి ఏడాది దాటింది, వయస్సా ఇరవైఏడు దాటింది. ఇంకా ఎంతకాలం మనకోసం కూర్చుంటాడు" అంది రాధమ్మ.

ఇంతలో కుసుమ వచ్చింది.

ఆ తరంలోని విషయాలు సంగ్రహంగా తెలియజేసి "ఇకనైనా అధర్మానుసృతి కట్టిపెట్టి పెళ్ళికి ఒప్పుకుని మామాటదక్కించు" అని రాధమ్మ ప్రాధేయపడింది.

నిజానికి కుసుమకు ఆ స్వతంత్రం లేవే అసహ్యం ముంచుకొస్తుంది. కాని మానేస్తానని ఒప్పుకోవడానికి అభిమానం అడ్డు తగిలింది. అసలే మనస్సు చికాకుగా ఉందేమో ఆ చికాకులో మరింత మూర్ఖత్వం పెరిగింది. దాంతో "ప్రస్తుతం బావను వివాహం చేసుకోలేను. అంతగా కావాలంటే అతన్ని వేరొకర్ని చూసి చేసుకోమని రాయండి" అని నిష్కర్షగా తెలియజేసింది. తననిర్ణయాన్ని తెలియజేసిన తరువాత ఏదోతప్పు చేసినదానిలా గబగబ అడుగులు వేసుకుంటూ భారమైన హృదయంతో మేడమీదకు వెళ్ళిపోయింది.

రఘునాథంగారు చాలా విచిత్రమైన వ్యక్తి. రాధమ్మ ఎంత మొత్తుకున్నా "చదువుకుని యుక్తవయస్సు వచ్చిన అమ్మాయికి నేను చెప్పగలిగేదేముంది? అనుభవంవల్ల లోకంలోని మంచిచెడ్డలు క్రమంగా అదే తెలుసుకుంటుంది' అని నిర్లక్ష్యంగా ఊరుకున్నారు.

ఆనాడే మధుపేర ఒకటి, బావమరిది శివగిరిరావుగారిపేర మరొకటి ఎక్స్‌ప్రెస్ జాబులు వ్రాసి రఘునాథంగారు పడేశారు.

* * *

మంచంమీద పడుకుని ఆకాశంలోకి చూస్తూ కుసుమ తీవ్రంగా ఆలోచిస్తోంది. ఆమెలో మార్పువచ్చింది. ప్రపంచపు పోకడను అర్థం చేసుకుంది. కాని ఆమె బాధపడేదల్లా ఒక్కటే! తను బావను ద్రోహం చేసింది. అందులో ఆనాడు బావ అన్నమాటలు, "ఎన్ని ఆదర్శాలున్నా స్త్రీకి దాంపత్య జీవితం, మాతృత్వం అవసరం లేదంటావా?" అన్నప్రశ్న తలచి జ్ఞాపకం వచ్చి మరీ వేధిస్తున్నాయి. కాని చేతులు కాలాక చెయ్యగలిగేదేముంది?

అంతలో "ఏం కుసుమా? మేం అంత కానివాళ్ళం అయిపోయామా? వారం రోజులనుంచి జ్వరంతో మంచంపట్టినా మాకు కబురు మాత్రం పంపేవుకావూ?" అన్నారు డి ఎమ్ వో రెడ్డిగారు, రాజ్యలక్ష్మి మేడమీదకువచ్చి కుసుమకు లేచి కూర్చుని,

"ఆ మామూలు జ్వరమేకదా అని అశ్రద్ధ చేశా" అంది తెలియజేయనందుకు లోలోన సిగ్గుపడుతూ.

కొంతసేపైన తరువాత "సరే నువ్వు మాట్లాడుతూ ఉండు. నేను క్రింద రఘునాథంగారిదగ్గర కూర్చుంటా" అని డి. ఎమ్. వో. గారు క్రిందకు వెళ్ళిపోయారు.

కుసుమ రాజ్యలక్ష్మి మిగిలారు.

రాజ్యలక్ష్మి కుసుమ తల ఆప్యాయంగా నిమురుతూ 'ఆయనకు ట్రాన్స్‌ఫరైపోయింది. ఈ నెలాఖరున వెళ్ళిపోతాం. నేనకూడా కొంతకాలం ఉద్యోగం మాని, విశ్రాంతి తీసుకోదలిచా" అంది.

కుసుమ ఎంతో బాధపడుతూ "అదేమిటి ఇంకా సంవత్సరన్నరైనా కాలేదు. ట్రాన్స్‌ఫరా?" అంది

"నీకంతా తెలుసుకదా? ఆయన చాలా ఖరాగైన మనిషి. గంటకొళ్ళు రోగులకు ఇచ్చి మందులు కాజేస్తున్న కంపౌండరు కొమురాజును పనినుండి తొలగించారు. ఆసుపత్రివేళల్లోకూడా ఆస్పత్రికి సమంగా రాక స్వంతప్రాక్టీసు వెలిగిస్తున్న డాక్టరు వెంకట్రావును కఠినంగా శిక్షించారు. ఇలా పని చెయ్యనివాళ్ళచేత పనిచేయించి ద్రోహులను నిష్పక్షపాతంగా శిక్షించడంనుంచి జిల్లాలోని సిబ్బందికి ఆయన పెద్దవాళ్ళ సేగు. ఆయన క్రింద పనిచేసేవాళ్ళందరూ కలిసి ఆయన్ను ట్రాన్స్‌ఫరు చెయ్యమని ఉమ్మడి మహజరు పెట్టుకున్నారు. దీనికి కొందరు స్వార్థపరులైన పురప్రముఖులు చేయూత నిచ్చారు. దాని ఫలితమే ఈ ఆకస్మిక ట్రాన్స్‌ఫర్" అంది.

"నిజమే న్యాయంగా నడిచేవాళ్ళకు ఈ లోకంలో చోటులేదు" అంది కుసుమ.

"అవును కాని నువ్వు మీబావను చేసుకోనని ఖండితంగా చెప్పేశావని. ఆయనకు మరో సంబంధం స్థిరపడిందని నాతో చెప్పలేదేం?"

"ఆ విషయం అడక్కు. నన్నోమనిషి క్రింద జమకట్టను. తల్లిదండ్రులను కష్టపెట్టేను. బావకు తీరని అన్యాయం చేశా. ఇప్పుడు కళ్ళు తెరిచి పశ్చాత్తాపంతో కుమిలిపోతున్నా. కాని ఏం లాభం?" అని భోరున ఏడుస్తూ ముఖం తిప్పుకుని పక్కకు తిరిగింది.

తనపని ఇంత తేలిగ్గా ఫలిస్తుందని రాజ్యలక్ష్మి ఎన్నడూ ఊహించలేదు. కుసుమను ఓదారుస్తూ, "పిచ్చిపిల్లా నీవు ఏతప్పుపనీ చెయ్యలేదు. ఎందుకలా బాధపడతావ్? ప్రపంచానుభవం లేకపోవడంనుంచి, ఎంత చెప్పినా వినకుండా గాఢాంధకారంలో, అందులో పెనుతుఫానులో, ఒక కొవ్వొత్తిని వెలిగించి అంధకారం పోగొట్టడానికి ప్రయత్నించావు. చీకట్లు తొలగవు సరికదా! ఆ కొవ్వొత్తేఆరిపోతుందనిఈనాడు గుర్తించావు. అదేచాలు" అంది.

"నిజమే ఈనాటికి గుర్తించా. నాలో మార్పు వచ్చింది."

"అయితే మీ బావను చేసుకోడానికి అభ్యంతరం లేదుకదా?" అంది రాజ్యలక్ష్మి.

"అంత అదృష్టం కూడానా? నా మూర్ఖత్వానికి ఫలితంగా ఈ జన్మకు ఇలా ఉండిపోదలిచా."

"సరే అవన్నీ ఎందుకు? ఇకనైనా నేను చెప్పినట్టు వింటావా?" అంది.

కుసుమ 'సరే'నన్నట్లు తలఊపింది.

* * *

"ఆనాడు తప్పించుకున్నావ్, ఈనాడు ఎక్కడికి పోతావ్?" అని తలస్నానం చేసి ఆకాశరంగుచీరకట్టుకుని చిరునవ్వుతో అపురూప సౌందర్యంతో మెరిసిపోతున్న కుసుమకు మధు తన ఇష్టం వచ్చిన భంగిమలలో ఫోటోలుతీసి ఒక రీల్ పూర్తిచేశాడు.

"నిజానికి ఈ అదృష్టానికి నేను తగనేమో! పాపం మీరు వివాహానికి ఇష్టపడి తీరా అన్ని ఏర్పాటూ అయినతరువాత నిరాకరింపబడిన ఆ అమ్మాయి ఎంతగా క్రుంగిపోతుందో?" అంది కుసుమ బాధగా.

"ఓ అదా, నీవు అప్పుడెప్పుడు నిరుత్సాహంగా ఉండడానికి కారణం? అదంతా మేం పన్నిన వలలే, నీమనస్సు మారుతుందేమో నన్న ఆశతో," అని అంతరహస్యాన్ని బయట పెట్టేడు నవ్వుతూ.

"అమ్మ బ్రతికించారు. ఇక నాకు ఏ చింతా లేదు. హాయిగా మీసాన్నిధ్యంలో మీసేవ చేస్తూ విశ్రాంతి తీసుకుంటా" అంది కుసుమ తృప్తిగా.

"పాపం డిస్పెన్సరీలోని సామానంతా రెడ్‌క్రాస్ సంస్థకు ఎలాగూ ఇచ్చివేశాను కదా, హాయిగా విశ్రాంతి తీసుకుందామనుకుంటున్నావా! తీరిగ్గా కూర్చుంటే నీకు విశ్రాంతి ఉండదని నాకు తెలుసు. అందుకే బొంబాయిలో గవర్నమెంటు ఆసుపత్రిలో పిల్లల వార్డులో రోజూ మూడు గంటలు ఆనరరీ జాబ్ చేస్తావని ఒప్పుకున్నా; బొంబాయి వెళ్ళగానే నీవు జాయిన్ కావాలి" అన్నాడు.

"బావా, నిజంగానువ్వు దేవతామూర్తివే" అని కుసుమ అతని పాదాలను స్పృశించి కళ్ళకు అద్దుకుంది. ★



బుద్ధులుచెప్పవలసిన పెద్దల పద్ధతులు చూచి కర్తవ్యం తెలక మథన పడిన పసిహృదయం — గోపి

సినిమా

మన తారలూ - స్టూడియోలూ

చిత్రలోకం నిజంగా చిత్రమైనలోకం. అందలివ్యక్తులు రాజునుంచి తరాజు వరకు మరో ప్రపంచంలో వుంటారు.

దేశాటనం, రామ్రింలో పర్యటనవంటి స్వంతపనులకు త్వరగా తెమిలేందుకై కాల్ షీటుపై కాల్ షీట్లకు హాజరయ్యే తారలు; థియేటర్లు లభ్యంకానున్న ఆశాకిరణం పొటమరిస్తేనో, ఇతరచిత్రాలు విడుదలరద్దీ లేదని కింవదంతి చెవినబడతేనో చిత్రాలను త్వర త్వరగా పూర్తిచేసి తెరంపై వదలడానికి గాను రోజుకు పది పన్నెండుగంటలు పనిచేసే కళాకారులు; ఏకథలకు కనకార్షణ వుంటున్నదో నూదంటూ రాయిపుచ్చుకు బయలుదేరే రచయితలు, వారివెనుక నిర్మాతలు; కొత్తట్యూన్లకు వీనులు అంకితంచేసే సంగీతాభిమానులు; చిత్రాలకు "పరకాయ ప్రవేశం" (డబ్బింగ్) చేయించేవారు; డిస్ట్రిబ్యూటర్లకోసం అన్వేషించే నిర్మాతలు; అవకాశంవచ్చింది – ఆశాపరేఖలు కొంగుల అని ఆశాసౌధాలు నిర్మించుకొనే వర్ధమాన తారలు — ఇటువంటివారితో చిత్రరంగం, షికీ, నిత్యకల్యాణం పచ్చతోరణంగా కన్పిస్తుంటుంది.

ప్రొద్దున వొకపాత్ర, మధ్యాహ్నంనుంచి మరొకపాత్ర, ఉదయం ఒకరకం గుస్తులు, సాయంకాలం మరొకరకం గుసులు, ఉదయము సాయంకాలము రెండుచిత్రాలలో ఒకేపాత్ర ధరిస్తున్నా రెండురకాల వేషభూషణాలు అలంకరించుకొనే ఆరిసులు "మూడ్"లోకి రావడం నిజంగా విశేషమే. ఫ్లోర్ లో జరిగే సందాలు నిర్మాణబృందాన్ని హుషారెత్తించి బాధ్యతా నిర్వహణకు దురుపయోగం పెంచుతాం.

ఒక్కొక్క నటునికి మొదటి కాల్ షీట్ వేషంలో బెత్తెడు గడ్డం వుంటుంది. రెండవ కాల్ షీట్ కు ముఖమంతా అద్దంగా వుండాలి. ఇంకొకరు మొదటి కాల్ షీట్ లో సిరిసంపదలతో తులతూగిన వేషం ధరిస్తారు. మధ్యాహ్నంనుంచి వేరొక చిత్రంలో కటిక దరిద్రుని వేషానికి "మూడ్" మార్చుకొని వుండాలి. ఒక చిత్రంలో నాగుడుగా ఉదయం కాల్ షీట్ కు బూడిద గుమ్మడికాయవంటి తల, అట్లకాడ వంటి పిలక మేకప్ తో సిద్ధమవుతుంటారు. ఈ నటుడే ఇంకొక చిత్రంలో షడే వేషానికి, రెండవ కాల్ షీట్ కు హాజరై జుబ్బా, దుబ్బు జుట్టు దానికిపువ్వులచక్రం కట్టుకొని షాట్ కు రెడీకావాలి. ముల్లోకాలు తిరిగే ఈ నారదునికి తాను సేకరించిన వార్తలు చాలవట్లు. సెటుకు ఓ పోర్టబుల్ రేడియో సెట్టు తెస్తారు. అక్కడ కైలాసం సెటులో షాట్ కు రెడీ అవుతున్న సమయంలో "దిస్ ఈజ్ ఆలిండియా రేడియో, ది న్యూస్ రెడ్ బై..." అనే ప్రకటన వినిపిస్తుంటుంది.

"నరకాసురుడు" తాను బ్రతికివుంటేగానే ఓ టపాకాయలా మ్యాచ్ బాక్స్ వెలిగించి స్పెన్సర్ చుట్ట ముట్టిస్తాడు.

ఒకసారి ఓచిన్న స్టుడియోలోని ఫ్లోర్ లో రథం తోయవలసి వచ్చింది ఎంతవుంది తోసినా కదలలేదు. "కాస్త చెయ్యి వెయ్యండి" అని డైరెక్టర్ కోరగానే వేషంలోవున్న పంచపాండవులు, కౌరవులు

శ్రీ కృష్ణసాయి ఫిలిమ్సువారి "వీర జగ్గడు"లో పాతాళసుందరిగా మినుముంతాజ్.





అశ్వరాజ్ వారి "దీపావళి" చిత్రంలో సావిత్రి, రామారావు

"పంచకళల" పాటించి రథాన్ని నెట్టారు. "సృతిర ష్మిశు" కూడా రథంతో సేంగుకు వెళ్ళుతుంటే గాంధారి అమాంతం ముందుకు వెళ్ళి "వివయోగ్యాయి కొంచ కళ్ళు మూసుకు నెట్టు!" అని సినిమాటిక్ గా హెచ్చరించింది.

ఇటువంటి పరదాలతో నిండే సినిమా ఫ్లోర్ లకు దృష్టిని "ప్యాన్" చేద్దాము.

బుష్ షర్ట్ లో "రావణాసురుడు"

మద్రాసు వచ్చే ఏ "పెద్ద మనిషి" అయినా "గూయజ్ తూర్పులో కల గొప్ప స్టూడియో" అయిన వాహినీ-విజయా చలనచిత్ర క్షేత్రాన్ని సందర్శించక మానరు. ఫిన్నిష్ ప్రధాని డాక్టర్ వి. జె. సుక్సెలైనెన్ ఫిన్లెండ్ లోని పెద్ద టెలివిజన్ కేంద్రం ప్రతినిధి, ఫిబ్రవరి 21-వ తేదీన వాహినీ

విజయా కేంద్రాలను స్వయంగా చూశారు. మద్రాసు ఆర్థిక, విద్యాశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, పత్రికా ప్రతినిధులు కూడా వెళ్ళారు.

శ్రీ నాగిరెడ్డిగారు నగరంలో లేనందున ఆయన కుమారుడు శ్రీ వేణుగోపాల్ ఫిన్లెండు ప్రముఖులకు ఇతర అతిథులకు స్వాగతం చెప్పారు.

"షూటింగ్ చూడాలని సరదాగా వుంద" న్నారు ఫిన్లెండు ప్రధాని-రాజకీయాలనుంచి తాత్కాలిక విముక్తికి. కేపనల్ ఆర్ట్స్ వారి "సీతాకళ్యాణం" షూటింగ్ అప్పుడు జరుగుతున్నది. ఎన్. టి. రామారావుగారికి ఫిన్నిష్ ప్రధాని కోర్కె తెలియచేసి కబురు పంపారు. అప్పుడు రావణ వేషధారియైవున్న "సంపూర్ణ రామాయణం" ఫేమ్ రాముడు నందమూరి తారక రామారావు తన రౌద్ర ముఖాన్ని ఇక్కడ ఆనందరసమయం చేసి వేశారు. పిమ్మట "రావణుడు" బుష్ షర్టు వేషధారియై స్టేజ్ బయటకువచ్చి విశిష్ట ప్రతినిధులకు ప్రణమిల్లి లోనికి కొనిపోయారు.

అసమయంలో కాంతారావు నారద పాత్ర ధరించివున్నారు. కన్నడ సరోజ మండోదరి మేకప్ వేసుకొంటూ వున్నారు. నారదుని వేషంగురించి, తంబూరా ప్రాముఖ్యం గురించి, దర్బారు సెట్టింగ్ గురించి అప్పుడు ప్రధాని అడిగారు. ఈ సెట్టింగ్ పౌరాణిక సంప్రదాయాలకు అనుగుణంగా వున్నదా? అని ప్రధాని అడగగా, ప్రాచీన దేవాలయాలను. మందిరాలనుపరీక్షించి సెట్టు నిర్మించామని "లంకేశ్వరుడు" చెప్పారు.

ఫిన్నిష్ ప్రధాని రాక తెలియగానే మండోదరి మందగమనంతో వచ్చింది. "అమ్మాయీ అన్ని అలంకారాలు వేసుకువస్తే నీనటన చూడాలని ఉవ్విళ్ళూరుతున్నాము" అని ప్రధాని అన్నారు. బి. సరోజ కొంచెం సిగ్గుతో ముఖాన్ని లలిత హస్తాలతో కప్పుకొని చెర చెరా వెళ్ళిపోయింది. తర్వాత ప్రధాని కాసేపు షూటింగ్ తిలకించారు.

అనంతరం అతిథులకు మాయా ఛాయా గ్రహణం మహిమ చూపే కొన్ని చిత్ర భాగాలు, విజయావారి చిత్రాలలోని కొన్ని భాగాలు ప్రదర్శించారు.

కొబ్బరినీటితో కడుపు చల్లబడగా అందరూ స్టూడియో గడప దాటారు.

సరస్వతితో జమున "కుస్తీ"

"మాయింటి మహాలక్ష్మి" మహిమవల్ల జమునకు కరుణరసప్రధానపాత్రలు కొల్లలుగా వస్తున్నవి. "మాగోపి" "ముద్దుబిడ్డ" తెలుగుచిత్రాలు చూచిన ఒక మహారాష్ట్ర దర్శకుడు తనూహించిన పాత్రకు జమునే కావాలని పంతంపట్టారు. "నోబడీస్ ఛైల్డ్" అనే ఇటాలియన్ చిత్రం దృష్టిలో పెట్టుకొని ఈ దర్శకుడు (శ్రీ దాదా మిరాసి) తమిళంలో "కలైలిన్ ఉళ్ళం" అనే చిత్రం తీస్తున్నారు. ఆ ఇటాలియన్ చిత్రం పోకడలలోనే బి.ఆర్. ఛోప్రా "ధూల్ కా ఫూల్" అనే హిందీచిత్రం నిర్మించారు. నిన్న మాలాసిన్హా, నేడు జమున దాదాపు ఒకేరకం పాత్ర తీసుకొన్నారన్న మాట. "ధూల్ కా ఫూల్" లో మాలాసిన్హా ఒక కాలేజి విద్యార్థిని, నైపిసు. తమిళ చిత్రంలో జమున



వరలక్ష్మీ పిక్చర్స్‌వారి 'ధర్మమేజయం'లో జమున.

★ తారలూ - స్టూడియోలూ ★

ధరించిన పంతులమ్మ భూమిక. జమున, బాలాజీ నటిస్తున్న "ఉత్తమ ఇల్లాలు" అనే ఒక తమిళ చిత్రంలో జమున ధరిస్తున్న పాత్ర "మాయింటి మహాలక్ష్మి" లో వంటిది. తమిళం డైలాగులను జమున తెలుగులో వ్రాయించుకొని భావయుక్తంగా కంఠస్థం చేస్తున్నారు.

ఈమధ్య జగపతివారి "అన్నపూర్ణ" సెట్ పై జమునతో ముచ్చటించినప్పుడు డైలాగులలో ఆమె చూపుతున్న శ్రద్ధ అచ్చెరువు గొల్పింది. ఆరోజు అన్నపూర్ణకు సెట్ పై పని చాలా స్వల్పంగా వున్నందువల్ల జమున తమిళం చిత్రాలు డైలాగ్స్ తెచ్చుకొని మననం చేసుకోవడం చూస్తే "తమిళ సరస్వతి" తో పుస్తె పటి ఇక్కడే పట్టికొట్టించినట్లు తోచింది. "ఉత్తమ ఇల్లాలు" చిత్రనిర్మాణం దాదాపు పూర్తికావచ్చింది. "కడెలిన కుళందై" ఆరురీళ్ళకు పైగా తయారైంది. "అన్నపూర్ణ"లో నాలుగు భిన్న పాత్రలను జమున నిర్వహించారు. 16 రీళ్ళకుపైగా షూటింగ్ జరిగిన ఈ తెలుగుచిత్రం ఏప్రిల్ మొదటి వారంలో విడుదలకావచ్చు.

"తెలుగు, తమిళ, కన్నడ చిత్రాలలో నటించారు. మరి హిందీమాటేమిటి? ఆమధ్య సి. రామచంద్ర ఒకహిందీ చిత్రానికి రాయబారాలు జరిపారటకదా!" అని అనగా ఆ ఆఫర్ వచ్చినమాట చాలావరకు నిజమే నన్నారు-ప్రకాశవదనం పెట్టి. మరికొందరు హిందీ నిర్మాతలు కూడా చెక్కుబుక్కులు పట్టుకు వచ్చారన్నారు మందహాసంతో. ముత్యాలు వొలికిస్తూ. అంతలోనే గంభీర ముద్ర దాల్చారు.

హిందీరంగం అనగానే ముందువెనుకలు చాలా చూసుకొని మరీ ప్రవేశించాలనే అభిప్రాయంలో ఈ అవివాహిత ఉన్నట్లు తోస్తున్నది. తనకిచ్చేపాత్రకంటె కూడా కంపెనీ స్థాయి, దర్శకుని నేర్పు ఎన్నో చూచుకొని కానీ బొంబాయికి బయలుదేరే ఉద్దేశం లేనట్లు ఆమె ముఖవళికలు స్ఫురింపచేశాయి. మద్రాసులో కమిట్‌మెంట్స్ పూర్తిగా సంతృప్తికరంగా పరిష్కరించి దక్షిణభారతంవారికి యిబ్బంది లేకపోతేనే "ఛలో బొంబాయి" గీతాగానం చెయ్యదలచినట్లున్నారు.

చంద్రమండలానికి నరసరాజు "రాకెట్"

"యోగి వేమన" తెలుగు చిత్రంలో నటించిన రాజమ్మ బాలకోసం తెలుగు, తమిళ, కన్నడ భాషలలో నిర్మిస్తున్న "పిల్లలు తెచ్చిన చల్లనిరాజ్యం"లో ఒక అపూర్వ సన్నివేశం చిత్రీకరించబోతున్నారు.

తెలుగు చిత్రం రచయిత శ్రీ డి. నరసరాజుగారిని కలుసుకొన్నప్పుడు చంద్రమండల స్వరూపం గురించి రష్యన్ శాస్త్రజ్ఞులకంటె తీక్షణంగా పరిశోధిస్తున్నారు. అనేక గ్రంథాలు, చిత్తరువులు, పత్రికల వార్తలు సాకల్యంగా పరిశీలిస్తున్నారు. బాలలు చంద్రమండలానికి వెడతారు. చంద్రమండలంలో వారి అనుభవాలను తెలుగు పలుకులలో ఎలా పెట్టాలా అని వాస్తవికతకు విలువనిచ్చే ఆ రచయిత ఆలోచిస్తున్నారు. చంద్రమండలం సెట్టు గురించి ముందు దీర్ఘంగా పరిశోధిస్తున్నారు. "డెస్టినేషన్ మూన్" వంటి అమెరికన్ చిత్రాలను కూడా చూచారు.

త్వరలో భరణీస్టూడియోలో చంద్రమండలం సెట్టు వేయబోతున్నారు.

మీ డైలాగులు పిల్లలు బాగా చెప్పగలుగుతున్నారా? అని ప్రశ్నించగా కళాపరిషత్ బహుమాన గ్రహీత "భేషుగ్గా" అని జవాబిచ్చారు.

'ఇద్దరు ముగ్గురు పిల్లలతో వేగటమే కష్టం కదా! డజన్లకొద్దీ బాలలతో చిత్రం ఎలా సాగిస్తున్నారండీ?' అంటే ఒక్కొక్క సన్నివేశంలో మూడు నాలుగు వందలమంది పిల్లలుకూడా వున్నట్లు, వారంతా క్రమశిక్షణతో మెలగుతున్నట్లు చెప్పారు. చంద్రలోక దృశ్యాన్ని బహుశా రంగులలో తీస్తారు. దర్శకుడు బి. ఆర్. పంతులు



సరళచిత్రవారి 'మగవారి మాయలు' చిత్రంలో రాజనాల, కృష్ణకుమారి

గ్లామర్ వచ్చునని ఆవుండని ఈ జానపద చిత్రం తమిళంలో కొత్త పంథా గ్రహించవచ్చు.

కళ్యాణ్యరచనలో డి. వి. నరసరాజు గారి విశిష్టత నిరూపించిన "పెద్దమనుషులు" బొంబాయిలో "పతంగ్" (హిందీ) పేరిట తయారవుతున్నది. రాజేంద్ర కిషన్ అంతటి వాడు రాజుగారి సంభాషణ చాతురి తెలుసుకొని ముగ్ధుడైనాడు.

పలురూపాల గుమ్మడి
"పండిన కలలు"

కొద్దిరోజుల క్రితం వాహినీస్టుడియోస్‌లో వీనస్ పిక్చర్స్ వారి "పెళ్లి కానుక" షూటింగ్‌లో పాల్గొని వచ్చిన గుమ్మడిలో ఎప్పటికంటె ఎక్కువ ఉత్సాహం తొంగి చూచింది.


ఏ నటుడైనా తనకు వచ్చిన భూమికను ధరించినప్పుడు — విశిష్టంగా ధరించినప్పుడు, తన తరహాకు కొత్త అయిన పాత్రను సమర్థంగా నిర్వహించినప్పుడు — ఆయన పొందే ఆనందానికి అవధులు వుండవు, లోతులు తెలియవు.

"కులదైవం"లో మమ్మల్ని ఏడిపించారు" అన్నాను "నటునికి అంతకంటె సంతోషమేముంది?" అని టక్కున జవాబిచ్చారు. రత్నం పాత్ర నిర్వహణలో తనను తానే మరచిపోయానన్నారు.

"పిచ్చిపుల్లయ్య" భూపాలరావు, "నమ్మినబంటు" భుజంగరావు, "సతీతులసి" జలంధరుడు, "రాజమకుటం" ప్రచండుడు ఈతరహా పాత్రలలో గుమ్మడి "హోమ్లీగా ఫీల్" అవుతారా? అసలేది పెద్ద సందేహం. కరుణ, శాంత, రౌద్ర, భయానక రసాలను సమప్రతిభతో ఎలా ప్రదర్శించ గలుగుతారనేది తెమలని సమస్య.

ప్రచండుడు పాత్ర తన తరహాకు కొత్తదన్నారు. ఏ తరహా పాత్రలకైనా ఇట్టే ఇమిడిపోవడానికే తపస్సు చేస్తున్నానన్నారు. "రాజమకుటం"తో ఆయన తపస్సు ఫలించిందంటే అతిశయోక్తి కాదు. భిన్న పాత్రలను విశిష్టంగా నటించిన చిత్రాలు ఒకేసారి ప్రదర్శితమౌతూ వుంటే చూడాలని ఆయన కలలు గన్నారు. మార్చి నెల్లద లేదీ మంచి "కులదైవం" కూడా విడుదల కావడంతో లారెన్స్ ఒలివియర్‌ను సమీపిస్తున్న ఈయన కలలు మరొకసారి కటిక సత్యం కాబోతున్నది.


—సుబ్బారావు.



రెండు కొత్త సినిమాలు:

బి. ఎన్. "మూడవ తరగతి రైలుపెట్టె" చిత్రం

నాగరికుల అనాగరికతపై హిందీచిత్రం



బి.ఎన్.ఆర్.

శ్రీ బి. ఎన్. రెడ్డిగారు ఆమధ్య విలేఖరులతో గోష్ఠి జరుపుతూ "అందమైన మూడవ తరగతి రైలుపెట్టె" తయారు చేస్తున్నామన్నారు. ఈ పెట్టెను (వాహినీ వారి జానపద చిత్రం "రాజమకుటం") ఆంధ్రప్రదేశ్ అంతటా ఈసరికి చాలామంది పరికించి వుంటారు.

శ్రీ బి.ఎన్. తలపెట్టిన తొలి జానపదచిత్రమిది కాబట్టి మూడవతరగతి రైలుప్రయాణీకులకు చిత్రం తీస్తున్నామని ఆ మేధావి అలా ఛలోక్తి విసిరారు.

రాజకుతంత్రాలు, అవి సృష్టించే విషచక్రాలు, వాటిని ఛేదించే మహోపాయాలు - వీటతో వీరి జానపద చిత్రం కథ చిత్రంగా సాగిపోతుంది. మధ్య మధ్య స్వప్న దృశ్యాలు, జానపదరీతి పాటలు, ముసుగువీరుని సాహస కృత్యాలు ప్రేక్షక జనసామాన్యాన్ని మురిపించే తీరు.

ప్రచండుని దుర్మార్గం నైపుణ్యంపై ఆయన అన్న గంగాధర మహారాజును వధించడంతో చిత్రం ప్రారంభమౌతుంది. తనకుమారుడూ, తల్లి లేని బిడ్డఅయిన భజరంగుడు రాజు కావాలనే ఆశతో ప్రచండుడు పచ్చినెత్తురు తాగడానికి కూడా వెనుదీయడు. ఋషి ఆశ్రమం నుంచి తిరిగివస్తున్న రాకుమారుని హతమార్చడానికి కూడా ప్రచండుడు సర్వసన్నాహాలు చేస్తాడు. మెళకువతో వున్న రాకుమారుడు (ఎన్.టి) గండంనుంచి తప్పించుకొని ప్రమీల అనే ఓ పల్లెపిల్ల (రాజసులోచన) ప్రేమకు పాత్రుడౌతాడు. అయితే ఈమెకు రాకుమారుని నిజవృత్తాంతం తెలియదు. ఓ పరదేశి అనుకొంటుంది.

ప్రచండుడు, క్రూర కృత్యాలన్నీ రాకుమారుని పేరుతో సాగించడంవల్ల ప్రమీలతోసహా ప్రజలు యావన్మందీ రహస్యోద్యమానికి సన్నద్ధులౌతారు. రాకుమారుని వధించడం వీరి పరమలక్ష్యం.

రాకుమారుడు రాజమందిరంలో వెర్రివానిగా నటిస్తూ బాబాయిబుర్ర చెడగొట్టుతాడు. ఈయన పన్నాగాలను ఎక్కడికక్కడ పటాపంచలు చేస్తాడు. పల్లెలలోను విప్లవవీరులమధ్యా పరదేశిగాను, "నల్లత్రాచు" అనే మారువేషంలోను సంచరించి ప్రజాభిమానం చూరగొంటాడు. అయితే ప్రమీలను ప్రేమించిన శూరసేనుడు ప్రజాద్రోహిగా మారి, "నల్లత్రాచు" నిజవృత్తాంతాన్ని ప్రచండునికి చెప్పివేస్తాడు. ఒక విప్లవ వీరుని (శివరావు) మాయోపాయంవల్ల ప్రచండుడే శూరసేనునికి మంగళగీతం పాడిస్తాడు. రాకుమారునికి జలగండం పెట్టి, రాజమాతకు మతిభ్రమణం తెప్పించి భజరంగునికి ప్రచండుడు పట్టాభిషేకం చేస్తూ వుంటాడు. ప్రమీల సహాయంతోను, విప్లవవీరుల సహాయంతోను రాకుమారుడు మృత్యుగహ్వరంనుంచి తప్పించుకొని ప్రజాకంటకుని పరిమార్చి ప్రజాభీష్టంప్రకారం పట్టాభిషిక్తుడౌతాడు.

శ్రీ బి. ఎన్. చెప్పినట్టు ఇది నిజంగా మూడవతరగతి రైలుపెట్టె. అయితేయేం, అంతా అందంగావుంది. పాలరాతిచప్టా. సెయ్యి వోలికితే చక్కగా ఎత్తవచ్చు. 'పాత్రలు' చక్కగా అమర్చారు. ఆ ప్రచండుడు వున్నాడే - వాడు రైలుపెట్టెలో ముందుఎక్కి, తన కొడుక్కి పడకపర్చి ప్రతాపునికి చోటే యివ్వలేదు! తోటి ప్రయాణికులూ - ప్రతాపుడూ కలసి ఆ టిక్కెట్ లేని (పరిపాలనార్హతలేని) ట్రావెలర్ ప్రచండుని యమలోకాధికారికి అప్పగిస్తారు.

ఈ "మూడవతరగతి రైలుపెట్టె" ప్రయాణీకులలో కుర్మాడి కుటిలనీతిని, దుష్టబుద్ధిని, గోముఖవ్యాఘ్ర లక్షణాలను చక్కగా ప్రదర్శించారు. ఒకటి రెండుచోట్ల కోట వచ్చినట్లుగా నటించారుకాని అది లేకపోతే లారెన్స్ ఒలీవియర్ ను జ్ఞప్తికి తెచ్చారని చెప్పవచ్చు.

వీరత్వాన్ని, వంచనను ప్రదర్శించడంలో రామారావు మేటి అనిపించుకొన్నారు. వయసును జయించిన కన్నాంబ కంఠం, హావభావాలు పాత్రోచితంగా వున్నవి. పగపట్టిన పడతిగాకంటె ప్రణయవలలో పడిన పడచుగా రాజసులోచన రాణించింది. శూరసేనుని పాత్ర స్పష్టంగా లేదు. సృష్టిలోనే లోపం వుంది. ప్రమీలను అతడు ప్రేమిస్తున్నట్లు ఎస్టాబ్లిష్ చేస్తే రాజనాల నటనకు పూర్తిఫలితం వుండేది. భజరంగుని పాత్రను, కనీసం ప్రేక్షకులకైనా, సందేహాతీతంగా సృష్టించలేదు. అందువల్ల పద్మనాభం నటన పరిమితి దాటిందనే అభిప్రాయం కలగక మానదు. ఇంకా శివరావు, శివరామకృష్ణయ్య తమ పాత్రలకు న్యాయం చేకూర్చారు.

వరదరాజుగారికలం కత్తికంటె పదునుగా సాగింది. కృష్ణశాస్త్రి, కొసరాజు, నాగరాజుగారల పాటలలో ఒక్కటితప్ప అన్నీ పామరజనానికి పసందుగా వున్నవి. వేణు ఎన్నుకొన్న ఫణితులలో "ఎవడున్నాడో ఎక్కడున్నాడో" వాడవాడలలోను ప్రతిధ్వనించగలదు.

శ్రీ బి. ఎన్. రెడ్డి దర్శకత్వం ఎక్కువ ప్రేక్షకులను నిశ్చేష్టులను చేసివేసింది. అలాగే అంతంకూడా. చిత్రకథనంలో కొన్నిచోట్ల

దుస్తులపై మరకకు విమానంలో తెచ్చిన మట్టి

వాస్తవికతకోసం బ్రిటిష్ ఫిలిం నిర్మాతలు ఎంతటి శ్రమ తీసుకొంటారో క్రింది ఉదంతంవల్ల విదితం కాగలదు.

ఇంగ్లండులోని ఎల్‌స్ట్రీ స్టూడియోలో "ది సన్‌డౌనర్స్" ("The Sundowners") అనే ఆంగ్ల చిత్రం నిర్మిస్తున్నారు. లోగడ కొన్ని ఔట్‌డోర్ ఘట్టాలను ఆస్ట్రేలియాలో చిత్రీకరించారు. ఇప్పుడు ఇన్‌డోర్‌లో కొన్ని దృశ్యాలు షూట్ చేస్తున్నారు. ఆస్ట్రేలియాలో షూటింగ్ జరిగినప్పుడు నటీనటులు డెబోరాకెర్, రాబర్ట్ మిచిమ్‌ల దుస్తులకు ఎర్రమట్టి మరకలు వున్నవి. అవే మరకలతో ఇప్పుడు ఇంగ్లండులో ఎల్‌స్ట్రీస్టూడియోలో షూటింగ్ జరగవలసి వున్నది. మరకలు యదార్థంగా కన్పించేనిమిత్తం ఆస్ట్రేలియానుంచి విమానంలో సిమెంటు బస్తాడు ఎర్రమట్టి తెప్పించి దుస్తులకు అవసరమైన చోట్ల పూసి షూటింగ్ సాగిస్తున్నారు.

ఒక సినిమాకోసం తెప్పించిన ఎర్రమట్టి భూగోళంలో దాదాపు సగం చుట్టి విమానంలో వచ్చినదన్నమాట.

ఫాంగ్ పాలు పై నీళ్లు చల్లి వట్టనిపించింది. రాకుమారుడు పిన తండ్రిపై మొదట తిరగబడి కత్తికత్తి అడ్డు వెయ్యబోగా తల్లి (కన్నాంబ) తప్పక వచ్చుతుంది. ప్రజలు విప్లవానికి సమాయత్తులైనట్లు డైలాగ్ లో చెప్పి ఉడుకురక్తానికి ఐస్ ఇంజక్షన్ ఇస్తుంది. ఆ ప్రజావిప్లవాన్ని, కొంటనే, పిక్టోరియల్ గా రెండు మూడు మాబ్ సీన్సుతో వడివడిగా చూపినట్లయితే చిత్రానికి, కథకి ఇంకా పుష్టివచ్చేది. దాదాపు చిత్రాంతంలో కూడా రాకుమారుడు పినతండ్రితో దెబ్బకు దెబ్బ అని బిగ్గరగా ప్రకటించి హఠాత్తుగా మహోన్మాదిగా ప్లేటు మారుస్తాడు. (మహాకుతంత్రుడు అయిన ప్రచండుడు అనుమానించడు.) ఆసమయంలో నాట్యకత్తె పాటకు ప్రేక్షకులు ఆత్రంగా ఎదురుచూస్తూవుంటే నిమిషంలో పాట ఆగిపోతుంది. ప్రమీల-పరదేశి వరఫ్ కల్లత్రామ వరఫ్ రాకుమారునిమధ్య ప్రేమ చిక్కులుపడిన దారమైనది.



"ధూల్ కా ఫూల్" హిందీచిత్రంలో నందా

చిత్రకథనంలో ఇలా చాలా మెలికలు వున్నవి. శ్రీ బి. ఎన్. రెడ్డి మెళకువ వహించి ఒక్కొక్క పీటముడిని అవసరమైనప్పుడు విప్పుతూ జనరంజకంగా చిత్రం తీశారు.

కత్తియుద్ధాలు, మునుగువీరుని సాహస కృత్యాలు, భజరంగుని యూధచర్యలు వంటివి "మూడవతరగతి రైలు పెట్టె" కావచ్చు. కాని కృష్ణన్ శబ్దగ్రహణం, కొండారెడ్డి ఛాయాగ్రహణం, శేఖర్ కళాదర్శకత్వం ఎయిర్ కండిషన్డ్ రైలుపెట్టెకు మించి అందంగావున్నవి. ఇటువంటి రైలు పెట్టెకు వేసిన ఇంజన్ పాటకుల కూడలి. ఘంటసాల, మాధవపెద్ది, రేడియో మలిక్, కృష్ణవేణి, లీల, సుశీల సంగీతం కలకత్తా వరకు ప్రయాణంచేసినా మరువలేము.

"ధూల్ కా ఫూల్"

ఇద్దరూ అవివాహితులు. నాగరికులు. వీరు చేసిన మొదటి తప్పు కౌమార్యదశకానికి లోను కావడం. వీరిలో యువకుడు (రాజేంద్ర కుమార్) చేసిన రెండవతప్పు తండ్రిమాటకు జవదాటలేక ఇంకొకరిని (నందా) వివాహమాడడం, మూడవతప్పు కౌమార్యదశకంవల్ల జనించిన పాపను అడవిలో వదలమని సలహాయివ్వడం. యువతి (మాలాసిన్హా) చేసిన రెండవతప్పు తన అక్రమ సంతానాన్ని అడవిలో వదలడం, మూడవతప్పు. గత చరిత్రను మర్చిపోయి ఇంకొకరిని (అశోక్ కుమార్) వివాహమాడడం. ఈ తప్పులన్నింటిని సుఖాంతంగా ముగించేసే, సూత్రధారీ అబ్దుల్ చాచా (మన్మోహన్ కృష్ణ) అనే దయామయుడు. అడవిలో దొరికిన పాపను పెంచుతాడు. పాపకు పాపంచేసిన యిద్దరికీ కనువిప్పు కలుగజేస్తాడు.

ధూళిలో పుట్టిన ఈ కుసుమ విశాపగాథే "ధూల్ కా ఫూల్" హిందీ చిత్రం. మద్రాసు, హైదరాబాద్, విజయవాడల్లో ఈ చిత్రం ప్రదర్శించబడుతున్నది.


మాలాసిన్హా, మన్మోహన్‌కృష్ణ, నూతన బాలనటుడు సుశీల్ కుమార్ ల నటన, ధరమ్ ఛాయాగ్రహణం ఈ చిత్రంలో ప్రత్యేకించి పేర్కొనదగినవి. దర్శకుడు యాష్ ఛోప్రా.

అనాగరికంగా వ్యవహరించే నాగరీకులకు ఈ కథ ఒక గుణపాఠం కాగలదు. ★

* * *

శ్రీ కృష్ణసాయి ఫిలింస్ వారు "వీర జగ్గడు" జానపద చిత్రాన్ని అతి త్వరలో సమర్పించబోతున్నారు. ఈ చిత్రంలో కత్తి యుద్ధాలు, మాయలు ఏ. ఎం. రాజా, సుశీల, జిక్కీ, రాణి, ఏ. పి. కోమల, కె. అప్పారావు పాడిన పాటలు, ప్రత్యేకాకర్షణలు. మాటలు, పాటలు: ఆగ్రద. సంగీతం: పామర్తి. దర్శకుడు: చంద్రకాంత్ నిర్మాత: యర్రా అప్పారావు.

సమాజాన్ని నవపథంలోకి నడిపించ యత్నించే ఇతివృత్తంకల ఝాన్సీవారి 'జన్మహక్కు' తెలుగుచిత్రం 11 రీళ్లు తయారైంది. ఈచిత్రం దర్శకులు రమణారెడ్డి, మహతి. రచన రామ్‌నంద్, కళ-తోట, నృత్యం-వెంపటి, కెమెరా-పి. గోపాలరావు. పి. ఎస్. ఆర్. హేమలత, రమణమూర్తి. నాకనాథ్, డాక్టర్ శివరామకృష్ణయ్య, రాజగోపాల్, రాజశ్రీ, ఆర్. సుజాత ప్రభృతులు తారాగణంలో కలరు. ★



1959 సంవత్సరం గడిచిపోయింది. జీవిత భీమా కార్పొరేషను పంచవర్ష ప్రణాళికలోయిదే ప్రథమ వత్సరం. ఈ సంవత్సరంలోనే జీవిత భీమా కార్పొరేషను పూర్తిచేసిన క్రొత్తవ్యాపారం

రు. 428,00,00,000 లకు పైగా వుంది

గత సంవత్సరములో అన్ని రంగాలలోను దేశ సౌభాగ్య సంపదలు అభివృద్ధిచెందాయి. దేశంలోని అనేక క్రొత్త క్రొత్త ప్రాంతలలో భీమా సందేశాన్ని వినిపిస్తూ ఎక్కువమందికి జీవితభీమా సౌకర్యాన్ని కలిగించి, ఆర్థిక రక్షణ కలిగించాలనే తన దృఢసంకల్పాన్ని నెరవేర్చడంలో జీవిత భీమా కార్పొరేషను కూడా ఉత్సాహంతో ముందుకు పురోగమించింది. విజయాన్ని సాధిస్తూనే వుంది.

తమ పిల్లల విద్యాభ్యాసమునకు వివాహానికి జీవిత ప్రారంభమునకు, అకస్మాత్తుగా అనుకోని కీడు సంభవిస్తే కుటుంబానికి కావలసిన అవిచ్ఛిన్నమైన రాబడికి, తమ వృద్ధాప్యంలో సుఖంగా జీవించడానికి తోడ్పడగలదని ప్రజలు గ్రహింపవది.—

జీవితభీమా తప్ప వేరొకటి లేదు

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(2-వ పేజీ తరువాయి)

వనితాలోకం

"వనితాలోకము"లో ప్రచురించుచున్న వ్యాసాలు చాలా బాగుంటున్నాయి ప్రతి వ్యాసంలో ఆడవారికి కావలసిన సలహాలు, విమర్శలు వుండుటచేత రాబోయే పత్రిక కొరకు ఆత్రుతతో ఎదురుచూడవలసి వస్తున్నది. "పిల్లల పెంపకం"ను గూర్చి కూడమంచివ్యాసము వేసిన బాగుంటుందని తలచెదను.

వి. వెంకటసుబ్బయ్య, హైద్రాబాద్.

* * *

ఉమ్మడి కుటుంబాలు

24-2-60పత్రికలో సోదరి కమలా చంద్రశేఖర్ గారు వ్రాసిన "ఉమ్మడి కుటుంబాలు" అనేవ్యాసము నాకెంతో నచ్చింది. రచయిత్రికి ఆంధ్రపత్రిక ద్వారా నా అభినందనలు తెలియజేయగలరు.

కాంతాకారు ముంగిమోహన్, ఖమ్మం.

* * *

"ఉమ్మడి కుటుంబాలు" అనువ్యాసము చాలా బాగుంది. రచయిత ఉమ్మడి కుటుంబాలను గుమ్మడి తీగతో, "పెద్దల ప్రభుత్వముతో" చాల చక్కగా పోల్చి వ్రాశారు. రచయిత చెప్పినట్లు యీ కాలములో ఉమ్మడిగా జీవించటం చాల కష్టము. ద్వేషముతో అనుమానాలతో విడిపోయిన ఛిన్నాభిన్నమైన సంసారాలకు యీ వ్యాసము మంచి గుణపాఠం నేర్పుతుంది. ఉమ్మడిగా జీవించటానికి కుటుంబాలకు యీ వ్యాసం "మార్గదర్శి" కాగలదని ఆశ. రచయితకు నా ధన్యవాదాలు.

క్రోసూరు నాగేశ్వరరావు,
చింతలపూడి.

* * *

ఉమ్మడి కుటుంబాలు కొత్తకోడళ్ళకు గుణ "పాఠశాలలు" యను విషయము నిజమని నిరూపించారు. గృహనీతి, ఉమ్మడి సంస్థానము ఉపేక్ష, అపేక్ష మొదలగు అంశములు చాలా బాగున్నవి.

ఎం. ఎస్. ప్రసాదు, నాసైరు.

* * *

ఉమ్మడి కుటుంబాలు వ్యాసం చాలా బాగావున్నది. ఆధునిక యుగంలో వేరింటి కాపురములను ప్రోత్సహిస్తున్న యువతీ యువకులకు యిది చాలా నీతిదాయకంగా వుంటుంది. వేరింటి కాపురములను ప్రోత్సహించే పెద్దలకుకూడా వ్యాసములు చదివి కష్టనష్టములు తెలుసుకొన వీలుగా వున్నది.

వంక శేశ్వర్లు, పత్తెనపల్లి.

* * *

"ఉమ్మడి కుటుంబాలు" అనే వ్యాసం నన్ను ముగ్ధుణ్ణి చేసిందంటే మీరునమ్మండి. అందులో ఒకపేరా (ఉమ్మడి సంస్థానం) అనేది చదువుతున్నప్పుడు నా కళ్లంట ఆనందబాష్పాలు చెమర్చాయి. నిజంగా నేను పరవశుణ్ణి అయినాను. (నేనూ ఉమ్మడి కుటుంబంలో సభ్యుణ్ణే) ఈ వ్యాసం ప్రకటించిన వారపత్రికకి, రచయిత్రికి నా ధన్యవాదాలు అర్పిస్తున్నాను. సెలవు.

ముండక శ్రీనివాసరావు, హైద్రాబాదు.


* * *

'ఆడవారి ఆడంబరం' అనే వ్యాసం చాల బాగుంది. 'మింగ మెతుకు లేకున్నా మీసాలకు సంపెంగ నూనె' అను తరహాలో మాట్లాడే వారిపై, ఈ వ్యాసం బాగా పని చేస్తుందనుకుంటూ, ఇటువంటివ్యాసం వ్రాసిన భైరవభట్ల లీలా సీతారామ్‌గారికి, ఈ పత్రిక ద్వారా నా అభినందనలు తెల్పుతున్నాను.

యస్. వరలక్ష్మి, బరంపురం.

★

ఆంధ్రపత్రిక గళ్లనుడికట్టు 19



అడ్డం:

1. ప్రేమలో సంగీత విశేషము.
2. తీరంలో ఇసుమంతకన్నా ఎక్కువగానే ఉంటుంది.
4. వ్యర్థమైన కోరిక!
6. మహాభారతంతో కలిసి ఇవి అయిదు.
7. యజ్ఞంలో ఒకవిధమైన పూజ.
8. యాదవుల అమరికలో గౌరవం.
9. 6 అడ్డంలోని ఒక గ్రంథంలో ప్రసిద్ధికెక్కిన ఇల్లు.
10. కోతులలో చిక్కుపడితే మంచానికి పనికి వస్తుంది.
11. రాత్రులు కాని విరోధాలు.
12. పారి కలగా పులకం.
14. మాట!
15. మూడైనా ఒకటైనా పెట్టి పిలవచ్చు!

నిలువు:

1. పిడికిలిముందు రాసే ఒకపిడి వస్తుంది.
3. కత్తికన్నా పదును ఎక్కువ అనవచ్చేమో!
5. అన్నా తమ్ములిద్దరూ.
6. అన్నాన్ని సున్నంగా మార్చాడని ప్రతీతి.
11. కోసుకుంటుంది.
13. మీకూ మీ తాతగారికీ మధ్యనున్న భేదం!

18-వ నుడికట్టుకు జవాబులు

1 కుం	త	ల	ము	■	2 గ	డి	యా	3 రం
కు	■	■	■	■	■	■	■	ప
4 మ	త	ల	5 బు	■	6 శై	వా	ల	ము
■	■	■	ర	■	ల	■	■	■
7 స	త్యం	వ	ద	■	8 జ	న	ము	9 ఘ
ప్త	■	■	■	■	■	■	■	న
10 మి	ను	వా	11 క	■	12 మో	ద	క	ము
■	■	■	13 రి	14 వా	జు	■	■	■
■	■	■	■	సి	■	■	■	■

సంపాదంలో వినోదం

(13-వ పేజీ తరువాయి)

గాయి. ఆమాకీ దొరకలేదుగాని. తిరిగి మరో ప్రశ్న వరంపరకు తట్టుకోవలసి వచ్చింది!

'ఏంకీ పత్రిక్కిచ్చావుటకీ"

"ఏమయ్యిందికీ"

"పత్రికవారు ఏమయినా సమాధానమిచ్చారాకీ"

"నీచాదసం చెప్పితే విన్నావాకీ"

"పట్టుకుపోయినవాడు...ఇదుగో అన్నీ అని ఇసాలయ్యాకీ"

"పోలీసు రిపోర్టయినా ఇచ్చావుకాదు!"

"ఇప్పుడేంచేస్తావ్‌కీ"

"పానీ! ఓటని చేసావేమిటికీ ఖరీదయిన వత్రాలు అందులో ఉన్నాయని, అవి ఇచ్చిన చాలును. పెద్ద బహుమతీ అనీను. చూసుకో వేంలో పడాడు దొంగ. ఎలా ఉంది.

బెడ్డిగ్ పోయి నెలలు నెలలు గడిచినా, పోయిన బెడ్డింగ్ గొడవ తగ్గలేదు. ప్రశ్నలతో గ్రామంలోని ప్రజ అంతా నన్ను పీకేసున్నారు. ఈ ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేక చిక్కు పగమయ్యాను!

వేణుగోపాలం దగ్గరకు పరిగెత్తాను. వెళ్ళి ...'మాడు, స్నేహితుడా! బెడింగ్ పోయి నందుకు కాదు గాని, ఈ యక్షప్రశ్నలకు సమాధానమియ్యలేకుండా ఉన్నాను. దీనికి తరుణోపాయం చెప్పు!" అన్నాను.

అతను ఆలోచించాడు. మాతి బాగా ముందుకు పెట్టాడు. వెనక్కు వొర్లబడ్డాడు. కుర్చీప్రక్కనున్న మంచినీళ్ళు తాగాడు. ఇంటికప్పు కేసి మొహం నిల్పాడు. కళ్ళు మూశాడు. తెరిచాడు, నన్ను చూశాడు. మళ్లీ సమాధిలోకివెళ్లాడు. స్వామి తిరిగివచ్చి మనలో పడి అన్నాడు....

"దీనికి ఒకేఒక మార్గమున్నది..."

నేను ముందుకువంగిచూస్తున్నాను. మహా ప్రసాదం అన్నట్లు వినసాగాను. "...తిరిగి పత్రికలో ప్రకటించు పోయిన బెడ్డింగ్ దొరికిందని. కృతజ్ఞత అనీను..."

ఆలోచించాను. వేణుగోపాల్ తెలివైన ఆలోచనచేశాడు. నాలుగురోజులుపోయాక ప్రకటన ఇవ్వాలనుకుండి. "పోయిన బెడ్డింగ్ దొరికింది. వెంకయ్యగారికి కృతజ్ఞత కృతజ్ఞతాపూర్వకంగా తెల్పుకుంటున్నాను." అంటూ పత్రికలో పడ్డాయి. ఇంకా స్వేచ్ఛగా గాలి పీల్చుకోవచ్చు అనుకున్నాను. ఇందులో నా మిత్రుడు పూర్తిగా పొరపడ్డాడు. కారణమేమంటే.

వీధిలో కాలుపెట్టాను. "ఏందోయ్! బెడ్డింగ్ దొరికిందట?" మళ్ళీ ప్రశ్న!

"ఎప్పుడు?"

"ఎక్కడ?"

"మాకు చెప్పావుకాదేం?"

"ఎలాగయినా గటసామ్యం నీచెప్పే!"

"అన్నీ ఉన్నాయా?"

"ఎవరికి దొరికింది?"

"వెంకయ్యగారేమయినా తెచ్చారా?"

"ఆయనకోరకపోతేమాత్రం? నువ్వు..."

"మరి ఆ ఆప బెడింగ్ ..."

"అయితే కిఫాయితే నన్నమాటకీ"

ఈ ప్రశ్నలకు జవాబులు దొరకలేదు. మునుపటికంటే ఎక్కువ ప్రశ్నలకు తలకో వలసివచ్చింది. ఈ ప్రశ్నలనుంచి తప్పించుకోవాలంటే పారిపోవడమే మంచిది అనిపించింది. మళ్ళీ తిరిగి అంటూవస్తే...

"ఎక్కడకెళ్లావ్?"

"ఎందుకెళ్లావ్?"

"ఎలావెళ్లావ్?"

"వెళ్లి ఏంచేశావ్?"


బాబోయ్! ప్రశ్నలు!! ఇదీ లాభంలేదనుకున్నాను. దీనికి ఒకే మార్గమున్నది. దానికంటె తరుణోపాయంలేదు. చచ్చిపోవడమే! నెమ్మది తెలివిగల మిత్రుణ్ణి "సులభంగా చచ్చిపోవడానికి మందేమిటి?" అన్నాను.

కారణమడిగాడు, చెప్పుతున్నాను. మళ్లీ ప్రశ్నలు మొదలు! ఉక్కిరిబిక్కిరి అయ్యేకొద్దీ ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. నాకు వళ్లుమండింది. సహించలేకపోయాను. ఉద్రేకం పట్టలేక, వాణ్ణిసాచిలెంపకాయకొట్టను, "మళ్లీప్రశ్నలు" అంటూ! వాడు సమాధానపరచుకొని నవ్వుతూ "దీనికి ఇదే మందు" అన్నాడు బుగ్గ తడుముకుంటూ!

తిర్వాత నన్నెవరూ అడగలేదు. ఆ చూపులు, నాలో స్థిరత్వము. నిమిత్తమూ ఉన్నదా? తప్పనదా? అని తెలుసుకోడానికి గాను చూచిన చూపులులా ఉంటాయి! నాకు నవ్వువచ్చి నవ్వుతాను. ఆ నవ్వు అర్థంలేని పిచ్చినవ్వు క్రింద జమకడతారు ఊరు వాళ్ళు!

★

Printed and Published for NageswaraRao Estates (Private) Ltd,. by S. Radha Krishna at
The Andhra Patrika Press 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor S. Sambhu Prasad


బ్రూక్ బాండ్ టీ
BROOKE BOND
KORA DUST
TEA
FINEST TEA
Brooke Bond Tea
అసంఖ్యాకుల
ప్రియమైన టీ